భారతనారీమణులు

మొదటి తరగతి.

గ్రంథకర్త్రి

శ్రీమతి కోకా కృష్ణవేణమ్మ గారు,

ప్రెసిడెంటు, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ కౌన్సిలు,

తూర్పు గోదావరిజిల్లా

పబ్లిషర్సు

వేంకటరామ్ అండ్ కో.,

హెడ్డాఫీసు—ఏలూరు.

రామా (పవర్) ముద్రాక్షరశాల, ఏలూరు

1928

(వెల 0-2-0

విషయసూచిక.

1 సీత బాల్యము

2 సీత పెండ్లి.

3. సీతా వనవాసము.

4 మండోదరి.

5. శబరి

6 దమయంతి పెండ్లి.

7. దమయంతి కష్టములు.

8 ద్రౌపది పెండ్లి.

9 ద్రౌపది భక్తి

10 సత్యభామ



శ్రీమతి కోకా కృష్ణవేణమ్మగారు,
ప్రెసిడెంటు, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ కౌన్సిల్,
తూర్పుగోదావరిజిల్లా.

భారతనారీమణులు.

(మొదటి తరగతి)

1. సీత బాల్యము.

అనగా అనగా ఒకరాజు. అతనిపేరు జనకుడు. అతనిది మిథిలా నగరము. ఆయన కూతురు సీత. సీత చక్కనిది. ఆమెను అందఱు ముద్దాడు చుండిరి. ఆమె బాగుగా చదువుకొను చుండెను. తోడివారిని ప్రేమతో చూచు చుండెను. ఆమెకు జంతువులమీద చాల దయ.

ఆమె చాలా మంచి గుణములు గలది తల్లిదండ్రుల మాట దాటదు. ఎప్పుడున నిజమునే చెప్పుచుండెను. దేవుని పూజించు చుండెను. పెద్దలను గౌరవించుచుండెను

ఈమెకు పెండ్లియీడు వచ్చెను. ఈమెకు తగిన మగనికై జనకుడు వెదకు చుండెను.

— - —



2. సీత పెండ్లి.

జనకుని వద్ద ఒక విల్లు ఉండెను. అది చాల పెద్దది. మిక్కిలి బరువుకలది. ఈవిల్లు శివుడు జనకునకు ఇచ్చెను. కనుక దీనిని శివవిల్లు అందురు.

ఆ వింటిని ఎక్కుపెట్టుట కష్టము. చాల మంది ప్రయత్నించిరి. ఎవరును

ఎక్కు పెట్టలేకపోయిరి. "దానిని ఎక్కు పెట్టినవానికి సీతను ఇచ్చెదను" అని జనకుడు అనెను.

రాముడు చక్కని రాకుమారుడు. అతడు మంచి గుణములు కలవాడు. అన్ని విద్యలను నేర్చుకొనెను. విలు విద్య బాగుగా తెలియును. అతడు మిగుల బలవంతుడు. అయోధ్యా నగరమునకు రాజైన దశరథుని కుమారుడు.

రాముడు జనకుని వద్దకు వచ్చెను. సులభముగా వింటిని ఎక్కు పెట్టెను. జనకుడు రామునికి సీతను ఇచ్చి పెండ్లి చేసెను.



3. సీతా వనవాసము.

దశరథుడు రాముని తండ్రి. అతడు రాముని అడవికి పొమ్మనెను. రాముడు తల్లో అడవికి వెళ్ళెను. అక్కడ

ఆకులతో ఒక ఇల్లు కట్టుకొనిరి. అందులో సీతారాములు కాపురముండిరి.

రాక్షసులు చెడ్డవారు. జనులను బాధ పెట్టుచుండిరి. రావణుడు రాక్షసులకు రాజు. ఇతడు లంకాపురమును పాలించుచుండెను. సీతచక్కనిదని ఇతడు వినెను.

ఒకనాడు రాముడు ఇంటిలో లేడు. అప్పుడు రావణుడు సీతవద్దకు వచ్చెను. అతడు సన్యాసివేషమున ఉండెను. రావణుడు సీతను ఎత్తుకొని పోయెను.

రాముడు ఇంటికి వచ్చెను. సీత లేనందుకు విచారించెను. ఆమె కొఱకు చాల వెదకెను. లంకలో సీత ఉన్నదని తెలిసికొనెను. రాముడు లంకకు వెళ్లెను రావణుని చంపెను.సీతను తెచ్చుకొనెను

4. మండోదరి.

మండోదరి రావణుని భార్య. ఈమె చాల గుణవంతురాలు. ఈమెకు ఏమియు గర్వములేదు. ఈమె ఎవరికిని చెఱుపు చేయదు. ఇతరుల కష్టములు చూచి జాలి పడుచుండెను.

రావణుడు సీతను తెచ్చినట్లు వినెను. ఈమె చాల దుఃఖించెను. సీతను రామునకు ఇచ్చివేయుమనెను. పెనిమిటిని బతిమాలుకొనెను. సీతను ఈయకున్న చెడి పోదువు అని చెప్పెను.

ఆమె ఎన్ని విధముల చెప్పినను రావణుడు వినలేదు. సీతను ఇంకను బాధ పెట్టుచుండెను. రాముడు లంకకు వచ్చెను. రావణుని యుద్ధములో చంపెను. మండోదరి పెనిమిటితో అగ్గిలో పడిపోయెను.

మండోదరి మాట వినక రావణుడు చెడిపోయెను.

5. శ బ రి.


శబరి భక్తురాలు. ఈమెకు దేవుని యెడల భక్తి ఎక్కువ. ఈమెది బోయ కులము. అయినను మంచి గుణములు కలిగి యుండెను.

ఈమె దండక అను అడవిలో ఉండెను. అక్కడ మునులను పూజించు చుండెను. వారి పూజకు పువ్వులను కోసి ఇచ్చు చుండెను. తినుటకు పండ్లు, దుంపలు వారికి తెచ్చి పెట్టు చుండెను. మునులు భక్తికి మెచ్చుకొనిరి.

కొంత కాలమునకు రాముడు అడవికి వచ్చెను. శబరి రాముని సేవించుచుండెను.

రాముని యెడల ఈమెకు మిగుల భక్తి. ఆయనకు రుచియైన పండ్లు ఏఱి ఇచ్చు చుండెను. తాను ముందు పండ్లను రుచి చూచు చుండెను. మంచి పండ్లనే రామునకు ఇచ్చెడిది. ఎంగిలివని తెలిసియు రాముడు వానిని తినెను.

శబరి భక్తికి మెచ్చుకొని ఆమెకు రాముడు మోక్షమిచ్చెను.



6. దమయంతి పెండ్లి.


పూర్వము భీముడను రాజు ఉండెను. ఆయన కుమార్తె దమయంతి. ఈమె రూపసి. గుణవంతురాలు. ఈమె గుణములు అందఱు మెచ్చుకొనుచుండిరి. రాజకుమారులు చాలమంది ఈమెను పెండ్లాడ తలచిరి.

దేవతలు కూడ ~~ఈ~~ ఆమెను పెండ్లాడ కోరిరి. కాని దమయంతి నలునే పెండ్లాడ తలచెను. నలుడు అన్ని విధములఆమెకు తగిన వాడు. నలుడే తన మగడు అని దమయంతి తలచెను. దేవతలను పెండ్లాడనని ఆమె చెప్పెను.

భీముడు రాజ కుమారులను అందఱిని రప్పించెను. నీయిష్టమైన వానిని చూచుకొనుమని దమయంతితో చెప్పెను. దమయంతి నలుని మెడలో పూలహారము వేసెను. నల దమయంతులకు పెండ్లి జరిగెను. పెండ్లికి వచ్చిన వారందఱు చాలా సంతోషించిరి.

7. దమయంతి కష్టములు.

నలునకు జూదమనిన చాల యిష్టము. తఱుచుగా నలుడు జూదమాడు చుండెను. దమయంతి కూడదని ఎంత చెప్పినను మానకుండెను.



ఒక దినమున జూదములో నలుడు

ఓడి పోయెను. రాజ్యమును పోగొట్టు
కొనెను. అడవులకు పోవలసి వచ్చెను
నలుడు అడవికి ప్రయాణ మాయెను
దమయంతి అతని వెంట వెళ్ల తలచెను




నలుడు వద్దు అనెను. దమయంతి వెళ్లెదనని పట్టు పట్టెను. భర్తతో కూడ భార్య ఉండవలెను అనెను. నలుడు దమయంతిని తీసికొని అడవికి వెళ్లెను.

దమయంతి కష్టములను నలుడు చూడలేక పోయెను. ఆమె నిదురించు చుండగా నలుడు ఆమెను విడిచి పోయెను. దమయంతి మేల్కొనెను. నలుడు కనబడలేదు. చాలవిచారించెను. ఆమెఒంటరిగా అడవిలోతిరుగుచుండెను. చాల కష్టములు అనుభవించెను. తుదకు పుట్టిల్లు చేరెను.

భీమరాజు నలుని వెదకి తెప్పించెను. నలదమయంతులు సుఖముగా ఉండిరి.

8. ద్రౌపది పెండ్లి.



మునుపు ద్రుపదుడను రాజు ఉండెను. అతని కుమార్తె ద్రౌపది. ఈమె పెద్దల యెడల వినయము కలది. కష్టములందు

ప్పు గలది. పరుం యెడల పయగలది. ఈమెను అందఱు మెచ్చుకొనుచుండిరి.

ద్రుపదుడు ఒక యంత్రమును చేయించెను. ఆ యంత్రము చేప వలె నుండెను. దీనిని ఆకాశమున వ్రేలగట్టించెను. దాని నీడ కనబడునట్లు క్రింద ఒక అద్దమును ఉంచెను. నీడను చూచి యంత్రమును కొట్టవలెను. అట్లు కొట్టిన వారికి తన కూతును ఇచ్చెదను అని చాటించెను.

అన్ని వైపుల నుండి చాల మంది రాజకుమారులు వచ్చిరి. యంత్రమును కొట్టుటకు యత్నించిరి. ఒక్కడును కొట్టలేకపోయెను.

అర్జునుడు పాండురాజు కొడుకు. ఇతడు విలువిద్యలో చాలా నేర్పరి. ఇతడు యంత్రమును తెగగొట్టెను.

అర్జునుడు ద్రౌపదిని పెండ్లాడెను.

9. ద్రౌపది భక్తి.



పాండవులును కౌరవులును అన్న దమ్ముల బిడ్డలు. పాండవులు మంచివారు. జనులు వీరిని గౌరవించుచుండిరి. కౌరవులు

దుర్మార్గులు. వీరికి జనులు భయపడుచుండువారు. పాండవులన్న కౌరవులకు గిట్టదు.

పాండవులలో పెద్దవాడు ధర్మరాజు. కౌరవులలో పెద్దవాడు దుర్యోధనుడు. ఒకనాడు దుర్యోధనుడు కాలు జారి పడెను. ద్రౌపది చూచి నవ్వెను. ద్రౌపదికి పరాభవము చేయవలెనని దుర్యోధనుడు అనుకొనెను.


జూదములో ఒకనాడు కౌరవులు గెలిచిరి. పాండవులు రాజ్యమును భార్యను ఓడిపోయిరి. దుర్యోధనుడు ద్రౌపదిని సభకు రప్పించెను. ఆమెచీరను విప్పించుచుండెను.

ద్రౌపది 'కృష్ణా' అని మొఱపెట్టెను. కృష్ణుడు భక్తులకు కీడు రానీయడు. ఎన్ని చీరలను లాగినను ద్రౌపది దేహము మీద ఎప్పటివలె చీర ఉండెడిది. దుర్యోధనుడు ఏమియు చేయలేక పోయెను. చాల సిగ్గుపడెను.

దైవభక్తివలన ద్రౌపది తనమర్యాదను కాపాడుకొనెను.

---

10 సత్యభామ.



సత్యభామ కృష్ణుని భార్య. ఈమె చక్కదనమునకు పేరుబడినది. చిన్నతనమున విలువిద్య నేర్చుకొనెను. ఈమె బలముగలది. మిగుల సాహసమును గలిగి యుండెను. ఈమెను కృష్ణుడు చాల

ప్రేమతో చూచు చుండెను.

నరకుడు రాక్షసుడు. ఇతడు మునులను బాధించుచుండెను. మునులు కృష్ణునితో మొఱపెట్టుకొనిరి. నరకునితో యుద్ధము చేయుటకు కృష్ణుడు ప్రయాణమాయెను. సత్యభామ అతనివెంట వెళ్లెను.

యుద్ధములో కృష్ణుడుఅలసిపోయెను. నరకుఁడు మిది మీదికి వచ్చుచుండెను. సత్యభామ దీనినంతను చూచెను. కృష్ణుని విల్లు తాను తీసి కొనెను. నరకునితో యుద్ధము చేసెను. నరకుఁడు పూర్తిగ ఓడి పోయెను. కృష్ణుఁడు సత్యభామను మెచ్చుకొనెను.

అయ్యా!

తాము దయతో పంపిన ఆంధ్రవాచక పుస్తకములఁ వందనములతో నందుకొంటిని. ఆపొత్తముల నామూలాగ ముగఁ జదువుచున్నకొలఁదిని నా కెంతయు ముచ్చటగ నుండినది.

ఏ తరగతి కేర్పరుపఁబడిన పుస్తక మాతరగతికి సరిపడిః శైలిలో చదువుట కభిరుచికలుగునట్లు వ్రాయఁబడి, ఆయా వయస్సు బిడ్డల కుపయోగకరమగు పెక్కు విషయముల విపః ముగ నెఱుక పఱచుచున్నవి. సాధారణముగా చిన్నపిల్లలక కథలయం దెక్కుడు ప్రీతియుండును. ఈ సంగతి బాగుగ గ్రహించినవారగుటచే కాఁబోలు ఈ వేంకటరామ్ అండ్ కో వారు తమఆంధ్రవాచకపుస్తకములలో మంచిగుణముల నలవడఁ జేయఁగల్గునట్టివియు, చక్కనినీతిని బోధింపఁ జేయునట్టివియునగు కథలనే యెక్కుడుగా చేర్చియుండిరి. దాన బిడ్డలకు ఆపుస్తక ముల చదువ నభిలాషయు కలుగును. లాభమును పొందుదురు. వారీ చిన్నిపొత్తములను ప్రచురించి ప్రాథమికపాఠశాలా విద్యార్థులకొక గొప్పయుపకారమునుఁ జేసినవారైరి. వా రెప్పుడును ఇటువంటి సదుపయోగకరములైన పుస్తకములను ప్రచురించి విద్యార్థులకు విద్యాదానమొనర్చుచు విద్యాభి మానుల కృతజ్ఞతకు పాత్రులై సదా వర్ధిల్లుచుందురు గాక యని సర్వేశ్వరుని కోరుచున్నాను.

కాకినాడ,
10—10—28.

కోకా కృష్ణవేణమ్మ,
ప్రెసిడెంటు,
డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ కౌన్సిలు,
తూర్పుగోదావరి.

భారతనారీమణులు

(రెండవ తరగతి)

గ్రంథకర్త్రిణి:

శ్రీమతి కోకా కృష్ణవేణమ్మ గారు,
ప్రసిడెంటు, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ కౌన్సిలు,
తూర్పు గోదావరిజిల్లా

పబ్లిషర్సు:
వేంకటరామ్ అండ్ కో.,
హెడ్డాఫీసు—ఏలూరు.


రామా (పవర్) ప్రెస్, ఏలూరు

1928.

(వెల 0-2-0

విషయసూచిక.

1. సావిత్రి
2. అనసూయ 1
3. అనసూయ 2
4. సీమంతిని
5. కుంతీదేవి
6. గాంధారి
7. లోపాముద్ర
8. సత్యవతి
9. రుక్మిణి
10. పన్నా
11. గార్గి
12. సుమతీదేవి



శ్రీ ... కృష్ణారావు గారు

... విద్యాతపస్వి ...

... కృష్ణ ...

భారతనారీమణులు.

రెండవతరగతి.

1. సావిత్రి.

సావిత్రి అశ్వపతి యను రాజు కుమార్తె.

ఈమె సత్యవంతుని పెండ్లాడ దలచెను.

సత్యవంతుడు చక్కని రాజకుమారుడు.

అతనితండ్రి రాజ్యము పోగొట్టు కొనెను.

సత్యవంతుడు పెండ్లియైన సంవత్సరము
నకే చనిపోవునని యొకముని చెప్పెను.

అయినను ఆమె అతనినే పెండ్లి చేసి
కొనెను.

సావిత్రి అడవులందు గ్రుడ్డివారగు అత్త
మామలను పూజించుచుండెను.

వ్రతములు చేయుచుండెను.

ఈమె తనభర్త జీవించు దినములు లెక్క పెట్టుకొనుచుండెను.

ఆయన చనిపోవు దినము వచ్చెను.

ఆనాడు పుల్లలకై అడవికి బోవుచున్న సత్యవంతునితో తానుగూడబోయెను.

అడవిలో సత్యవంతునకు తలనొప్పి పుట్టెను.

కొంతసేపటికి బాధ అధికమై ఆయన చనిపోయెను.

యమధర్మరాజు సత్యవంతుని ప్రాణములను తీసికొని పోవుచుండెను.

పతివ్రత యగుటచే సావిత్రికి యముడు కనబడెను.

అంతట ఆమె యముని ప్రార్థించెను.



అత్తమామలకు నేత్రములను రాజ్యమును ఇమ్మనెను.

తనతండ్రికి నూర్గురు పుత్రులను ఇమ్మనెను.

యముడు ఈవరములు ఇచ్చెను.

ఆమెపతిభక్తికి మెచ్చి సత్యవంతుని బ్రతికించెను.

తరువాత సావిత్రి సత్యవంతులు సుఖముగా ఉండిరి.

2. అనసూయ I.

పూర్వకాలమున అత్రి యను ముని యుండెను.

ఈయన భార్యపేరు అనసూయ.

ఈమె మహాపతివ్రత.

అనేక గొప్ప కార్యములను చేసెను.

దేవలోకమున సరస్వతి, లక్ష్మి, పార్వతి యనువారలు కలరు.

వీరు త్రిమూర్తుల భార్యలు.

వీరును గొప్ప పతివ్రతలు.

వారికంటె పతివ్రతలగువారు లేరని వారికి గర్వము.

నారదమహాముని ఈ సంగతి గ్రహించెను.

ఇనుముతో సెనగలను చేయించెను.

లక్ష్మియొద్దకు తీసికొని పోయెను.

వాటిని గుగ్గిళ్లుగా వండిపెట్టుమని కోరెను.

ఆమె నాచేత కాదనెను.

అట్లే వరుసగా సరస్వతిని, పార్వతిని అడుగగా వారును మావలన కాదనిరి.



తుదకు నారదుడు ఈ ఇనుప సెనగలను అనసూయ యొద్దకు తీసికొని పోయెను.

"అమ్మా నాకుమిక్కిలి ఆకలియగుచున్నది. నేనీ ఆకలిబాధను భరించునట్లు లేదు. ఈ సెనగలను గుగ్గిళ్లుగా వండి పెట్టుము" అనికోరెను.

అనసూయ తనమహిమచేత ఇనుప సెనగలను గుగ్గిళ్లుగా వండి నారదునకు పెట్టెను.

నారదుడు ఆమెశక్తికి ఆనందమొందెను. వానిని సరస్వతీ లక్ష్మీ పార్వతులకు చూపించెను. వారా గుగ్గిళ్లను చూచి ఆశ్చర్యపడిరి.

3. అ న సూ య 2.

అనసూయగుణగ్గిప్పవండినప్పటినుండియు
త్రిమూర్తుల భార్యలకు ఆమె యందు
అసూయ కలిగెను.
ఒకనాడు వారు తమ భర్తలను అనసూయ
గొప్ప తనమును పరీక్షించుటకు
పంపిరి.
బ్రహ్మ, విష్ణువు, శివుడును బ్రాహ్మణ
వేషములు వేసికొనిరి.
అనసూయ యొద్దకు వెళ్ళిరి.
"అమ్మా! మేము బ్రాహ్మణులము.
భోజనము పెట్టుము" అని కోరిరి.
ఆమె అన్నమును వడ్డించెను.

"మేము దిసమొలతో వడ్డించినగాని
భుజింపము.
అది మా నియమము" అని చెప్పిరి.
ఆమె వారి మాయను తెలిసికొనెను.
నీళ్ళు మంత్రించి వారి మీద చల్లెను.
వారు పసిపిల్లలై కావుకావు మని ఏడువ
మొదలు పెట్టిరి.
వారికి ఆమెయే పాలిచ్చి పెంచుచుండెను.
తమ పతులు రానందుకు సరస్వతి, లక్ష్మి
పార్వతులు విచారించిరి.
అనసూయ దగ్గఱకు వచ్చిరి.
"మా భర్తలు తెలియక నీకు అపచారము
చేసిరి.

క్షమించి వారిని విడిచి పెట్టుము" అని వేడుకొనిరి.



అనసూయ జాలిపడి వారి పతులను వారికి ఇచ్చెను.

త్రిమూర్తులు ఆమె మహిమకు మెచ్చు
కొనిరి.

అనసూయను "నీకు కావలసిన వరమును
కోరుము" అనిరి.

ఆమె "మీరు ముగ్గురును నా కడుపున
పుట్టుడు" అని కోరెను.

బ్రహ్మ చంద్రుడుగను, విష్ణువు దత్తాత్రేయుడు
గను, శివుడు దుర్వాసుడుగను
ఆమెకు పుత్రులుగా పుట్టిరి.

---

4. సీమంతిని.

సీమంతిని సోమవార వ్రతమును చేయు
చుండెను.

వ్రతదినమున దంపతులను పూజించి వారికి
ధనమును ఇచ్చుచుండెను.

ఇద్దఱు బ్రాహ్మణ బాలురు తాము పెండ్లి
చేసికొన వలయునని తలంచిరి.

కాని వారి యొద్ద డబ్బు లేదయ్యెను.

అంతట వారు సీమంతినీ వ్రతమునకు
పోయిన డబ్బు దొఱకును అని
అనుకొనిరి.

తమలో ఒకరు ఆడువేషమును వేసికొని
సీమంతిని ఇంటికి ప్రతదినమున వెళ్లిరి.

సీమంతిని వారిని చూచి నిజమగు దంపతు
లనియే భావించెను.

వారిని భక్తితో పూజించి కోరినంత ధన
మిచ్చెను.

తరువాత ఆ బ్రాహ్మణ బాలురు ఇద్దఱును
ధనమును తీసికొని వెలుపలకు వచ్చిరి.

ఆడురూపమునుధరించినబ్రాహ్మణబాలుడు
నిజముగా ఆడుదై యుండెను.

అది చూచి వారు మిగుల ఆశ్చర్యపడిరి.

సీమంతిని ఆడువేషమున ఉన్నవానిని స్త్రీ
అని తలచెను.

అందుచేత అట్టి రూపము కలిగెను అని
వారు తెలిసికొనిరి.

ఆమె ప్రభావమునకు మిక్కిలి ఆశ్చర్య
పడిరి.

తుదకు వారిద్దఱును పెండ్లి చేసికొని సుఖ
ముగా ఉండిరి.

5. కుంతీదేవి.

ఒకానొకప్పుడు కుంతి తనపుత్రులతో ఏకచక్రపురము నందు ఉండెను. అక్కడ ఒక బ్రాహ్మణుని ఇంట వాసము చేయుచుండెను. ఆబ్రాహ్మణుడు వీరిని అన్నివిధములను ఆదరించెను. కుంతి ఆబ్రాహ్మణునకు మేలుచేయవలెనని యోచించు చుండెను.

ఈగ్రామసమీపమున బకుడను రాక్షసుడు కలడు. అతనికి ఆగ్రామవాసులు ప్రతిదినము ఆహారమును పంపు చుండిరి. ఇల్లువరుసచొప్పున ఒకమనుజుని, బండెడు అన్నమును పంపుచుండిరి.

ఆయింటి బ్రాహ్మణునకు ఒక్కడే కుమారుడు. ఆ దినమున బకునివంతు ఈ బ్రాహ్మణునకు వచ్చెను. తమ ఏక పుత్రుని బకునికి ఈయవలసి వచ్చెను. ఇందులకా బ్రాహ్మణ దంపతులు మిక్కిలి దుఃఖించుచుండిరి. కుంతి దీనిని తెలిసి కొనెను. "బ్రాహ్మణోత్తమా! నీకు ఒక్కడేకుమారుడు. నాకు ఐదుగురు పుత్రులు కలరు. నీవు దుఃఖింపకుము. నేటి బకుని వంతునకు నాకుమారులలో ఒకనిని పంపెదను" అని చెప్పెను. ఆబ్రాహ్మణుడు వలదనెను.

వాని నెట్లో సమాధాన పఱచి కుంతి తనపుత్రులలో భీముడను వానిని బకుని యొద్దకు పంపెను. కాని భీముడు



బకునితో చాలసేపు పోరాడెను తుదకు భీముడు బకాసురుని చంపెను. ఆ బ్రాహ్మణునకే కాక ఆగ్రామవాసులకు అందఱికిని భీముడు మహోపకారము చేసెను

6. గాంధారి.

గాంధారి సుబలరాజు కుమార్తె. సుబలరాజు ఈమెను గ్రుడ్డివాడగు ధృతరాష్ట్రునకు ఇచ్చి పెండ్లిచేసెను.

గాంధారి తన పతిని భక్తితో సేవించుచుండెను. గ్రుడ్డివాడగు తన భర్తకు ప్రపంచమున ఏవస్తువును కనబడదు కనుక తానుగూడ కన్నులేయుండుట మంచిది అని తలచెను. తన నేత్రములకు గుడ్డను కట్టించుకొనెను.

ఈమె అనేకవ్రతములను చేసెను. బీదలకు దానధర్మములను చేయుచుండెను. ఈమెకు దుర్యోధనుడు మొదలగు నూర్గురు కుమారులుగలరు. పాండవులతో విరోధము వలదని ఆమె తనకుమారులకు బోధించెను. కాని వారామె మాటలు లెక్కచేయలేదు.

దుర్యోధనుడు పాండవులతో యుద్ధము చేయుటకు బయలుదేరెను. తల్లియొద్దకువెళ్ళి "అమ్మా నన్ను దీవింపుము" అని ప్రార్థించెను. గాంధారి 'ధర్మమే జయమగుగాక' అని పక్షపాతము లేకుండ దీవించెను. తుదకు గాంధారి భర్తతోగూడ వనప్రవేశముచేసి మోక్షమును పొందెను.

7. లోపాముద్ర.

విదర్భరాజునకు పిల్లలులేరు అందుకు అతడు విచార పడుచుండెను.

ఒకనాడు అగస్త్యుడు అను ముని అతని దగ్గఱకు వచ్చెను రాజు తన విచారమునకు కారణము చెప్పెను. ముని అతనిని ఓదార్చెను. నీకు కూతురు కలుగునట్లు దీవించెదను ఆకూతును నాకిచ్చి పెండ్లిచేయుదువా ? అని అడిగెను రాజు అందులకు సమ్మతించెను.

ఆముని రాజుచేత ఒక వ్రతము చేయించెను పిమ్మట రాజునకు కుమార్తె పుట్టెను ఆమె పేరు లోపాముద్ర. ఆమెను రాజు మిక్కిలి గారాబముతో పెంచెను ఆమెకు పెండ్లియీడు వచ్చెను. ముసలి మునికి తన కూతును ఇచ్చుటకు రాజు సంశయించెను.

లోపాముద్ర తండ్రి ఊహను తెలిసికొనెను. మునినే పెండ్లి చేసికొందునని ఆమె తండ్రితో చెప్పెను. రాజు తన కూతును మునికి ఇచ్చి పెండ్లి చేసెను.

పెండ్లి అయినది మొదలు లోపాముద్ర మగనితో సంతోషముగా ఉండెను మగనిని భక్తితో పూజించుచుండెను అతని మాటకు ఎదురుచెప్పదు ఆయన చెప్పినట్లు ఆమె నడుచుకొనుచుండెను భర్తకంటె ముందుగా భోజనము చేయదు. సతులకు పతియే దైవము అని నమ్మెను ఇంటికి ఎందఱు వచ్చినను విసుగుకొనదు వారందఱికిని వండి పెట్టుచుండెను.

ఇట్టి మంచిగుణములు ఆమెయందు ఉండెను. అందుచేత ఆడువారిలో ఈమె పేరుపడినది

8. సత్యవతి.

శ్రీమానందుడు గోస్వామి అనువాని కొడుకు. అతని భార్య సత్యవతి ఆమె పతివ్రత ధైర్యముకలది

అప్పుట ఒక సంవత్సరము వర్షములులేవు పంటలు పాడుఅయినవి రాజు పన్నుల కొఱకు జనులను బాధించెను. పన్నులు చెల్లించని వారిని చెఱసాలలో పెట్టించెను శ్రీమానందుడు బీదవాడు పంటలు పోవుటచేత పన్నులను ఈయలేక పోయెను శ్రీమానందుని రాజభటులు చెఱయందు ఉంచిరి. గోస్వామిని పట్టుకొనుటకు భటులు తిరిగిరి అతడు ఒకచోట దేవుని పూజించుచుండెను. అతనిని కూడ పట్టుకొనిరి. రామసింగు అతనిని చెఱయందు ఉంచెను

ఇంతటితో ఊరకొనక భటులు సత్యవతిని పట్టుకొన దలచిరి. ఆమె మగవానివేషము వేసికొనెను రామసింగునకు సేవకుడుగా కుదిరెను రామసింగు తాళపుచెవులగుత్తిని ఆమె తీసికొనెను అర్ధరాత్రివేళ చెఱసాలకు వెళ్ళెను కొట్టు తాళము తీసి గోస్వామిని విడిపించెను అతనిని అడవి లోనికి తీసికొనిపోయెను అక్కడ ఒక సామోగినికి ఒప్పగించెను.

కొంతకాలమునకు భర్తనుకూడ యుక్తిగా విడిపించెను. సత్యవతి ధైర్యసాహసములకు జనులందఱు ఆశ్చర్యపడిరి మామకును, పెనిమిటికిని ఉపచారము చేయుచు సత్యవతి కాలము గడపెను.

9. రుక్మిణి.

శ్రీకృష్ణునకు రుక్మిణి మొదటి భార్య. రెండవభార్య సత్యభామ. భర్తకు తనయందే ఎక్కువ ప్రేమకలదని సత్యభామకు గర్వము. తనపెనిమిటికి దీర్ఘాయువు గలుగుటకై మంచివ్రతమును చేయదలచెను.

అప్పుడచ్చటకు నారదుడు వచ్చెను సత్యభామకు గర్వభంగము కావలెనని తలచెను. ఆమెతో "పుణ్యవ్రతము జేయు"మని చెప్పెను. పతిని దానమిచ్చుట యావ్రతములో ముఖ్యమైన పని. సత్యభామ యావ్రతమును చేసి కృష్ణుని నారదునకు దానము చేసెను. మరల తన నాథుని ఇచ్చిన నారదునికి కావలసిన ధనము ఇచ్చెదననెను శ్రీకృష్ణుని యెత్తు బంగారమిచ్చిన గృష్ణుని ఇచ్చెదనని చెప్పెను అంతట సత్యభామ యొక త్రాసును దెప్పించి యొక ప్రక్కను గృష్ణుని కూర్చుండబెట్టెను. రెండవప్రక్క కొంత బంగారము నుంచెను. ఆబంగారము వాసుదేవుని యెత్తునకు సరిపోలేదు. సత్యభామ యొద్దనున్న బంగారపు వస్తువులు అన్నిటిని వేసెను. అవికూడ కృష్ణునితో సరితూగలేదు.

తుదకు రుక్మిణీదేవివచ్చెను. నగలప్రోగుమీద ఒక తులసిదళమువేసెను వెంటనేత్రాసు రెండుప్రక్కలు సమముగా



నిలిచెను అక్కడనున్నవారందఱు రుక్మిణి మహిమకు ఆశ్చర్యపడిరి సత్యభామ సిగ్గునొంది రుక్మిణి పతిభక్తిని గ్రహింపగలిగెను.

10. పన్నా

మేవాడ దేశపు రాజగు సంగ్రామసింహుడు చనిపోయెను. అతనికి చిన్న కుమారుడుండెను అతని పేరు ఉదయసింహుడు. ఇతనిని పన్నాయను దాది పెంచుచుండెను ఈమెకును ఒక కుమారుడు కలడు ఆ దేశమును బనబీరుడను రాజు కాపాడుచుండెను ఇతడు చాల దురాత్ముడు రాజపుత్రుడగు ఉదయసింహుని చంపవలెనని తలంచెను మేవాడ దేశమును పాలించవలెనని ఇతని యాశ

రాజభక్తిగల ఒక మంగలి వీని దుష్ట తలంపును తెలిసికొనెను రాజకుమారుని ఎట్లయిన రక్షింపవలయునని ఆలోచించుచుండెను ఒకనాటి రాత్రి బనబీరుడు ఉదయసింహుని చంపుటకు ప్రయత్నించుకొనెను ఈ సంగతి మంగలికి తెలిసెను వెంటనే వాడు పన్నాకు తెలిపెను పన్నా ధైర్యము తెచ్చుకొనెను. కొలదిసేపటిలో బనబీరుడు వచ్చునని తెలిసికొనెను పన్నాకు రాజభక్తి ఎక్కువ

ఆమె ఉదయసింహుని ఒక తట్టలో ఉంచెను ఎవరును గుర్తింపకుండునట్లు దానిపై చెత్తనుంచెను మంగలిచేత

రహస్యముగా తట్టను వెలుపలకు దాటించెను. పిమ్మట రాజకుమారుని దుస్తులను తన కుమారునికి తొడిగెను. పిల్లవానిని పాన్పుపై నిదురబుచ్చెను. బనబీరుడువచ్చి ఉదయసింహుడు ఎందున్నాడని అడిగెను. పాన్పుపై నున్న తన కుమారుని పన్నా చూపెను. బనబీరుడు నిదానించి చూడక రాజపుత్రుడే యని దాది కుమారుని చంపివేసెను. పన్నా రాజకుమారునికై తన కుమారుని బలిగానిచ్చెను. ఈసంగతి క్రమముగా ప్రజలు తెలిసికొని ఈమెను చాల మెచ్చుకొనిరి.

11. గార్గి.

వచకు అను ఒక మహాముని కలడు. ఆతనికి గార్గి అను ఒక కుమార్తెకలదు. ఆమె గొప్ప పండితురాలు. జనకుడను ఒకమహారాజుకలడు. అతడు గొప్పవిద్యాభిమాని. అందువలన అతడు పండితులను పిలిపించుచుండెను. వారిచే సభలు చేయించుచుండెడివాడు అట్టి సభలకు గార్గికూడ వెడలుచుండెడిది. అచ్చట పండితులతో వాదములు సేయుచుండెను.

ఇట్లు కొంతకాలము జరుగ ఒకప్పుడు జనకుడు ఒక యజ్ఞమునుచేసెను. అందు బ్రాహ్మణులకు దానముచేయుటకు వేయి మంచి ఆవులను తెప్పించెను. ఆసభకు మిక్కిలి ప్రసిద్ధిచెందిన విద్వాంసులు వేనవేలు వచ్చిరి. జనకుడు జన్నము పూర్తిచేసెను.

పిమ్మట అచ్చటికి విచ్చేసిన విద్వాంసుల నందఱిని పిలిచి జనకుడు ఒక శపథముచేసెను. అదేమన, వచ్చిన వారిలలో శ్రేష్ఠుడగు బ్రహ్మజ్ఞాని ఎవరు? అట్టివాడు

ఈ వేయి ఆవులను అతిసులభముగా తీసికొనవచ్చును అని
కాని, ఆ ప్రతినవిని ఎవ్వరు సాహాసించి లేవకుండెరి

ఇట్లుండ కొంతసేపటికి యాజ్ఞవల్క్యుడను ఒకఋషి
లేచెను అతడు వేయిఆవులను తీసికొనుటకు ప్రయత్నించెను
ఇతడు అందఱికంటే శ్రేష్ఠుడె కాని గర్వముకలవాడు గా
అతని గర్వమును అణచుటకు ప్రయత్నించెను అప్పుడ
ఆమె ఆమునితో వాదమునకు దిగెను వీరిద్దఱి వాదము వి
సభికులు మిక్కిలి ఆశ్చర్యపడిరి స్త్రీ తనతో సమముగ
వాదించెనని మునిసిగ్గుపడెను రాజు ఆమెవిద్యను మెచ్చికొ
గొప్ప బహుమానము చేసెను

12. సుమతీ దేవి.

సుమతిదేవి మిగుల పతిభక్తిగలది ఆమె భర్త కౌశికుడు. దుష్టుల సహవాసమువలన అతడు చెడ్డవాడయ్యెను. అయినను సుమతి కౌశికుని దైవముగా నెంచి పూజించుచుండెను.

కొన్నాళ్ళకు కౌశికుని దేహముమీద పుండ్లుపుట్టెను. శరీరమంతయు అసహ్యముగా ఉండెను సుమతి మాత్రము అసహ్యపడలేదు. వ్రణములు నీళ్ళతో కడిగి మందులు పూయుచుండెను రోగులకు కోపమెక్కువ భర్త తిట్టినను కొట్టినను ఆమె విసుగుకొనలేదు భక్తితో మగని సేవించుచుండెను. ప్రతి దినమును ముష్టి ఎత్తుకొని కాలము గడుపుచుండెను.

ఇట్లు కొంతకాలము గడచెను తన భర్త ఒకవేశ్యను ప్రేమించెను దాని ఇంటికి తీసికొని వెళ్ళుమని భార్యను నిర్బంధించెను వలదని ఎంత బోధించినను వినడయ్యెను. అతనిని ఒక గంపలో మూటగట్టి భుజముపై ఉంచుకొని వేశ్యయింటికి తీసికొని పోవుచుండెను రాత్రియగుటచే [illegible]

చీకటిగా ఉండెను చీకటిలో వెళ్ళునప్పుడు త్రోవలో నుండిన మాండవ్యునకు కౌశికుని దేహము తగిలెను దానికి కోపగించి తన్ను తాకినవాడు సూర్యోదయముగువఱకు మరణించునని మాండవ్యుడు శపించెను

అది విని సుమతి "నేను పతివ్రతనైతినేని సూర్యుడు ఉదయింపకుండుగాక" అని పలికెను ఎంతసేపటికిని పొద్దు పొడవనయ్యెను దేవతలు మిగుల భయమందిరి. "నీపతిని బ్రతికించెదము ప్రొద్దుపొడుచునట్లు చేయుము" అని సుమతిని కోరిరి సుమతి అట్లే చేసెను. పొద్దుపొడిచెను కౌశికుడు చచ్చిపోయెను. దేవతలు వానిని బ్రతికించిరి.

అయ్యా!

తాము దయతో పంపిన ఆంధ్రవాచక పుస్తకములను వందనములతో నందుకొంటిని. ఆపొత్తముల నామూలాగ్రముగఁ జదువుచున్నకొలఁదిని నాకెంతయు ముచ్చటగ నుండినది

ఏ తరగతి కేర్పరుపఁబడిన పుస్తక మాతరగతికి సరిపడిన శైలిలో చదువుట కభిరుచికలుగునట్లు వ్రాయఁబడి, ఆయా వయస్సు బిడ్డల కుపయోగకరము లగు పెక్కు విషయముల వివరముగ నెఱుక పఱచుచున్నవి సాధారణముగా చిన్నపిల్లలకు కథలయం దెక్కుడు ప్రీతియుండును. ఈ సంగతి బాగుగ గ్రహించినవారగుటచే కాఁబోలు ఈ వేంకటరామ్ అండ్ కో వారు తమఆంధ్రవాచకపుస్తకములలో మంచిగుణముల నలవడఁ జేయఁగల్గునట్టివియు, చక్కనినీతిని బోధింపఁజేయునట్టివియునగు కథలనే యెక్కుడుగా చేర్చియుండిరి దాన బిడ్డలకు ఆపుస్తకముల చదువ నభిలాషయుకలుగును లాభమునుపొందుదురు. వారీ చిన్నిపొత్తములను ప్రచురించి ప్రాథమికపాఠశాలా విద్యార్థులకొక గొప్పయుపకారమునుఁ జేసినవారైరి వారెప్పుడును ఇటువంటి సదుపయోగకరములైన పుస్తకములను ప్రచురించి విద్యార్థులకు విద్యాదానమొనర్చుచు విద్యాభిమానుల కృతజ్ఞతకు పాత్రులై సదా వర్ధిల్లుచుందురు గాక యని సర్వేశ్వరుని కోరుచున్నాను.

కాకినాడ,
10-10-28

కోకా కృష్ణవేణమ్మ,
ప్రెసిడెంటు,
డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ కౌన్సిలు,
తూర్పుగోదావరి

భారతనారీమణులు

(మూడవ భాగము)

గ్రంథకర్త్రి:

శ్రీమతి కోకా [illegible] వేంకమ్మగారు.

ప్రెసిడెంటు, స్త్రీ విద్యాభివర్ధనీ సమాజము,

కొవ్వూరు, గోదావరిజిల్లా.

పబ్లిషర్లు:

వేంకటరామ్ అండ్ కో.,

హెడ్డాఫీసు:—ఏలూరు.

రామా (పవర్) ప్రెస్, ఏలూరు.

1928.

 [వెల 0-3-0

విషయసూచిక.

1 సిత

2 ద్రౌపది

3 రుక్మిణీదేవి

4 కుంతీదేవి

5 సత్యభామ

6 సుభద్ర

7 శశిరేఖ

8. ఉత్తర

9 దేవకీదేవి

10 రాణీసంయుక్త



శ్రీమతి కోకా కృష్ణవేణమ్మగారు,

ప్రెసిడెంటు, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ కౌన్సిల్,


తూర్పుగోదావరిజిల్లా.

భారతనారీమణులు

మూడవ తరగతి.


సీత.

సీత జనకమహారాజు కూతురు జనకుడు యజ్ఞమును చేయుటకు భూమిని దున్నెను ఈమె నాగటి చాలులో దొరికినది అందుచే సీత యను పేరువచ్చినది జనకమహారాజు పెంచుటచే జానకి అయినది భూమిలో పుట్టుటచేత భూపుత్రి యనిరి సీత చాల అందకత్తె గుణవంతురాలు సీతను



శ్రీరాముడు పెండ్లాడెను శ్రీరాముడు దశరధమహారాజు కొడుకు

శ్రీరాముని కైకేయి అడవులకుఁ బంపెను. కైకేయి దశరథుని మూఁడవ భార్య. సీత కూడ మగనితో అడవికిఁ బోయెను. లక్ష్మణుఁడు సీతకు మఱఁది. సీతతోను, రామునితోను లక్ష్మణుఁడు కూడ అడవికిఁ బోయెను. అడవిలో ఆకులతో



ఒక యిల్లును కట్టుకొనిరి. దానినే పర్ణశాల యందురు. అందు సీతయును రాముఁడును, లక్ష్మణుఁడును ఉండిరి.

ఒకనాఁడు ముగ్గురును పర్ణశాలముందు కూర్చుండిరి. ఒక బంగరులేఁడి వారి ముందునుంచి పరుగెత్తెను. సీత ఆ లేఁడిని పట్టుకొని యిమ్మని శ్రీరాముని గోరెను. భార్య కోర్కెని తీర్చుటకు శ్రీరాముఁడు విల్లుబట్టుకొని పోయెను.

చాలదూరము లేడి పరుగెత్తెను లేడి శ్రీరామునకు అందలేదు "అతఁడు బాణముతో" లేడిని గొట్టెను అది



"లక్ష్మణా" అని అరచి క్రిందఁ బడిపోయెను రామునకు అపాయము కలిగెనని సీత తలంచెను చూచి రమ్మని లక్ష్మణునిఁ బంపెను లక్ష్మణుఁడు అన్న కొఱకుఁ బోయెను.

అది నిజముగా లేడి కాదు మారీచుఁడను రాక్షసుఁడు ఆ లేడి రూపములో వచ్చెను సీతను రాముని లక్ష్మణుని

వంచించుటకు రావణుఁ డట్లు చేసెను. అది మాయలేడి. "లక్ష్మణా" అని మోసముగా అఱచెను. ఆ కుటీరముయొద్ద సీత ఒంటరిగా నుండెను. రావణుఁడు జంగము వేషముతో వచ్చెను. భిక్షము పెట్టుటకు సీత బయటికి వచ్చెను. అప్పుడు సీతను రావణుఁడు ఎత్తుకొనిపోయెను. అతఁడు ఆమెను లంకలో పెట్టెను. ఆమె లంకలో ఒక సంవత్సర ముండెను. రావణుఁడు సీతను చాల బాధలు పెట్టెను. ఆమె మహాపతివ్రత. శ్రీరాముని ధ్యానించుచుఁ గూర్చుండెను.




శ్రీ రాముఁడును లక్ష్మణుఁడును సీతను వెదకిరి. ఎచ్చటను గనఁబడలేదు. రావణుఁ డెత్తుకొని పోయినట్లు

తెలిసికొనిరి సీత లంకలో నున్నదని వినిరి రామలక్ష్మణులు వానర సైన్యములను ప్రోగుచేసిరి ఆ వానర సైన్యముతో రావణుని పైకి దండెత్తిరి అట్లు వెళ్లి వాని సైన్యములను గూల్చిరి. రావణుని జంపిరి. సీతను దీసికొనివచ్చిరి



సీత పవిత్రురాలు అగునో కాదో అని శ్రీరాముఁడు సందేహించెను ఆమెను బరీక్షింపఁ దలంచెను. సీత పరీక్షను ఇచ్చుటకు పెద్ద మంటలో దుమికెను ఆమె చరిత్రము పవిత్రమయినది ఆమె దుముకఁగానే మంట చల్లఁబడెను. సీత క్షేమముగాఁ బయటకు నడచి వచ్చెను అందఱును ఆశ్చర్యపడిరి. అగ్నిహోత్రుఁడు బ్రాహ్మణుని వేషముతో వచ్చెను.

"సతి మహా పతివ్రత" అనెను. సీతపైఁ దేవతలు పు
ష్పాలను కురిపించిరి




అందఱును అయోధ్యకుఁ బోయిరి శ్రీ రాముప
ట్టాభిషేక మయినది. సీతతో సుఖముగ నుండెను సీ
గర్భవతి యైనది. ఆమెకు మునుల యిండ్లకడఁ దిరుగ కో
పుట్టినది ఆ సంగతి రామునితోఁ జెప్పెను రాముఁ
పంపెదను అనెను

ఒక చాకలివాఁడు సీతను నిందించెను. పరపురుషు
నొద్ద ఒక సంవత్సర మున్న దానిని సిగ్గులేకుండ శ్రీరాము
డామెను ఏలుకొను చున్నాఁడు అనెను అది శ్రీ రాముఁడ

వినెను. అతనికి చాల చింత కలిగినది ఆమె కోర్కెని దీర్చుట నెపముగా అడవికి బంపివేసెను

సీత నిండు చూలాలు, అడవిలో వాల్మీకి ముని ఆశ్రమమునకుం జేరెను. ఆ ముని సీతను ఆదరించెను. మునికాంతలు సీతను గాపాడిరి సీత ప్రసవ మయ్యెను. కవలపిల్లలు పుట్టిరి వారి పేరులు కుశలవులు, శ్రీ రాముడు



అశ్వమేధ మను ఒక యజ్ఞమును చేసెను రాముని గుఱ్ఱమును అడవిలో కుశలవులు పట్టుకొనిరి రాముని తమ్ములు వారితో యుద్ధముచేసి ఓడిపోయిరి. కుశలవులు గెల్చిరి అప్పుడు శ్రీరాముడు వెళ్లెను. ఆతఁడును ఓడిపోయెను వాల్మీకి వచ్చి రాముని, అతని తమ్ములను బ్రదికించెను సీతను కుశలవులను

శ్రీరామున కొప్పగించెను. అందఱును మరల అయోధ్యకు వచ్చిరి. శ్రీరాముఁడు యాగమును పూర్తిచేసెను.

తన తల్లియగు భూదేవిని సీత ప్రార్థించెను భూదేవి ప్రత్యక్షురాలయ్యెను సీతను తన గర్భములోనికిఁ దీసికొనెను. సీత మాయమయ్యెను

ద్రౌపది.

ద్రౌపది ద్రుపదమహారాజు కూఁతురు ఈమె అగ్నికుండములోఁ బుట్టెను ద్రౌపది పాండవులకు భార్య ఈమె అత్తగారిపేరు కుంతీదేవి ద్రౌపది చాల కష్టములను బొందినది. ఆమె మహాపతివ్రత.

కౌరవులు పాండవులకుఁ బెదతండ్రి కొడుకులు. పాండవులను వంచించుట కౌరవులకు ఇష్టము. పాండవులతోఁ గౌరవులు జూదమాడిరి. జూదములో బాండవులు ఓడిపోయిరి. పాండవుల రాజ్యమును కౌరవులు లాగికొనిరి అప్పుడు ద్రౌపదిని దుర్యోధనుఁడు సభలోనికి ఈడ్చి తెప్పించెను దుశ్శాసనుఁడు ఆమె కొప్పును బట్టి లాగికొని వచ్చెను సభలో నిలువఁబెట్టిరి. ఆమె కట్టుకొనిన బట్టను ఊడఁదీయుమని దుర్యోధనుఁడు చెప్పెను దుశ్శాసనుఁడు చెఱఁగుఁ బట్టి లాగుచుండెను. ద్రౌపది శ్రీకృష్ణుని ధ్యానించుచు నిలిచెను.

శ్రీకృష్ణునకు ఆమెపై దయవచ్చెను. కోకలు అక్షయ మగునట్లు వర మిచ్చెను దుశ్శాసనుఁడు కోకలువిప్పుచుండెను. ఎన్నివిప్పినను లోపల మఱియొక కోక ఏర్పడుచుండెను విప్పిన కోకలతో సభ నిండెను ఆమెకు అవమానము కలుగలేదు. దుశ్శాసనుని జబ్బలు పడిపోయినవి. అతఁడు సిగ్గుపడి ఆవలకుఁ బోయెను

పాండవులకు రాజ్యము పోయినది పండ్రెండేండ్లు వనవాసము చేసిరి వారితో ద్రౌపది కూడ అడవులలోఁ గష్టపడుచుండెను దుర్యోధనుఁడు సైంధవుని అడవికిఁబంపెను. సైంధవుఁడు దుర్యోధనుని చెల్లెలి మగఁడు పాండవులను వంచించి రమ్మనెను అతఁడు వనమునకుఁబోయెను పాండవులు ఇంటికడ లేరు. ద్రౌపది ఒంటిగా నుండెను.

ద్రౌపదిని సైంధవుఁడు తనతో రమ్మనెను. ఆమె మెల్లగాఁ ఏవో ట్లు పెట్టెను అతఁడు లక్ష్యము చేయలేదు. బలవంతము చేసెను ఆమె గట్టిగామండలించినది సైంధవుఁడు ఆమె చేతిని బట్టి లాగెను ద్రౌపది వానిని బడఁద్రోచి తప్పించుకొనెను ద్రౌపది మనస్సు దుఃఖపడుచుండెను పైకి ధైర్యముగానుండెను సైంధవుఁడు ఆమెను ఈడ్చికొనిపోయెను. తన రథమునకు అంటగట్టెను ఇప్పు డెక్కడకుఁ బోయెదవని బెదరించెను. రథమును వడిగఁ దోలుకొని పోవుచుండెను

ఆ సమయమునఁ బాండవులు నివాసమునకు వచ్చిరి. ద్రౌపది లేదు. ఏమయ్యెనో యని వెదుక నారంభించిరి.

సైంధవుఁ డెత్తుకొని పోయినట్లు చెంచుల వలనఁ దెలిసినది. ధర్మరాజు భీముని అర్జునని బంపెను వారు పరువెత్తిపోయిరి. సైంధవుని రథమున కడ్డుపడిరి. గుఱ్ఱములను రథమును నుగ్గునుగ్గుగాఁ గొట్టిరి ద్రౌపదిని విడిపించిరి సైంధవుని ధర్మరాజునొద్దకుఁ దీసికొని వచ్చిరి ధర్మరాజు వాని జుట్టును గోయించెను బుద్ధిచెప్పి విడిచిపెట్టెను



పాండవులు మాఱు వేసములతో ఒకయేడు గడుప వలసి యున్నది. ధర్మరాజు సన్యాసి వేషమును, భీముఁడు వంటలవాని వేషమును, అర్జునుఁడు నపుంసక వేషమును, నకులుఁడు గుఱ్ఱపువాని వేషమును, సహదేవుఁడు పసులకాపరి వేషమును, ద్రౌపది దాసి వేషమును వేసికొనిరి. వీరందరును విరటుని పట్టణముఁ జేరిరి. విరటుని భార్య సుధేష్ణ. ఆమెకు కీచకుఁడు తమ్ముఁడు.

ద్రౌపది సుధేష్ణకు దాసియై యుండెను. ఒకనాఁడు ద్రౌపదిని కీచకుఁడు చూచెను. ఆమెను మోహించెను. ద్రౌపదిని సామాన్యపు దాసిగా అతఁడెంచెను. ఆమెను బలవంతపెట్టఁ దుండెను. ఆ బాధ పడలేక భీమునితో నామె చెప్పెను. భీముఁడు వంటవాని వేషములో నుండెను. ఈ రాత్రి ప్రొద్దుపోయిన తరువాత నర్తనశాలకు రమ్మని చెప్పుమనెను. ద్రౌపది కీచకునితో అట్లు చెప్పెను.

కీచకుఁడు వచ్చునప్పటికి భీముఁడు ఆఁడు వేసమును వేసెను. నర్తనశాలలో ప్రవేశించెను. ప్రొద్దుపోయిన తర్వాత కీచకుఁడు వచ్చెను. అతఁడు లోనికి రాఁగానే భీముఁడు తలుపు మూసెను. కీచకుఁడు ద్రౌపదియే అనుకొని భీముని ముద్దాడెను. అతఁడు కీచకుని మెల్లగా ఒక మూలకుఁ జేర్చెను. అచ్చటఁ జప్పుడు గాకుండ వానిని చిత్రవధ చేసెను. కీచకుఁడు చచ్చెనని మఱునాడు వెల్లడి యైనది.



కీచకుని తమ్ముళ్లు వచ్చిరి. అన్న చావునకు ఏడ్చిరి. డాపి చంపించె నని కోపమును జెందిరి కీచకుని పాడెమీఁదఁ బెట్టిరి ద్రౌపదిని గూడ ఆ పాడెమీఁదనే బెట్టి అంటఁగట్టిరి. దహనము చేయుటకు ఎత్తుకొనిపోయిరి ఈ సంగతి భీముఁడు కనిపెట్టెన ాను ముందుగ కాటికిఁ బోయి యుండెను.

వీరు శవమును దీసికొని వచ్చిరి భీముఁడు కీచకుని జంపి ద్రౌపదిని విడిపించెను.

ఎన్నికష్టములనో ద్రౌపది ఓర్చెను పాండవులు కౌరవులను యుద్ధముచేసి చంపిరి. ధర్మరాజు రాజయ్యెను. తమ్ములు అతనిని గొల్చుచుండిరి. మహాపతివ్రత యగు ద్రౌపది అప్పటినుండియు సుఖపడెను

రుక్మిణీ దేవి.

రుక్మిణీదేవి తండ్రిపేరు భీష్మకుఁడు. అతనిది కుండిన నగరము ఆయనకు అయిదుగురు కొడుకులు పెద్దవాఁడు రుక్మి రుక్మిణి అందరికంటెను జిన్నది ఈమెకు పెండ్లియీడు వచ్చినది తల్లిదండ్రులు శ్రీకృష్ణున కియ దలంచిరి రుక్మి శిశుపాలున కియవలె నని పట్టుపట్టెను తల్లి దండ్రులు పెద్ద కొడుకు మాటను త్రోసివేయలేకపోయిరి రుక్మిణికి శ్రీకృష్ణుని యందే అనురాగ ముండెను పెండ్లికూఁతు రగుటచేత ఏమియుఁ జెప్పకుండెను చివరకు శిశుపాలున కియ నిశ్చయించిరి

పెండ్లి లగ్నము దగ్గఱకు వచ్చెను చుట్టము లందఱును వచ్చుచుండిరి పురము నలంకరించిరి. ఇవి యన్నియుఁ జూచి రుక్మిణి దిగులుపడియుండెను. ఆమె కేమియుఁ దోఁచలేదు.

కృష్ణునకీవార్త ఎట్లు తెలియునో యని చింతించుచుండె
ఇంతలోఁ బురోహితుఁడు రుక్మిణియొద్దకు వచ్చెను. ఆ
పురోహితునకు నమస్కరించెను. ఆ మఱునాటి సాయంకా
మున లగ్నము రుక్మిణి యాతని కేమో చెప్పె




ఆ బాపఁడు కొల్లాయతో నడుము బిగించెను. అవ్వ
బరుగెత్తుచుండెను ఎక్కడికిఁ బోయెదవని అందఱు
అడిగిరి. ఇప్పుడే వచ్చెదననుచుఁ బోయెను ఆతఁడు తిన్నఁ
ద్వారకకుఁ బోయెను కృష్ణుని జూచెను. ఆతనిని జూచున

బిలిచెను "కృష్ణా! రుక్మిణి మిక్కిలి అందగత్తె. ఆమె నిన్ను బెండ్లాడఁ దలంచినది. రుక్మి ఆమెను శిశుపాలున కిచ్చెద నని పట్టు పట్టెను రేపటి సాయంకాలమున లగ్నము. ఆమె ఊరివెలుపలఁ గాళికగుడియొద్ద నుండును నీవు వచ్చి ఆమెను దీసికొని రావలయును ఇందునకు యిష్టపడవేని ఆమె ప్రాణములను బోఁగొట్టుకొనును ఇట్లు నీతోఁ జెప్పుమన్నది. నాకీ ముత్యాల హారము నిచ్చినది." అని చెప్పెను "సరే! వచ్చెద" నని కృష్ణుఁడు చెప్పెను.


పురోహితుఁడు మరలఁ బరుగెత్తుకొని వచ్చెను ఆ విషయము రుక్మిణితోఁ జెప్పెను తానెఱుఁగనట్లూరకుండెను. రుక్మిణికి ధైర్యము వచ్చినది సంతోషముతోనున్నది ఆమెకు మంగళస్నానము చేయించిరి చక్కఁగా అలంకరించిరి. కాళికాలయమునకుఁ దీసికొని పోయిరి అప్పుడు శ్రీకృష్ణుఁడు సిద్ధముగా నుండెను రుక్మిణి నెత్తుకొని పోయి రథముమీఁద బెట్టెను సారథి రథమును దోలెను శ్రీకృష్ణుఁడు విల్లు నంబులు బట్టుకొని నిలిచెను రుక్మిణి ప్రక్కను గూర్చుండెను. చక్రము రథముపై నుండెను అది కృష్ణుని గొప్ప ఆయుధము.

శిశుపాలుఁడు మొదలగువారు పరుగున వచ్చిరి. రుక్మికూడ వచ్చెను శ్రీకృష్ణుని ఎదిరించిరి అతఁడు చక్రమును బ్రయోగించెను అది రాజుల నందఱిని దరిమెను.



రుక్మిమాత్రము పెనఁగులాడుచుండెను. అన్నను జంపవలదని రుక్మిణి కోరెను. కృష్ణుఁడు వానిని బట్టుకొని ఒక ప్రక్క మీసమును, సిగయుఁ గోసి విడిచిపెట్టెను

కృష్ణుఁడు రుక్మిణితో ద్వారకఁ జేరెను అచ్చట ఇద్దఱికిని పెండ్లి జరిగెను రుక్మిణి పట్టపుదేవి అచ్చట అంగనలు రుక్మిణిని బొగడిరి మునులు వచ్చిరి వారు కృష్ణుఁడు విష్ణుఁడని తెలిపిరి రుక్మిణి లక్ష్మీదేవి యనిరి. భూమి భారమును దగ్గించుటకు అవతరించి నారనిరి. దేవతలు పూలవానను గురిపించిరి.



రుక్మిమాత్రము పెనఁగులాడుచుండెను. అన్నను జంపవలదని రుక్మిణి కోరెను. కృష్ణుఁడు వానిని బట్టుకొని ఒక ప్రక్క మీసమును, సిగయుఁ గోసి విడిచిపెట్టెను

కృష్ణుఁడు రుక్మిణితో ద్వారకఁ జేరెను అచ్చట ఇద్దఱికిని బెండ్లి జరిగెను రుక్మిణి పట్టపుదేవి అచ్చట అందఱును రుక్మిణిని బొగడిరి మునులు వచ్చిరి వారు కృష్ణుఁడు విష్ణుఁడని తెలిపిరి రుక్మిణి లక్ష్మీదేవి యనిరి. భూమి భారమును దగ్గించుటకు అవతరించి నారనిరి. దేవతలు పూలవానను గురిపించిరి.

అత్తమామలకు రుక్మిణి మ్రొక్కెను వారాశీర్వదించిరి భీష్మకుఁడు ద్వారకకు వచ్చెను అల్లునకు మణిహారముల నిచ్చెను కూఁతురును జూచి సంతోషించెను. చీరలు నగలు కానుక యిచ్చెను తన పొరబాటును క్షమింపుమని అల్లుని గోరెను శ్రీకృష్ణుఁడు భగవంతుఁడని ఆతనికిఁ దెలియును వసుదేవుఁడు కృష్ణుని తండ్రి ఆయన భీష్మకునకుఁ జాల మర్యాదలుచేసి పంపెను

రుక్మిణీ దేవి భర్తనుగూడి సుఖములను బొందుచుండెను. ఆమె మహా పతివ్రత మనసులో వరించిన వానినే పెండ్లి చేసికొనఁ గలిగెను.

కుంతీ దేవి.

కుంతిభోజుఁడను యాదవుఁడు గలఁడు ఆతఁడు శ్రీకృష్ణుని పెద్దతాత కుంతీ దేవి కుంతిభోజుని కూఁతురు. ఒకనాఁడు కుంతిభోజుని యింటికి దూర్వాసముని వచ్చెను. ఆతఁడు పదిదినములుండెను మునికి కుంతీ దేవి ఉపచారములను జేసెను ఆయన మెచ్చి కుంతికొక మంత్రమును ఉపదేశించెను. ఆ మంత్రమును పఠించి ఏ దేవుని గోరినను ప్రత్యక్షమగును కోరిన వరము లిచ్చును

ఒకనాఁడు కుంతీదేవి కాళిందీనదికి స్నానమునక బోయెను. అప్పుడు సూర్యుఁడు ఉదయించుచుండెను కుం దుర్వాసుఁడు చెప్పిన మంత్రమును జదివెను. ఓ సూర్యుఁడా నీవంటి కొడుకు నాకుఁ గావలె ననెను. సూర్యుఁడు వచ్చి



కొడుకు నిచ్చెను. ఆబాలుఁడు కర్ణకుండలములతోఁ బుట్టెన ఆతనికి కర్ణుఁడను పేరు వచ్చినది అప్పటికి కుంతికి పెం కాలేదు. కొడుకు పుట్టెనని లోకులు నవ్వుదు రనుకొనెన

ఆ బాలుని పెట్టెలోఁబెట్టి గంగలో విడిచెను ఆ పెట్టె కొట్టుకొని పోయెను

కుంతిని పాండురాజున కిచ్చి తండ్రి పెండ్లిచేసెను. పాండురాజునకు శాప ముండెను అందుచేతఁ గొడుకులు పుట్టలేదు. కుంతికి దుర్వాసుఁడు వర మిచ్చుట పాండు రాజెఱుంగును మంత్రముచే దేవతల నారాధించి పుత్రులఁ బడయుమని భర్త చెప్పెను. కుంతి యముని నారాధించెను. ధర్మరాజు పుట్టెను వాయుదేవు నారాధించెను. భీముఁడు పుట్టెను దేవేంద్రునారాధించెను అర్జునుఁడు పుట్టెను. ఈ మంత్రమును సవతియగు మాద్రికి ఉపదేశించెను ఆమె అశ్వినీ దేవతలను ఆరాధించెను నకుల సహదేవులు పుట్టిరి. ఈ అయిదుగురును పాండవేయు లయిరి

పాండురాజు శాపముచేత జనిపోయెను. మాద్రి సహగమనము చేసినది కొడుకులు చిన్నపిల్లలు. వారిని కుంతి పెంచుటకు బ్రతికియుండెను. కొడుకులు చాల బలవంతులు. వారి కొఱకుఁ గుంతి పెక్కుకష్టములను బొందెను ఎన్ని కష్టములు వచ్చినను పాండవులను వేయికండ్లఁ గాపాడి పెంచినది ఈమె మాట యందఱికిని గురి ధర్మము తప్పి మాటలాడదు కొడుకులు తల్లిమాటలకు అడుగుదాఁటి మెలఁగరు



సత్యభామ.

సత్యభామ సత్రాజిత్తు కూఁతురు. ఆతఁ డొక రాజు. ఆమె చాల అందమయినది. ఈమె విలువిద్యలోని రహస్యము లన్నిఁటిని ఎఱుఁగును. సత్రాజిత్తు సత్యభామను శ్రీకృష్ణునకిచ్చి పెండ్లిచేసెను. కృష్ణునకు సత్యభామయందుఁ జాల ప్రేమ. ఆమె అన్ని విషయములలోను తెలివికలది. చుఱుకైన బుద్ధికలది. అన్ని విద్యలును నేర్చినది. కాని ఆమెకు కోప మెక్కువ. మగఁడును ఆమెయొద్ద సమయ మెఱిఁగి మసలుచుండవలయును.

ఆ కాలములో మురుఁడు, నరకుఁడు అను ఇద్దరు రాక్షసులు కలరు. వారు మహాపాపులు. జనులకు మిక్కిలి హానిచేయుచుండిరి. వారి పేరుఁ జెప్పిన దేవతలును భయపడుచుండిరి. వారి నెదిరింపఁగలవారు లోకమున లేరు. దేవతలు వచ్చి శ్రీకృష్ణునిఁ బ్రార్థించిరి. కృష్ణుఁడు వారిని జంపెదనని అభయ మిచ్చెను.

శ్రీకృష్ణుఁడు యుద్ధసన్నద్ధుఁ డయ్యెను. సత్యభామ తానుగూడ వచ్చెద నని పట్టుబట్టెను. వలదని కృష్ణుఁడు వారించెను. వెంటఁగొనిపోక తప్పదని వేఁడుకొనెను. చివరకుఁ గృష్ణుఁడు ఆమెను వెంటఁ గొనిపోవుటకు ఇష్టపడెను.

సత్యభామ కృష్ణుని రథముపైఁ గూర్చుండెను. ఇద్దఱును పయనమై పోయిరి ముందు మురుఁడను దైత్యునితో యుద్ధము సేయ మొదలుపెట్టెను ఇద్దఱికిని పెద్ద పోరాటము జరిగినది చాల కష్టముమీఁద మురునిఁ గృష్ణుఁడు జంపెను అప్పటికే శ్రీకృష్ణుఁడు చాల అలసియుండెను

నరకుఁడు మురుని మరణవార్తను వినెను వానికిఁ గృష్ణునిపై మిక్కుటమగు రోషము వచ్చినది వెంటనే పరుగునవచ్చి నరకుఁడు కృష్ణు నెదిరించెను. కృష్ణుఁడు వెను దీయక నరకుని బాణవర్షమున ముంచుచుండెను కృష్ణుని నొసఁట వాడిబాణములను నరకుఁడు గ్రుచ్చెను. కృష్ణుఁడు మూర్ఛపోయెను. అప్పుడు సత్యభామ లేచి విల్లు చేపట్టెను. నరకునిపై శరపరంపరలు నిగుడించెను నరకుఁడు తెల్లపోయెను.

సత్యభామ రాక్షసుని విల్లును దునిమెను, రథమును గూల్చెను, సారథిని గొట్టెను, గుఱ్ఱములను జంపెను, ఇది యంతయు తలవఁతలంపులో క్షణములో నయ్యెను నరకుఁ డోడెనని నవ్వసాగిరి. వానికిఁ బౌరుషము పెఱిగెను మఱియొక రథము నెక్కెను. బలమయిన వింటిని తీసెను. ఇంతలో వానిశరీరము తూట్లుపడునట్లుగా సత్యభామకొట్టెను. నరకుఁడు లెక్కలేని బాణములను గుప్పుచుండెను సత్యభామ వాని నన్నిటిని నడుమనే నఱికివైచెను

శ్రీకృష్ణుఁడు తెలివిఁ దెచ్చుకొని చూచుచుండెను. సత్యభామ మొగ మెఱ్ఱబాఱినది నగలమ్రోఁత చెవులకుఁ బండువ సేసెను. వింటినారి జుమ్మని ధ్వనిచేయుచుండెను.



"ఆఁడుదాని కింత పరాక్రమ మెట్లు వచ్చెనో" అని అందఱును వింతపడిరి అంతఁ గృష్ణుఁడు లేచెను ఆమె చేతి విల్లుచు గొనకయే చక్రప్రయోగము చెసెను. నరకాసురుఁడు మరణించెను.

నారదుఁడు స్వర్గమునుండి పారిజాత పుష్పమును దెచ్చెను ఆ పువ్వును శ్రీకృష్ణున కిచ్చెను ఆసమయమున కృష్ణుఁడు రుక్మిణియింట నుండెను ఆ పూవు నాతఁడు రుక్మిణి కిచ్చెను ఆవిషయము సత్యభామకుఁ దెలిసినది ఆమెకుఁ జాల కోపమువచ్చెను నగలన్నియుఁ దీసివైచెను ముసుఁగుఁ బెట్టుకొని యొక మూలఁ బరుండెను.

శ్రీకృష్ణుఁడు వచ్చి లెమ్మని బ్రతిమాలెను, ఆమె పలుకలేదు. ముసుఁగు తీసెను, కదలలేదు, పాదములకు మ్రొక్కి తప్పన్న క్షమింపు మనెను. సత్యభామ కృష్ణుని కిరీటమును బాదముతోఁ దొలఁగించెను. పారిజాతపుష్పము మూలముగా వచ్చిన కోపమని కృష్ణుఁడు గ్రహించెను "సత్యభామా! స్వర్గమున కేఁగి పారిజాత వృక్షమును దెచ్చి నీదొడ్డిలో నాటెదను లెమ్ము" అనెను ఆమాటను విని చివాలున లేచెను. మగని గౌఁగిలించుకొనెను "నాథా! ప్రయాణ మెప్పు"డని యడిగెను.

"ఇప్పుడే" అని శ్రీ కృష్ణుఁడు చెప్పెను. నేను గూడ వచ్చెదనని వేఁడెను ఆమె తనతో వచ్చుటకు సమ్మతించెను. సత్యభామ లేచెను, తలదువ్వుకొనెను, నగలన్నియుఁ బెట్టుకొనెను. పున్నమ చంద్రునిఁబోలెఁ బ్రకాశించు చుండెను. కృష్ణునకు దయవచ్చి ముద్దు పెట్టుకొనెను.

అంత గరుడ వాహనము వచ్చినది సత్యభామా కృష్ణులు వాహనము నెక్కిరి శంఖము చక్రము మొదలగు



ఆయుధములను సేవకులు తెచ్చిరి గరుడునిపైఁ బెట్టిరి. గరుత్మంతుఁడు ఱివ్వున ఆకసమున కెగిరెను ప్రొద్దు గ్రుంకుసరికి నాకమున కేగిరి దేవేంద్రుఁడు వీరికి మర్యాదలు చేసెను

ఆనాఁడు తెల్లవారినది సత్యభామయుఁ గృష్ణుఁడును నందనవనమును జూడ నేగిరి పారిజాత తరువును జూచిరి. కృష్ణుఁడా చెట్టును పెల్లగించెను. పెద్ద మస్తులను రెంటిని పెకలించిన కష్టునకిదియొక గొప్పగాదు ఆచెట్టును గరుడునిపైఁ

బెట్టెను ఇరువురునువాహనమునెక్కిరి ద్వారకకుఁబయలుదేరిరి. ఇది యింద్రునకుఁ దెలిసినది ఆతఁడు సైన్యముతో కృష్ణుని నడ్డగించెను సత్యభామయుఁ, గృష్ణుఁడును వారితో యుద్ధముఁ జేసిరి. దేవతలు ఓడిపోయిరి

పిమ్మట ద్వారకకు వచ్చిరి పారిజాత వృక్షమును సత్యభామ తీసికొనెను. ఉద్యానవనములో నాటించెను.

సుభద్ర.

సుభద్ర శ్రీకృష్ణ బలరాములకుఁ జెల్లెలు ఈమెను అర్జునునకు ఇచ్చి పెండ్లిచేయవలెనని తల్లిదండ్రులకును కృష్ణునకును ఇష్టము సుభద్రకుఁ గూడ అర్జునుని బెండ్లాడవలెనని యుండెను. బలరాముఁ డొప్పుకొనలేదు పాండవులు దరిద్రులనియుఁ, అడవులపాలైరనియు, బలరామునకు వారియందనిష్టము. అందుచేఁ జెల్లెలి నియ్యననెను

అర్జునుఁడు తీర్థయాత్రలు సేయుచుండెను. బలరాముఁడు సుభద్రను దుర్యోధనున కిచ్చునని అర్జునుఁడు వినియుండెను. ఆమెయం దీతని మనస్సు తగిలియుండెను కిరీటి యతివేషమును వేసికొనెను రైవతాద్రికడకు వచ్చెను. వచ్చి శ్రీకృష్ణునకుఁ గబురు పంపెను కృష్ణుడువచ్చిమాటలాడెను. అతనిఉద్దేశము

గ్రహించెను. యతిని ఆకొండమీఁద నుండుమని చెప్పి వెళ్లెను. మరల నాతఁడు బలరామునితోఁ గలిసి వచ్చెను.

బలరాముఁడు యతిని జూచెను. ఆతనికి నమస్కారము చేసెను తనపూలతోఁటలోనుండి చాతుర్మాస్యము జరుపుఁడని



కోరెను. యతి యొప్పుకొనెను ఇంటికిఁ దీసికొనిపోయి పూలతోఁటలో యతిని దింపెను. సుభద్రను ఆయతి యుపచారమునకు నియమించెను

బలరామునియొద్దకు కృష్ణుఁడు వచ్చెను. "యతి పిన్నవాఁడు, సుభద్ర యీడేరిన చిన్నది ఈమెచే ఉపచారమునకు ఏర్పఱచుట మంచిదికాదు" అనెను బలరాముఁడా మాటలు వినెను "యతులను గూర్చి మనము సంశయింపరాదు. పాపము రాఁగలదు. అట్టి యవమానము కలుగదు" అని చెప్పెను.

యతి కన్నులుమూసి కూర్చుండెను సుభద్ర లావణ్యమునుజూచి సంతసించుచుండెను. దొంగజపము చేయుచుండెను. సుభద్ర యతికి పుష్పము లిచ్చుచుండెను, గంధమిచ్చుచుండెను కొంతకాలము గడచినది ఒకనాఁడు యతియొద్ద సుభద్ర కూర్చుండెను. ఆతఁడు "నీ పరిచర్యలకు మెచ్చితిని. నీ కేమి వరము కావలయునో కోరుకొనుము" అనెను. సుభద్ర సిగ్గుపడి "అర్జునుఁ డెచ్చట నుండెనో చెప్పఁగలరా!" అని యడిగెను

"బాలా! తెలిసినది నీ మనసు అర్జునునియందు దగిలియున్నది అతఁడీ పట్టణములోనే యున్నాఁడు. నిన్ను వరించియున్నాఁడు, నిన్ను దీసికొనిపోవును, సందేహాము లేదు," అనెను దడాలున సుభద్ర లేచి నిలిచెను ఆశ్చర్యముతో "ఎచ్చటనుండె" నని యడిగెను "కాంతా! తొందర పడకుము. నేనె అర్జునుఁడను, నీకొఱకే వచ్చితిని" అని పాణిగ్రహణము చేసెను. సుభద్ర వదలించుకొని పాఱిపోయెను.

కృష్ణుఁడు ఈ వృత్తాంతము తలిదండ్రులకుఁ దెలిపెను. బలరాముఁడు గ్రామములో లేఁడు అర్జునకొక రథమునిచ్చెను.

దేవకీవసుదేవులు సుభద్రను అర్జునకిచ్చిరి. ఆమెను రథముపై నెక్కించుకొని అర్జునుఁడు ప్రయాణ మయ్యెను. రథము అతివేగముగాఁ బోవుచుండెను పట్టణపు కాపరులు అడ్డగించిరి. వారల జయించి పోయెను

సుభద్ర గర్భవతి యయ్యెను ఆమెతో విలాసముగా అర్జునుఁడు పద్మవ్యూహమును జెప్పుచుండెను ఆమె నిద్రించినది. లోని శిశువు ఊకొట్టుచుండెను. ఈసంగతి అర్జునునకుఁ దెలియదు శ్రీకృష్ణుఁడు తెలిసికొనెను. అతఁడు వచ్చి "అర్జునా! ఆఁడువారితో యుద్ధప్రసంగము లేల" అనెను. కిరీటి ఆప్రసంగమును జాలించెను పద్మవ్యూహమునఁ జొచ్చుటకు శిశువు తెలిసికొనెను. పాండవు లరణ్యవాసమునకుఁ బోయిరి సుభద్ర పుట్టినింటికి వెళ్లెను యుద్ధము కాఁగానే మరల వచ్చెను.

శశిరేఖ.

శశిరేఖ బలరాముని కూఁతురు ఈమె తల్లి రేవతి. అభిమన్యుఁడు ఈమెకు మేనత్తకొడుకు. వీరిద్దఱును బలరాముని యింటనే పెరుగుచుండిరి "అభిమన్యుఁడు శశిరేఖ మగఁడు" అని అందఱును చెప్పుకొనుచుండిరి శశిరేఖకు పెండ్లియీడు వచ్చెను బలరాముఁడు ఆమెను లక్ష్మణున కిచ్చి పెండ్లిచేసెద ననుచుండెను. లక్ష్మణుఁడు దుర్యోధనుని కుమారుఁడు.

సుభద్రకుఁ జాల దుఃఖము వచ్చినది. శశిరేఖకును అభిమన్యుని యందేయిష్టము బలరాముని మతము అందరికినిష్ఠతిరేకముగా నున్నది అభిమన్యునకుఁ జాల కోపము వచ్చినది. అతఁడు తల్లిని వెంటఁబెట్టుకొని పాండవులున్న అడవికిఁ బోనెంచెను. పయనమై కొంతదూరము వెళ్ళి ఒక అడవిలోఁ బ్రవేశించిరి.

అచ్చట ఘటోత్కచుఁ డుండెను. అతఁడు భీముని కుమారుఁడు అతఁడు అభిమన్యునెదిరించెను. ఇరువురకు ఘోర యుద్ధము జరిగినది. ఇంతలో ఘటోత్కచుని తల్లి హిడింబి వచ్చినది ఆమె సుభద్రను గుర్తించెను "మీ యుభయులు అన్నదమ్ము"లని ఘటోత్కచునితో హిడింబిచెప్పెను అతఁడు తమ్ముని కౌగిలించుకొని ముద్దాడెను పినతల్లిని, తమ్ముని తన గుహలో నుంచెను వారి వలన ఘటోత్కచుఁడు వృత్తాంత మంతయు వినెను

ఘటోత్కచుఁ డారాత్రియే ద్వారకకుఁ బోయెను తన మాయచే మంచముతోఁగూడ శశిరేఖను దీసికొనివచ్చెను. చిన్నదానిని సుభద్ర కొప్పగించెను. అతఁడు మాయశశిరేఖయై ద్వారకయందుండెను అంత తెల్లవారినది అడవిలో శశిరేఖ మేనత్తను, అభిమన్యునిఁ జూచినది. చాల సంతోషించెను


ఆదినముననే ద్వారకలో శశిరేఖపెండ్లి దుర్యోధనుఁడు మొదలగు వారందఱు పెండ్లికి తరలివచ్చిరి. మాయశశిరేఖకు

మంగళస్నానము చేయించిరి లక్ష్మణుఁడు వచ్చెను. పెండ్లికుమారుని బెండ్లి పీటలపైఁ గూర్చుండఁ బెట్టిరి మధ్య తెఱఁబట్టిరి మాయశశిరేఖను దీసికొనివచ్చిరి తెఱచాటునఁ గూర్చుండఁబెట్టిరి పురోహితులు మంత్రములు జదువుచుండిరి. పెద్దలందఱు సభలో నిండియున్నారు పెండ్లికూతురి మెడలో సూత్రమును గట్టుమని లక్ష్మణున కిచ్చిరి

లక్ష్మణుఁడు తెఱనంచి చూచెను "అమ్మ బాబో! నాకు పెండ్లి వలదు" అని కేక వేసెను సభలోని వారందఱు నవ్విరి కొందరు పిచ్చివాఁ డనిరి కొందఱు తెలివిహీనుఁ డనిరి తలకొక మాట మాటాడిరి. దుర్యోధనుఁడు సిగ్గుపడెను. మాయశశిరేఖ పెండ్లికుమారునకుఁ బెద్దపులివలె అగపడుచుండెను అందఱికి పెండ్లికూఁతురు శశిరేఖవలెనే కనఁబడుచుండెను ఇట్లు కొంతసేపు గందరగోళము జరిగినది ఎవరి దారిని వారు లేచి పోవుచుండిరి.

పెండ్లికూఁతురు మాయ మయ్యెను ఘటోత్కచుఁడు గదతో అందఱిని మోదుచుండెను ఎవరికంటికిని అగపడఁడు. దెబ్బలు మాత్రము తగులుచుండెను. ఈ యల్లరికి సిగ్గుపడి పెండ్లివారు చెప్పకుండఁ బాఱిపోయిరి. బలరాముఁడు నోరెత్తఁ డయ్యెను సిగ్గుపడి యింటదూఱెను

ఈలగ్నముననే శశిరేఖాభిమన్యులకు గాంధర్వ వివాహ మయినది క్రొత్తదంపతులు సుఖముగ నుండిరి.



ఈ సంగతి యంతయు కృష్ణుఁడు భార్యలతో మెల్లఁగా జెప్పెను. క్రమముగ బలరామునకుఁ దెలిసినది. అయినదానికి వగచిన లాభ మేమని బలరాముఁ డూరకుండెను.

ఉత్తర.

ఉత్తర విరాటరాజు కూఁతురు తల్లి సుధేష్ణ. ఈమె జననీ జనకుల చేతులలోఁ జాల గారాబముగాఁ బెంచఁబడినది. ఉత్తర మిక్కిలి చక్కనిది నిత్యముఁ జెలికత్తెలతోఁ గేళీ విహారము సల్పుచుండునది. చదువున మాత్రము ఇంతకయు నాసక్తి లేదు

పాండవులు తమ అజ్ఞాతవాస సంవత్సరమును విరటు పురంబున వెళ్ళఁబుచ్చిరి. అప్పుడు కిరీటి పేడిరూపముతో వచ్చెను ఆతఁడు స్త్రీలకు విద్యాభ్యాసము చేయు పనిలో నుండెను. బృహన్నల యని అర్జునున కప్పుడు పేరు. అతఁడిది స్త్రీ వేషము పురుషరూపము గాకుండ నుండెను.

బృహన్నలయొద్ద యుత్తర విద్యాభ్యాసము చేసెను. సంగీత విద్యయందామె గొప్పది. నృత్యముకూడ బాగుగ నేర్చుకొనెను. పాండవులు అచ్చటికి వచ్చి సంవత్సరము పూర్తియైనది. కౌరవులు పాండవులను వెదకి పట్టుకొనవచ్చిరి. విరటుని దేశమందుండిరని అనుమానము కలిగెను కౌరవులు దండెత్తి వచ్చిరి. ఆతని రాజ్యములోని మగవారందఱును యుద్ధసన్నద్ధులైరి

బాలుఁ డగుటంజేసి ఉత్తరుఁడు ఇంటికడ నుండెను. పేడియగుటచే అర్జునుఁ డుండెను మఱియెవ్వరును లేరు. అందఱు నాడువాండ్రే అట్టి సమయమున కురుబలమువచ్చి ముట్టడి వేసినది ఉత్తరదిశనున్న గోవులను బట్టిరి ఆవుల కాపరులు వచ్చి తెలిపిరి సారథియుండిన యుద్ధమునకుఁ బోయెదనని ఉత్తరుఁడు పలికెను బృహన్నల సారథ్యమునకు ఒప్పుకొనెను యుద్ధమునకు బయలుదేరిరి

ఈ ప్రయత్నమంతయు నుత్తర చేసినదే ఉత్తరకు అర్జునునియందుఁ జాలగుఱియుఁ జనువు నుండెను యుద్ధములో రాజులను జంపుమనెను రాజుల తలపాగలను ంచి బొమ్మ పొత్తికలకుఁ దెచ్చిపెట్టుమని కోరెను

ఆమె మాటలకు అర్జునుండు సమ్మతించెను చాల ముద్దువచ్చి తప్పక తలపాగగుడ్డలను ంచి తెచ్చెదనని చెప్పెను ఉత్తర చాలసంతోషించినది అర్జునుఁడు శత్రురాజులను గెల్చి వారి తలపాగ చెరంగులను గత్తిరించెను. వానిని చక్కఁగా మడతలు పెట్టి మూటగట్టి తెచ్చి యుత్తర కిచ్చెను ఆ పేలికల నుత్తరయుఁ జెలిమికత్తియలును బంచుకొనిరి వానిని బొమ్మలకుఁ గట్టి బొమ్మలపెండ్లిండ్లు చేసిరి

విరటుఁడు గూడ శత్రులను గెల్చి యింటికి వచ్చెను యుద్ధములో బాగుగాఁ బోరినవారిని ఏరి పిలిపించెను. వారు పాండవులే, మారు వేసములతో నుండిరి బృహన్నల అర్జునుఁడని ఇపుడు తెలిసినది. విరటుఁ డత్యాశ్చర్యమ

నొందెను కౌరవులతో నొక్కఁడే పోరినందులకు ముదం బందెను ఉత్తరను బెండ్లియాడు మని అర్జునుని విరటుఁడు కోరెను.

ఆమె తనయొద్ద విద్యనేర్చుకొనుచు బిడ్డవలెఁ జనువుగాఁ దిరుగు చుండుటంజేసి ఉత్తరను బెండ్లియాడుటకు అర్జునుఁడు ఇష్టపడలేదు కోడలినిగాఁ గైకొందు ననెను పాండవులతోఁ జుట్టరికము కలుగునని విరటుఁడు సంతోషించెను



మంచి ముహూర్తమును నిశ్చయించి అభిమన్యుని పిలిపించిరి. అభిమన్యుఁడు అర్జునుని కుమారుఁడు. అతనికి

నుత్తరకును బెండ్లిచేసిరి ఇదియుఁ బొమ్మల పెండ్లిండ్లవలెనే యున్నది ఉత్తరకుఁ బండ్రెండేండ్లవయస్సు, అభిమన్యునకుఁ బదునాలుగేండ్ల వయసు చిన్నతనములోని పెండ్లిండ్లు ముచ్చటగా నుండును గాన అతివైభవముగా వివాహము జరిగెను

ఉత్తర గర్భవతి యైనది ఆసమయముననే కురుపాండవ యుద్ధప్రారంభము ఆయుద్ధములో నభిమన్యుఁడు మృతిఁ బొందెను ఉత్తర బాలవిధవ యయ్యెను. గర్భిణియునై యుండెను ఇంక నా తల్లిదండ్రుల దుఃఖ మేమని చెప్పవచ్చును. విరటుఁడుగూడ నా యుద్ధమునఁ బ్రాణములు విడిచెను.

యుద్ధము ముగిసిన తఱువాత అశ్వత్థామ బ్రహ్మశిరోస్త్రమునుఁ బ్రయోగించెను అప్పటినుండియు నుత్తర గర్భమున మంటలెక్కినవి ఎందుచేతనో తెలియక ఏడువసాగెను శ్రీకృష్ణుఁడు పరుగెత్తుకొని వచ్చి యిది యశ్వత్థామ చేసిన పని యని చెప్పెను కడుపులోనే శిశువు చనిపోయెను. ఆశిశువునకుఁ గృష్ణుఁడు ప్రాణదానము చేసెను.

అప్పుడు ఉత్తర ప్రసవమైనది. కుమారుఁడు పుట్టెను. అతనికి పరీక్షిత్తుఁడను పేరుఁబెట్టిరి పాండవుల వంశమునకు నీతఁడొక్కఁడేయాధారము అందుచేతనా బిడ్డను కన్నులలోఁ బెట్టుకొని పెంచుచుండిరి బాలునకు యుక్తవయస్సు వచ్చినది పాండవులాతనికిఁ బట్టముఁగట్టిరి ఉత్తర మాత్రము

కొడుకును గనిపెట్టుకొని యుండెను. తక్కినవా రందఱు నడవులకుఁ బోయిరి విరాటదేశమును పాండవుల దేశమును గూడఁ బరీక్షిత్తు పరిపాలించెను.

ఉత్తర మునిజనుల నాశ్రయించి జ్ఞానోపదేశమును బొందెను ఆమె చరిత్రము చాల విచారకరమయినది. మునిశాపముచేతఁ గుమారుఁడుగూడ మృతుండయ్యెను. మనుమనికి పట్టముఁ గట్టించెను మనుమని పేరు జనమేజయుఁడు. ఉత్తర యరణ్యమునఁ బ్రాణములను విడిచెను

దేవకీ దేవి.

దేవకి వసుదేవుని భార్య. ఈమె శూరసేనుని కుమార్తె. ఈమెకుఁ గంసుఁ డను సోదరుండు గలఁడు. దేవకికిఁ బెండ్లి యయ్యెను ఆమె నత్తవారింటికిఁ బంపుచుండిరి. దిగబెట్టి వచ్చుటకుఁ గంసుఁడు బయలుదేరెను ఆతఁడు రథముఁ దోలుచుండ సగము దూరము వచ్చిరి

అప్పు డాకాశమునుండి యొక ధ్వని వినఁబడెను కంసునకు భయము కలిగినది. "ఆధ్వనిని వింటివా?" అని యాతఁడు వసుదేవు నడిగెను వసుదేవుఁ డబద్ధమాడఁడు. "దేవకి ఎనిమిదవమూలు కంసుని జంపు" నని వినఁబడెను. ఆ సంగతినే వసుదేవుఁడు కంసునితోఁ జెప్పెను

కంసుఁడు రథము నాపి ఖడ్గము దూసి దేవకిని జంపెద ననెను "చంపవల"దని వసుదేవుఁడు ప్రతిమాలెను "చంపకున్న నా ప్రాణమునకు మోసము వచ్చు" నని కంసుఁడు చెప్పెను వసుదేవుఁడు కంసుని గడ్డము పట్టుకొనెను. "బావా! దీనిని జంపకుము ఈమెకుఁ బుట్టిన పిల్లల నందఱను దెచ్చి నీ కిచ్చెదను ఆ పిల్లలను పసితనముననే చంపివేయుము అట్లు చేసిన యెడల ఆమె బిడ్డలవలన నీకుఁ బ్రాణోపాయ ముండదుకదా!" అనెను

కంసుఁ డాలోచించుకొనెను. అతఁడు చెప్పినది బాగుగ నున్న దని తలంచెను మరల రథమునెక్కి తోలుచుండెను. అతనికి దారిలో మఱియొక యాలోచన తోఁచినది "వసుదేవుఁడు ద్వారక జేరినయెడల నితఁడు నాకు సాధ్యముకాఁడు. వీనితో యుద్ధము చేయవలసివచ్చును దేవకిని జూచుటకుఁ గూడ నన్ను రానీయఁడు" అనుకొనెను

కంసుండు దేవకీ వసుదేవులను చెఱయందుంచెను. చేతులకుఁ గాళ్ళకు సంకెలలు వైచెను ఇది తగనిదని ఉగ్రసేనుఁడు వారించెను. తండ్రినిగూడఁ జెఱలోఁ బెట్టి తానే రాజయ్యెను

ఇఁక కంసునికి మాఱు చెప్పువా రెవ్వరును లేరైరి. చెఱసాలయొద్ద భటులను గాపు పెట్టెను దేవకి చెఱసాలలో వసుదేవునితోఁ గాపురము సేయుచుండగా మొగపిల్లవాఁడు పుట్టెను

తొమ్మిది మాసములు నిండినవి కుమారుని గనెను వసుదేవుఁ డాకుమారుని దీసికొని పోయి కంసున కొప్పగించెను. వసుదేవుఁడు సత్యసంధుఁడని నమ్మి యాబాలుని జంపివేసెను.

ఆమరుసటి యేఁడు మఱియొక పుత్రుఁడు జన్మించెను. వానినిఁ గూడ కంసుని కీయఁగా జంపివేసెను ఇట్లు ఏఁడుగురు పుత్రులను జంపెను ఎనిమిదవ కాన్పు వచ్చినది. ఈసారి మేను వర్ణముగల పిల్లవాఁడు పుట్టెను. ఆ శిశువు పుట్టినతోడనే తండ్రియగు వసుదేవుని బిల్చెను అతఁడప్పుఁడు పుట్టిన శిశువు మాటలాడుట కచ్చెరువు నొందెను సంకెలలు వానియంతట నవియే యూడిపోయెను తాళములు వేయఁబడిన తలుపులు తెరువఁబడి యుండెను

వసుదేవుఁడు శిశువు దగ్గఱకు వచ్చెను. ఆశిశువు "తండ్రీ! ఆలస్యముచేయకుము నన్నెత్తుకొనిపోయి వ్రేపల్లెలో యశోద ప్రక్కను బెట్టి ప్రసవించి యున్న యశోద ప్రక్కలోని ఆఁడుపిల్లను దెచ్చి కంసున కిమ్ము ఆఁడుపిల్లయే పుట్టెనని ప్రకటింపుము త్వరగాఁ బొమ్ము" అనెను

వసుదేవుఁడు ఎంతో సంతోషముతోఁ బరుగెత్తుకొని పోయి కొడుకును యశోద ప్రక్కలోఁ బెట్టెను. యశోదకుఁ బుట్టిన ఆఁడుబిడ్డను దెచ్చెను ఈసంగతి దేవకికిఁ దెలియదు. మరల తాళములు సంకెలలు సిద్ధమయినవి కంసునకు దేవకి ప్రసవించినదని తెలిసెను వాఁడు పరుగెత్తుకొని వచ్చి తాళములు



తీయించి లోనికిఁ బోయి దేవకి యొడిలోని పిల్లను దీసి ఎత్తి నేలపైఁగొట్టెను.

ఆపిల్ల బంతివలె మీఁది కెగరెను "ఓరీ! కంసా! నాసోదరులన ఏఁడుగురిని జంపితివి నన్ను జంపుటకు నీతరము కాదు. నిన్నుజంపు బాలుఁడు నేఁడే పుట్టినాఁడు, ఒకచోటఁ బెరుగఁగలఁడు. తొందరపడకుము" అనెను కంసుఁడు తెల్లబోయి చూచుచుండెను. పిల్ల మాయమై పోయెను

అప్పటినుండియు కంసుఁడు రాక్షసులను బంపి పిల్లలను జంపింప మొదలుపెట్టెను. దేశములోఁ బ్రతివారును బిల్లల గొఱకేడ్చువారే. తుదకు యశోద యింటికివచ్చిరి వచ్చిన రాక్షసులందఱును కృష్ణునిచేఁ జంపబడుచుండిరి కృష్ణునకు బలరాముఁడను సవతి యన్న యుండెను ఇద్దఱును జతగాఁ బోయి కంసునిజంపినారు

అటనుండి వచ్చి దేవకీ వసుదేవులను జెఱనుండి విడిపించెను తల్లిదండ్రులకు కృష్ణబలరాములు నమస్కరించిరి వారు కుమారుల నాలింగనముచేసికొనిరి. ముద్దాడి కుమారులతో ద్వారకాపురమునకుఁ బోయిరి. దేవకీదేవికిఁగలసంతోషమునకు మేరలేదు.

దేవకీదేవి యాజ్ఞచేతఁగృష్ణుఁడు శూరసేనుని చెఱనుండి విడిపించెను ఆతఁడు తన రాజ్యమును న్యాయముగాఁ బరిపాలించుచుండెను మనుమలను కూఁతురిని దీసికొనిపోయి వేడుకలు సేయుచుండెను

రాణీ సంయుక్త.

సంయుక్త క్షత్రియ కులమున జన్మించెను. ఈమె జయచంద్రుని కూఁతురు. ఆతఁడు కనోజీపట్టణమునకు రాజు. సంయుక్త గొప్ప విద్వాంసురాలు, విలువిద్యను బాగుగా నేర్చుకొనినది యుద్ధమును సేయుటలోఁ జాల నేర్పుగలది.

పృథ్వీరాజు గొప్ప బలశాలి, అందమయినవాఁడు, విద్యావంతుఁడు సంయుక్త పృథ్వీరాజును వరించినది. పృథ్వీరాజునకును, జయచంద్రునకును విరోధము. కూఁతునిచ్చుటకు జయచంద్రున కష్టము లేదు సంయుక్తకుఁ గమల యను చెలికత్తెగలదు ఆమెయు ధనుర్విద్యను బాగుగ నేర్చినది. పృథ్వీరాజు నొద్ద ఈశ్వరభట్టను మంత్రి యుండెను ఆతఁడు రాజుమీఁద ద్వేషమును బూనెను రాజు సంతకముతోఁ గొన్ని యుత్తరములను బుట్టించెను ఆయుత్తరములను దీసికొని జయచంద్రుని కడకుఁ బోయి చూపెను అందిట్లుండెను:— "జయచంద్రుఁడా! "నీకూఁతును నాకిచ్చి పెండ్లి సేయుము. లేనియెడల నీవు బ్రతుకుట కల్ల" అని యుండెను

జయచంద్రుఁడు కోపముతో మఁడిపడి పృథ్వీరాజు మీఁదికి యుద్ధమునకుఁ బయలుదేరెను కనోజీలో పాషండు లున్నారు వారు కాళీపూజఁ గావింతురు ఈశ్వరభట్టు వారితో


స్నేహము చేసెను. సంయుక్తను గాళికిబలియిచ్చునట్లు ఏర్పఱచెను పాషండులు సంయుక్తను గుడికిఁ గొంపోయి చంపుటకుఁ బ్రయత్నించిరి ఆమె గుడిలోనికిఁ బోఁగానే యచ్చటనున్న కత్తిని దీసి పాషండులను నఱుకఁబోఁగా వారు పారిపోయిరి.

సంయుక్త మగవేసము వేసికొని కత్తి చేతఁబట్టుకొని పృథ్వీరాజు పట్టణమునకుఁ బోయెను అచ్చటఁ దన తండ్రికిని పృథ్వీరాజునకును ఘోరయుద్ధ మారంభమయ్యెను ఆమె రాజుసేనలోఁ జేరెను ఆమె కమలాకరుఁ డను పేరుఁ బెట్టుకొనెను పృథ్వీరాజును గమలాకరుఁడును జోడయిరి. జయచంద్రుని సేనలను దరిమి తరిమి కొట్టఁగా వారోడిపారిపోయిరి.

కమలాకరుఁ డెవ్వఁడో పృథ్వీరా జెఱుంగఁడు. ఆతఁడు చేసిన సహాయమునకుఁ జాల సంతోషించుచుండెను. కమలాకరుని దనయింటికిఁ గొనిపోయెను బంగరు పళ్లెరముతో ఫలహారములను దెప్పించి పెట్టెను ఇద్దఱును దినిరి. కమలాకరుఁడు మగవేసమును దీసివైచెను. ఆమె సంయుక్త రాజు మిగుల వింత నొంది కొంతసేపు మాటలాడ లేక పోయెను

"సంయుక్తా! నే నెంత యదృష్టవంతుఁడను ఔరా! నీవు ఎంత పరాక్రమము గలదానవు యుద్ధములో నిన్నెవ్వరును జయింపజాలరు నీయందము నెవ్వరును బొగడఁ జాలరు. నిన్నెట్లు చూచెదనో యని తలంచుచుండఁ దలవని తలంపుగా

జూచితిని. ఇఁక ధన్యుఁడ నైతిని" అని పృథ్వీరాజు పొగడు చుండెను.



ఇంతలో నొక సేవకుఁడు వచ్చెను. "రాజా! తురుష్క సైన్యములు వచ్చినవి పట్టణమును జుట్టవేసినవి' అనెను. పృథ్వీరాజు చివాలున లేచి ఖడ్గమును ధరించెను సంయుక్త మరలఁ బురుష వేషమును వేసినది ఆమె చెలికత్తెయగు కమల

OPINION.

(Rao Bahadur S V Narasimha Rao Pantulu Garu

I have gone through the "Andhra Readers" published by Messrs **VENKATARAM & Co**, of Ellore. The Readers seem to be eminently suitable for Elementary Schools And the Subjects chosen for the Readers are dealt with in a manner at once interesting and instructive for the pupils of our Elementary Schools Many of the lessons in the Readers not only give an intelligent idea of the historic stories contained in our great epics, but are also calculated to foster healthy feelings of patriotism in the minds of the young The easy flowing and chaste style throughout adopted in the Readers is another attractive feature of the books

The Series is in my opinion a very useful contribution to the literature suitable for adoption in our Elementary Schools And I most gladly commend them for introduction in the Elementary Schools in Andhra Desa.

KURNOOL,
14—11—28

S V Narasimha Rao,
PRESIDENT,
Dist Educational Council.

అయ్యా!

తాము దయతో పంపిన ఆంధ్రవాచక పుస్తకములను వందనములతో నందుకొంటిని. ఆపొత్తముల నామూలాగ్రముగఁ జదువుచున్నకొలఁదిని నాకెంతయు ముచ్చటగా నుండినది.

ఏ తరగతి కేర్పరుపఁబడిన పుస్తక మాతరగతికి సరిపడిన శైలిలో చదువుట కభిరుచి కలుగునట్లు వ్రాయఁబడి, ఆయా వయస్సు బిడ్డల కుపయోగకరమగు పెక్కు విషయముల వివరముగ నెఱుకపఱచుచున్నవి సాధారణముగా చిన్నపిల్లలకు కథలయం దెక్కుడు ప్రీతియుండును ఈ సంగతి బాగుగ గ్రహించినవారగుటచే కాఁబోలు ఈ వెంకటరామ్ అండ్ కో వారు తమ ఆంధ్రవాచకపుస్తకములలో మంచిగుణముల నలవడఁ జేయఁగల్గునట్టివియు, చక్కని నీతిని బోధింపఁజేయునట్టివియు నగు కథలనే యెక్కువగా చేర్చియుండిరి దాన బిడ్డలు ఆపుస్తకముల చదువ నభిలాషయు కలుగును లాభమును పొందుదురు. వారీ చిన్నిపొత్తములను ప్రచురించి ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకొక గొప్పయుపకారమును జేసినవారైరి వారెప్పుడును ఇటువంటి సదుపయోగకరములైన పుస్తకములను ప్రచురించి విద్యార్థులకు విద్యాదానమొనర్చుచు విద్యాభిమానుల కృతజ్ఞతకు పాత్రులై సదా వర్ధిల్లుచుండుదురు గాక యని సర్వేశ్వరుని కోరుచున్నాను.

కాకినాడ,
10—10—28

కోకా కృష్ణవేణమ్మ,
ప్రెసిడెంటు,
డిస్ట్రిక్టు ఎద్యుకేషనల్ కౌన్సిలు
తూర్పుగోదావరి

అభిప్రాయము.

ఘారపీ రాఘవేంద్రరావు పంతులుగారు,
డిప్యూటీ ఇనస్పెక్టర్ ఆఫ స్కూల్సు, ఏలూరు

ఏలూరు వేంకటరామ్ కంపెనీ వార

ఆంధ్రసీమలోని ప్రాథమిక పాఠశాలల

పిన్నల జ్ఞానాభివృద్ధికి మీ యాంధ్రవాచక

మిక్కుటముగ నుపకరింపగలవని తలచెదను.

ఏలూరు, 19—11—28. } ఘారపీ రాఘవేం

భారతనారీమణులు

నాల్గవతరగతి.

శ్రీమతి కోకా కృష్ణవేణమ్మగారి
విరచితము

పబ్లిషర్సు:

వేంకటరామ్ అండ్ కో.,

హెడ్డాఫీసు —ఏలూరు

రామా (పవర్) ప్రెస్, ఏలూరు

1928

[వెల 0-3-0

విషయసూచిక.

1 సత్యవతి

2 గాంధారి

3 యశోద

4 సావిత్రి

5 చంద్రమతి


6 అరుంధతి

7 కౌసల్య

8 లోపాముద్ర

9 అనసూయ

10 సుల్తానారజియా



భారతనారీమణులు.

నాల్గవ తరగతి.

1. సత్యవతి.

గంగానది ఒడ్డున దాశుఁడు అను నొక జాలరి రాజుండెను అతని చేతిక్రింద చాలమంది జాలరులు ఉండిరి. వారు ప్రతిదినమును చేపలను బట్టుకొని తెచ్చుచుండురు. ఒకనాఁడు వారికొక పెద్ద చేప దొరకినది ఆచేఁపను దాశరాజునకు కానుకగా నిచ్చిరి దాని కడుపులో నేదియో మెఱయుచుండెను ఆరాజు దానిని మెల్లఁగా కోయించెను. అందులో నొకచక్కని బాలికయుండెను ఆరాజునకు పిల్లలు లేరు అతఁడాపిల్లను తన భార్యకిచ్చెను


అతనిభార్య పిల్లను తీసికొనెను వేఁడినీళ్ళు పోసి కడిగెను మంచి నగలనుబెట్టెను తొట్టెలోఁ బరుండబెట్టెను. చాల ప్రేమతోఁ బెంచెను బాలికకు సత్యవతిఅను పేరుపెట్టిరి. ఆమె చేపఁకడుపులోనుండి వచ్చుటచేత ఆమెను "మత్స్యగంధి అని పిలుచుచుండిరి కొంతకాలమునకాబాలిక పెద్దది అయినది. గంగానదిలో బాటసారులను దాటించెడు తెప్ప యున్నది ఆ తెప్పను నడుపుపని సత్యవతి చేయుచుండెను.

ఒకనాఁడు పరాశరుఁడు అను ముని వచ్చెను. అతఁడు నదిని దాఁటుటకుఁ దెప్పమీఁద ఎక్కెను. సత్యవతి నడుపుచుండెను పరాశరునకు బాలికయందు ప్రేమకలిగెను. ఆమె శరీరము మంచిగంధపువాసన గలిగియుండునట్లు వరము నిచ్చెను ముని దయచేత సత్యవతికి ఒక కుమారుఁడు కలిగెను. అతనికి వ్యాసుఁడని పేరుపెట్టిరి వ్యాసుఁడు భగవంతుని అవతారము అతనికి పుట్టినప్పుడె అన్ని విద్యలును వచ్చియుండెను అతఁడు తల్లియగు సత్యవతికిఁ బుట్టగానె నమస్కారముచేసి 'అమ్మా! నాతో నీకుఅవసరము కలిగినపుడు నన్నుఁ దలఁచుకొనుము నీకుఁ గనఁబడెదను' అని చెప్పి వెళ్ళిపోయెను.

ఇది అంతయు సత్యవతికి వింతగా నుండెను ఆమె ఈ సంగతిని ఎవరికిని జెప్పలేదు రహస్యముగా నుంచెను. ఆమె ఒడలి మంచిగంధపు సువాసన ఒక యోజనము (ఆమడ) దూరమునకు కొట్టుచుండెను అప్పటినుండియు ఆమె యోజనగంధి యని పిలువఁబడుచుండెను.

ఒకనాఁడు శంతనుఁడను మహారాజు వేఁటకువచ్చెను. ఆయనకు ఎక్కడినుండియో మంచిగంధపు వాసన వేసెను. వాసన యెక్కడిదోయని అటునిటు చూచెను. ఏమియుఁ గనఁబడలేదు. ఆ యోటిమొప్పువెంబడి పోయెను పోగా పోగా సత్యవతి కనఁబడెను ఆమె పడవ నడుపుచుండెను. శంతనుఁడు ఆమె సమీపమునకుఁ బోయెను ఆమె అందము

మిత్తునని చెప్పెను తాను ఈ జన్మమంతయుఁ బెండ్లి లేకు



గడపెదనని ప్రతిజ్ఞ చేసెను. సత్యవతినిఁ దీసికొని వచ్చి
తండ్రికిఁ బెండ్లి చేయించెను. శంతనుఁడు చాలసిగ్గుపడెను

నను మెచ్చుకొనెను. అప్పుడు ఇరువురు ఈ క్రింది విధముగా మాటలాడిరి.

శంతనుడు—నాకీ! నెవెవ్వతవు? నీపేరేమి?

సత్యవతి—అయ్యా! నేను దాశరాజు కూఁతురను. సత్యవతి యను దానను. నేను ఈ పడవను నడుపుచుందును. మీరెవరు?

శంతనుఁడు — నేను కురురాజ్యమును ఏలువాఁడను నాపేరు శంతనుఁడు నాకు నీయందు వలపుగలిగినది. నీవు నన్ను వరించినచో ధన్యుఁడనయ్యెదను

సత్యవతి—రాజా! నేను చిన్నదానను. నాతండ్రియనుమతిని బొందుము

ఆ మాటచెప్పిన తోడనే శంతనుఁడు దాశరాజు ఇంటికిఁబోయెను. దాశరాజు శంతనునిఁ జాల గౌరవించెను. శంతనుఁడు తన కోరికను వానికిఁ దెల్పెను "సత్యవతికిఁబుట్టిన వానికే రాజ్యమిత్తువేని నీకు సత్యవతి నిచ్చెద"నని దాశరాజు చెప్పెను శంతనునకు భీష్ముఁడను కుమారుఁడు గలఁడు. అతఁడు చాల బలముగలవాఁడు అన్నివిద్యలు నేర్చినవాఁడు. మంచివాఁడు పితృభక్తికలవాఁడు శంతనుఁడు రాజ్యమును భీష్మునికియ్యవలసియుండెను కావున ఏమియు చెప్పలేక తిరిగి ఇంటికిఁ బోయి పరుండెను

ఈ సంగతి భీష్మునకుఁ దెలిసినది అతఁడు వెంటనే దాశరాజు కడకుఁ బోయెను సత్యవతి కొడుకులకు రాజ్య

భీష్ముని యందుఁ జాలఁ ప్రేమ కలిగెను. అతని యిష్టము వచ్చినపుడె మరణమును బొందఁగలుగునట్లు వరమునిచ్చెను.

శంతనుఁడు సత్యవతినిఁ బెండ్లి చేసికొనెను. ఆమెకు ఇద్దరు కొడుకులు పుట్టిరి వారిలో నొకఁడు చనిపోయెను. మిగిలినవాఁడు విచిత్రవీర్యుఁడు ఇతఁడు సమర్థుఁడుకాడు కురురాజ్యమునకు విచిత్రవీర్యుని రాజు చేసెను తల్లియగు సత్యవతిని, బాలుఁడగు విచిత్రవీర్యుని భీష్ముఁడు కాపాడు చుండెను అతఁడు తమ్మునకుఁ బెండ్లిచేసెను విచిత్రవీర్యుడు సంతానము లేకుండ చనిపోయెను

అప్పుడు సత్యవతి వ్యాసునిఁ దలఁచికొనెను ఆయన ప్రత్యక్షమై 'ఏమి సెలవు' అని యడిగెను. ఆమె కొడుకులు చనిపోయిరని చెప్పెను కులమును ఉద్ధరింపుమని కోరెను విచిత్రవీర్యున కిద్దరు భార్యలు పెద్దది అంబిక. రెండవది అంబాలిక ఈ యిద్దరుకుఁ జెరియొక కొడుకు పుట్టునట్లు వ్యాసుఁడు అనుగ్రహించెను అంబిక కొడుకు ధృతరాష్ట్రుఁడు అంబాలిక కొడుకు పాండురాజు వీరిద్దరు సత్యవతికి మనుమలు రాజ్యము వీరివశమైనది సత్యవతి అడవికిఁబోయి తపస్సు చేసెను స్వర్గములోఁ దన భర్తను గలిసికొనెను.

2. గాంధారి.

సుబలుఁడు అనురాజు ఒకఁడుండెను ఆయన గాంధార దేశమును పరిపాలించు చుండెను ఆరాజునకు గాంధారి యను నొకకుమార్తె యుండెను శకుని అనువాఁడు కొడుకు గాంధారి మంచి గుణములుగలది విద్యలన్నియును జక్కఁగా జదువుకొన్నది చాల అందముగలది ఆమె నవ్వులాటలలోఁ గూడ బొంకి యెఱుఁగదు. కొంత కాలమునకామెకుఁ బెండ్లియీడు వచ్చెను

వెనుకటి ప్రకరణమునఁ జెప్పబడిన సత్యవతి మనుమడగు ధృతరాష్ట్రుఁడప్పుడు హస్తినాపురమును ఏలుచుండెను. ఆయనకుఁ బెండ్లికాలేదు పెండ్లికూఁతురు కొరకు బ్రాహ్మణులు తిరుగుచుండిరి ధృతరాష్ట్రునకుఁ జాల పెద్దరాజ్యము గలదు. అతనికి ధనము చాల ఉండెను. ఆసంగతి సుబలునకుఁ దెలియును. బ్రాహ్మణులు గాంధార దేశమునకు వచ్చిరి వారిని సుబలుఁడు రావించెను వారితో ధృతరాష్ట్రునకుఁ దన కూఁతునిచ్చెదనని చెప్పెను. వారు సరేయని చెప్పి వెళ్లిపోయిరి

తరువాత ధృతరాష్ట్రుఁడు పుట్టు గ్రుడ్డివాఁడని తెలిసి సుబలుఁడు విచారపడుచుండెను అతఁడు కూఁతురినిఁ బిలిచెను కుమారీ! నిన్ను ధృతరాష్ట్రున కిచ్చెదనని మాట చెప్పి

త్రిని అతఁడు గ్రుడ్డివాఁడని తెలిసినది. మాటతప్పుటకు వీలు లేకున్నది. నాకేమియు తోఁచుటలేదు అని పలికెను. అప్పు డామె తండ్రితో "నాన్నగారూ! అబద్ధము లాడకూడదు. చాల దోషము వచ్చును. మీరు మాటయిచ్చినది మొదలు నాకు ధృతరాష్ట్రుఁడే భర్త. నేనింకొకరిని పెండ్లిచేసికొనను. ధర్మమునకు విరుద్ధముగా నడువవద్దు' అని హితోపదేశ మొనర్చెను.

సుబలుఁడు కూఁతురిని దగ్గరకుఁ జేరఁదీసెను. ముద్దా డెను. ఆమె నీతికిఁ జాల మెచ్చుకొనెను. ధృతరాష్ట్రునకు శుభలేఖను బంపెను. పెండ్లివారు తరలివచ్చిరి. పెండ్లి అయి నది. పెండ్లికుమారునకుఁ గన్నులు లేకపోవుట ఒక్కటే లోపము. అతఁడు గొప్ప బలవంతుఁడు, ధనవంతుఁడు, గుణ వంతుఁడు, రూపవంతుఁడు. మఱి యే లోపమును లేదు. వారిద్దఱకును ఈడు చక్కఁగా సరిపోయినది.

గాంధారి పెనిమిటి మొగము వంకఁ గన్నారఁ జూచి నది. మనసులోఁ జాల సంతోషమును బొందినది. భర్త ప్రపంచము వంకఁ జూడలేఁడు. అందువలన ఇఁకనుండి నేనును జూడను అని అనుకొనెను. ఆమె కన్నులకు గంతలు కట్టు కొనెను. నాఁడు మొదలు ఆమె ఎవ్వరి మొగమును జూడలేదు. మగనితో అత్తవారింటికిఁ బోయెను. ఆమెకు మామ లేఁడు. అత్త యున్నది. ఆమెకును తక్కుంగల పెద్దలకును నమస్కరించినది.

ధృతరాష్ట్రునకుఁ బాండురాజు అను తమ్ముఁడుండెను. ఆయనకుకూడ పెండ్లిచేసిరి అతనికి భార్యలు - ఇద్దఱు. మొదటియామె కుంతీదేవి రెండవయామె మాద్రి కొంత కాలమునకు గాంధారి గర్భవతి యయ్యెను కుంతియును గర్భవతి అయ్యెను కుంతికి ధర్మరాజు పుట్టెను గాంధారి ప్రసవము కాలేదు ఆమెకు మనసులో దుఃఖము కలిగెను. ధర్మరాజునకు రాజ్యమంతయు బోవునని తలంచినది పిమ్మట నామె పెద్ద మాంసగోళమును ప్రసవించెను దానిని నూరు ఖండములుగ జేసిరి ఒక్కరికిని బ్రాణములేదు అందఱును ఏడువసాగిరి ఇంతలో వ్యాసముని వచ్చెను

ఆముక్కలను వ్యాసుఁడు వేఱువేఱుగాఁ బెట్టించెను. వానిపయి మంత్రోదకమును జల్లెను ఒక్కొక్క శకలము ఒక్కొక్క బాలుఁడయ్యెను గాంధారికి నూఱుగురు కొడుకు లయిరి తరువాత నొక కూఁతురు పుట్టినది ఆమె కొడుకులలోఁ బెద్దవానికి దుర్యోధనుఁడని పేరుపెట్టిరి రెండవ వానికి దుశ్శాసనుఁడని పేరుపెట్టిరి నూఱుగురిలో వీరిద్దఱే ముఖ్యులు తక్కినవారు సామాన్యులు కూఁతురుపేరు దుస్సల.

తరువాతఁ గుంతికి భీముఁడును అర్జునుఁడును బుట్టిరి మాద్రికి నకులుఁడును సహదేవుఁడును బుట్టిరి ఇంతలో, బాండురాజు చనిపోయెను గాంధారికొడుకులు నూఱుగురు కుంతీదేవి పుత్రులగు పాండవులు అయిదుగురును ఒక్క

చోటనే యుండిరి ఒక్కచోటనే విద్యలు నేర్చుకొనుచుండిరి
ఆ నూటుగురకుఁ గౌరవులని పేరు ఈ అయిదుగురకుఁ
పాండవులని పేరు కౌరవులకంటెఁ బాండవులు బలవంతులు.
విద్యలలోఁ గూడఁ బాండవులే గొప్పవారగుచుండిరి.
పాండవులు అబద్ధములాడరు ధర్మము తప్పి నడువరు
పెద్దవాడగు ధర్మరాజు రాజగునేమోయని దుర్యో
ధనునకు సంశయము కలిగినది వారిని ఎట్లయినను రాజ్యము
నుండి వెడలఁగొట్టవలెనని తలఁచెను అతఁడు బలముచేతఁ
బాండవులను జయింపలేఁడు మాయోపాయములను బన్ను
చుండెను. దుర్యోధనుని గాంధారి ఎల్లప్పుడును బుద్ధులు
చెప్పుచుండెను అతఁడు వినలేదు తల్లికి కనఁబడుటయే
మానివేసెను అతఁడు పాండవులతో మాయజూదమాడెను
వారి రాజ్యమును హరించెను వారిని అడవులకుఁ బంపెను.
వారికిఁ జాలవిధములు వచ్చినవి పాండవులు ఓర్పుతో నీటికిఁ
గట్టుబడియుండిరి తుదకు పాండవులుయుద్ధముచేసి కౌరవుల
నందఱను జంపిరి రాజ్యమంతయు పాండవులకే చెందెను.
గాంధారికి ఒక్క కొడుకైనను మిగులలేదు మిగుల
శోకమును బొందెను కొంతకాలము ధర్మరాజు ఒద్దనే
యుండెను ధర్మరాజు గాంధారీ ధృతరాష్ట్రులను మిక్కిలి
గౌరవముతో జూచెను చివఱకు గాంధారియు భర్తయు
అడవులకుఁబోయి తపస్సుచేసిరి పిమ్మట స్వర్గమునకుఁబోయి
సుఖముల ననుభవించిరి


3. యశోద.

యశోద గొల్లకులములోఁ బుట్టినది ఈమె పెనిమిటి పేరు నందుఁడు యశోదకు దేవునియందుఁ జాలభక్తి ఆమె యెప్పుడును విష్ణుమూర్తిని ధ్యానము చేయుచుండును విష్ణు కథలను చదువుచుండును విష్ణుని బూజించుచుండును నందుఁడు కూడ విష్ణుభక్తుఁడు

యశోద గర్భవతి అయ్యెను ఆమెకు ఒక ఆడుపిల్ల పుట్టినది ప్రసవమైనప్పుడు ఆమెకు ఒడలు తెలియలేదు. ఆసమయమునందే దేవకీదేవికి విష్ణుమూర్తి కొడుకై పుట్టెను దేవకిభర్త వసుదేవుఁడు అతనిని ఆ కొడుకును దీసికొని వచ్చెను యశోద ప్రక్కలోఁ బరుండఁ బెట్టెను యశోదకుఁ బుట్టిన కూఁతురిని దీసికొనిపోయి దేవకి ప్రక్కలో బరుండఁ బెట్టెను


కూఁతురు పుట్టిన సంగతి యశోదకుఁ దెలియదు. వసుదేవుఁడు కొడుకును దెచ్చి పరుండఁబెట్టిన సంగతియుఁ దెలియదు అంతవరకు యశోద ప్రసవమైనట్లు యెవ్వరికిని దెలియనే తెలియదు అప్పుడు మేలుకొని చూచెను ప్రక్కలోఁ బిల్లవాఁడున్నాఁడు యశోదకుఁ గొడుకు పుట్టినాఁడని అందఱును చెప్పికొనసాగిరి సంతోషముతోఁ గృష్ణుఁడని పేరు పెట్టిరి.

యశోద ఆకుఱ్ఱవానిని అతి ప్రేమతోఁ బెంచుచుండెను అతనికి అయిదు ఏండ్ల యీడువచ్చినది అల్లరి పనులు ఎక్కువగాఁ జేయుచుండెను. అందఱి యిండ్లకుఁ బోయి వెన్న మీఁగడఁ దినుచుండెను ఇరుగు పొరుగు ఆఁడువారు వచ్చి మొఱలు పెట్టుకొనుచుండిరి యశోద వారిని బ్రతిమాలి పంపివేయుచుండెను



కృష్ణునితో ఆడుకొను పిల్లలు యశోద దగ్గఱకు వచ్చి నీకొడుకు మన్నుతినినాఁడని చెప్పిరి ఆమె కృష్ణుని చేతులు గట్టిగాఁ బట్టుకొనెను మన్ను ఏల తింటివని దండించెను అతఁడు తినలేదని చెప్పి ఇంకను చూడమని నోరు తెఱచి చూపించెను అతని నోటిలో ఎందరో జనులున్నట్టుకనఁబడెను పర్వతములు కనఁబడెను సముద్రములు కనఁబడెను ఏళ్లు కనఁబడెను యశోద ఇవియన్నియుఁ జూచినది ఆమెకు ఆశ్చర్యమైనది. భయమువేసినది దప్పున వానినోరు మూసెను

వీఁడు సామాన్యుఁడుకాఁడు విష్ణుమూర్తియే కృష్ణుఁడై పుట్టియున్నాఁడని అనుకొనెను. తన పూజలు ఫలించినవని



సంతసించెను లోలోపలఁ జాలమురియుచుండెను ఇఁక ఎప్పుడును వెన్నతినవద్దు అని చెప్పి విడిచి పెట్టెను అతఁడు పొంగత్తుకొని పోయెను

మరల అల్లరి పనులు చేయుచుండెను తోటివారిని కొట్టుచుండెను వాఁడు వచ్చి కొట్టినాఁడని యశోదతోఁ జెప్పుకొనిరి యశోద కృష్ణుని చేతులు త్రాటితోఁ గట్టెను. ఆత్రాటిని పెద్ద మానురోటికిఁ గట్టెను తాను విప్పినదాక కదలవద్దని చెప్పెను. ఆమె ఆవలకు వెళ్లిపోయెను కృష్ణుఁడా రోలును సులభముగా ఈడ్చుకొని పోయెను యశోద చూచి వెంటఁబడెను బాలుఁడు గబగబ పరుగెత్తెను అంత రోలు నెట్లు ఈడ్చుచున్నాఁడమ్మాయని జనులు గుంపులు



గూడిరి దృష్టి తగులునేమోయని యశోదకు సంశయము కలిగినది పట్టుకొనుటకుఁ దానుఁ గూడఁ బరుగెత్తెను

అచ్చట రెండు మద్దిచెట్లున్నవి అవి దగ్గఱ దగ్గఱగా మొలచినవి కృష్ణుఁడు ఆ చెట్లసందున దూరెను అవి పెద్ద


చెట్లు ఱోలు ఆ చెట్లకు పట్టుకొనెను ఇంక చిక్కినాడని యశోద సంతోషించుచుండెను ఇప్పుడు పట్టుకొని వచ్చునను కొనెను దగ్గఱగాఁ బరుగెత్తెను కృష్ణుఁడు బలవంతముగా త్రాటిని లాగెను రెండు చెట్లును క్రిందఁబడిపోయెను చెట్లు మరల కనఁబడలేదు ఇద్దరు గంధర్వులు నిలుచుండి యుండిరి. వారు యశోదకు మ్రొక్కిరి శ్రీకృష్ణునకు మ్రొక్కిరి

మీరెవ్వరని యశోద వారినడిగెను "మేము నల కూబర మణిగ్రీవులను గంధర్వులము శాపముచేత మేము చెట్లమైతిమి శ్రీకృష్ణుఁడు భగవంతుఁడు ఆయన పాదము మాకుఁ దలిగినది అందుచేత మాశాపము పోయినది. మారూపములు మాకు వచ్చినవి మేము పోవుచున్నాము" అని చెప్పి మాయమైపోయిరి యశోద ఏమియు మాటాడ లేకపోయెను ముక్కుమీఁద వ్రేలుపెట్టుకొని నిలుచుండెను. కృష్ణుఁడు పకపక నవ్వుచు నిలుచుండెను.

"నాయనా! దగ్గఱకు రమ్ము త్రాడువిప్పెదను" అని యశోద కృష్ణునిఁబిలిచెను "కొట్టుటకుఁ బిలుచుచున్నావు నేనురాను" అని అతఁడు చెప్పెను. "కొట్టను నిజమురమ్ము" అని బ్రతిమాలెను. కృష్ణుఁడు నిలువఁబడెను ఆమె వాని దగ్గఱకుఁ బోయెను కట్లువిప్పి బాలునిఁ జంకఁ బెట్టుకొని యింటికిఁ బోయెను.

కృష్ణుఁడు పుట్టినదినమునుండి యశోద పెంచెను. అతనికి ఆహారమిచ్చుట, నీళ్లుపోయుట, అతనిని నిద్రపుచ్చుట. అతఁడెచ్చటికిఁ బోయెనో యని వెదకుట, ఈ పనులతో కాలమంతయు సరిపోవుచుండెను

నందుఁడు మాత్రము పాలము పనులను జూచుకొనుచుండెను శ్రీకృష్ణునకు యుక్తవయస్సు వచ్చినది అతఁడు రాచకార్యములందు ప్రవేశించెను యశోదకు విరామముగా నుండెను అప్పటినుండియు ఆమె భగవంతుని ధ్యానించుకొనుచుండెను వ్రతములు సేయుచుండెను సంతర్పణలు చేయించుచుండెను భర్తకు ఉపచారములు చేయుచుండెను. పతినే దైవముగా నమ్మియుండెను



4. సావిత్రి.

మద్ర దేశమున అశ్వపతి అను రాజుండెను. అతఁడు గుణవంతుఁడు చాల ధనముగలవాఁడు. అతని భార్యపేరు మాళవి ఆమె చక్కనిది మగనిని భక్తితో సేవించుచుండెను వారికి పిల్లలు లేరు ఆకాలములో ఏది కావలసియున్నను దేవుని వేడుకొనెడివారు అశ్వపతి సావిత్రిని ఆరాధించెను. సావిత్రీదేవి అతనికి వరమిచ్చెను ఒక కూఁతురు పుట్టెను. కూఁతునకు సావిత్రి అని పేరుపెట్టిరి.

సావిత్రిని చాల ప్రేమతోఁ బెంచిరి. ఆమెకు పదునాలుగేండ్ల వయసువచ్చెను ఆమె శాస్త్రములన్నియును బాగుగా జదివినది సంగీతము చక్కఁగా పాడఁగలదు వీణవిద్యనేర్చుకొన్నది చిత్రపటములను వ్రాయగలదు. సావిత్రి దేవుని యందు భక్తిగలది దేవుని ప్రార్థింపకుండ ఆమె భుజింపకుండెను

ఆమె చెలికత్తెలతో కలసి వనమునకు పోవుచుండెను. అచ్చట నుంచి మంచి పూలనుగోసి తెచ్చుచుండును ఆ పూలతో సావిత్రిదేవిని పూజచేసెడిది ఒక రాజకుమారుఁడు ఆ వనమునకు వచ్చెను అతఁడు సావిత్రినిఁ జూచెను. సావిత్రియు ఆతనిని జూచినది సావిత్రియొద్దకు ఆతఁడువచ్చెను. అమ్మా ! మీరెవరు అని చెలికత్తెచేత అడిగించెను

నా పేరు సత్యవంతుడు నా తండ్రి సాళ్వదేశమునకు రాజు మా రాజ్యమును విరోధులు తీసికొనిరి మేము ఇప్పుడు అడవిలో ఉన్నాము దుంపలు తిని బ్రతుకు చున్నాము అని చెప్పెను అతడు చక్కనివాడు అతని అందమునకు సావిత్రి మెచ్చెను అతనినే పెండ్లి చేసికో దలంచెను ఆమె సిగ్గుచేత ఏమియు మాటలాడలేదు. సత్యవంతుడు పేదవాడు. ఆమెయందు మనసు తగిలెనడి. "సావిత్రి పేదవానిని వరించునా" అనుకొనెను అతడు వెళ్ళిపోయెను సావిత్రి చెలికత్తెలతో ఇంటికిఁబోయెను.

నాఁడు మొదలు అతని రూపమును సావిత్రి మనస్సులోఁ బెట్టుకొనెను అతఁడె తనకు భర్తయని నిశ్చయించుకొనెను. ఎవ్వరితోడను అనలేదు సావిత్రిని ఒకనాఁడు తండ్రి పిలిచెను. ఒడిలోఁ గూర్చుండఁబెట్టుకొని ముద్దులాడెను "కుమారీ! నీకు పెండ్లి చేయఁదలంచితిని నీవు చదువులన్నియుఁ జదివి యున్నావు ఎవరిని వరించెదవో తెలుపుము" అనెను సావిత్రి తన ఇష్టమును తెలుపవలెనని అనుకొనెను కాని సిగ్గు వేసినది ఇంతలో ఆమెతల్లి అచటికి వచ్చెను

సావిత్రి లేచి తల్లిదగ్గరకుఁ బోయెను ఆమెను కౌఁగి లించుకొనెను తండ్రి అన్న మాటలను ఆమెతోఁ జెప్పెను. నీవేమంటివి అని తల్లి అడిగెను "నాన్నగారితోఁ జెప్పుటకు సిగ్గు అయినది నేనేమియును జెప్పలేదు" అనెను తల్లి,

పోనిమ్ము నాతోఁ జెప్పుము అనెను. ఆమె వనములో జరిగిన సంగతి తల్లితోఁ జెప్పెను.

మాళవి రాజుకడకు వచ్చెను. కూఁతురు చెప్పిన మాటలను రాజుతోఁ జెప్పెను. ఇంతలో నారదుఁడు వచ్చెను. ఆయన మునీశ్వరుఁడు. అశ్వపతియు మాళవియు వానికి నమస్కరించిరి. నారదుని పీఠముమీఁదఁ గూర్చుండఁబెట్టిరి. రాజు మునితో ఇట్లుచెప్పెను. "మునీంద్రా! నా కూఁతురునకుఁ బెండ్లిచేయవలెను. ఆమె సత్యవంతుని వరించినది. అతఁ డెట్టివాఁడో తెలుపవలెను. మీ కెఱుఁగని వారెవ్వరునులేరు" అని కోరెను.

రాజా! అతని నేనెఱుఁగుదును. వాని పేరు చిత్రాశ్వుఁడు. అతఁడు కలలోఁ గూడ బొంకఁడు. అందుచేత సత్యవంతుఁడని పిలిచెదరు. అందమైనవాఁడు, మంచి వంశమునందుఁ బుట్టినవాఁడు, యౌవనుఁడు. అన్నివిధముల మంచి సంబంధమే. వానికి రాజ్యము లేదు. పెండ్లిఅయిన ఒకసంవత్సరమునకు వానికి మృత్యుగండమున్నది. అది తప్పిన మొదల చాల కాలము బ్రదుకగలఁడు అని నారదుఁడు చెప్పెను.

తండ్రి విచారపడుచుండెను. కూఁతురును పిలిచెను. అమ్మాయీ! ఈసంబంధము బాగుగాలేదు. నాకు సంశయముగానున్నదనెను. సావిత్రి తండ్రికి నమస్కరించి. "నాన్నగారూ! ఇటువినుఁడు, నేనుసత్యవంతుని వరించితిని. నాకతఁడే

భర్త మరొకరిని వరింపుమనుట అధర్మము మోసము ఆయువు తప్పులు లేకదు అట్టివాని ఉత్తము స్త్రీం చేయ దగినది కాదు కనుక సత్యవంతుని కిచ్చి పెండ్లి చేయుఁడని అని ఖండితముగాఁ చెప్పెను

అశ్వపతి మాఱు మాటాడలేదు సత్యవంతుని రావించెను అతనికిఁ గూతురినిచ్చి పెండ్లిచేసెను ఆమెను నగరితోఁ బంపివేసెను సావిత్రి నగలన్నియుఁ దీసివేసెను నారబట్టలు కట్టెను. సత్యవంతునితోఁ గూడి అడవికిఁ బోయెను అత్తమామలకు నమస్కరించెను వారు దీవించిరి ఆమె అత్తమామలకును మగనికిని సేవలు చేయుచుండెను సావిత్రిదేవిని భక్తితోఁ బూజించుచుండెను. సావిత్రి మాటయందు అందఱికును గౌరవము ఆమె అక్రమపు మాటలు పలుకదు.

ఆమె దినములను లెక్కపెట్టుచుండెను పెండ్లిఅయి సంవత్సరము కావచ్చినది ఇఁక నాలుగుదినములున్నది. ఆమెకు మనసులోఁ దిగులుగా నుండెను ఆమె అన్నముఁ దినుట మానివేసినది మంచినీళ్ళయినను త్రాగుటలేదు ఒక వ్రతము పట్టెను ఎడతెగకుండ సావిత్రీ పూజ చేయుచుండెను ఆమె నిష్ఠకు అత్తమామలు మెచ్చిరి మగఁడు సంతోషించుచుండెను నాలుగవ దినము వచ్చినది అదియే కడపటి దినము ఆమె మనసులో మృత్యుదేవత తాండవమాడుచుండెను

సత్యవంతుఁడు సమిధలు తెచ్చుటకు బయలుదే
అడవికిఁ బోవుచుండెను సావిత్రి కూడ భర్తతోడంబడి



అతని వెంట బయలుదేరెను ఇద్దరును అడవికిఁబోయిరి

సత్యవంతుఁడు కన్నులు తిరుగుచున్నవని చెప్పుచుఁ క్రిందఁ
బడెను సావిత్రి కూర్చుండి మగనితల ఒడిలోఁ బెట్టుకొనెను
ఇంతలో ఆమె కంటికి నల్లని విగ్రహమొకటి కనఁబడెను
భయంకరమూర్తి దున్నపోతు నెక్కి వచ్చెను అతఁడు
యమధర్మరాజని ఆమె గ్రహించెను మెల్లగా లేచి నమ
స్కరించి నిలువఁబడెను

సావిత్రి — దేవా! నీ వెవ్వఁడవు?

యముఁడు — నేను యమధర్మరాజను నీ పతిప్రాణములను
గొనిపోవుటకు వచ్చితిని, అని చెప్పుచు సత్యవంతుని
మెడకు పాశమును దగిల్చి ప్రాణములను దీసికొనెను.

సావిత్రి — నేనును నీవెంట వచ్చెదను 'నన్నువిడిచి మగనిఁ
గొనిపోయిన నూరకుందునా' యని యానాథ్వా
పెనిమిటి మృతికై బెరు మొకచో గుప్తపఱచి యముని
వెంబడించెను.

యముఁడు — కుమారీ! నీ ప్రార్థనలకు మెచ్చితిని, నీ మగని
ప్రాణములుగాక వేఱొక వరమును వేఁడుము

సావిత్రి — చిత్తము నా అత్తమామలకుఁ గన్నులను దయ
చేయుఁడు

యముఁడు, — సరే! అలాగే ఇచ్చితిని నేను పోవలయును.
నీ వింటికి పొమ్ము

సావిత్రి — దేవా! నీవు ధర్మమునకు అధిపతివి నీవెరే ధర్మరాజు నేను సహగమనము చేసియుండినను, మగని చెరవలసిన దాననే, నన్ను ఏల పోవ వేల వెనుకనుండి రానేల? ఇప్పుడు వచ్చుటయే నిజమగు సహగమనము కావున నన్ను వారింపకుము

యముడు — (తనలో) ఈమె మాటలకు ఉత్తరము చెప్పజాలకున్నాను (ప్రకాశముగా) అమ్మాయీ! నీపతి భర్తను బ్రతికించవలెనను దానిని తప్ప [illegible] వరములు దక్క వేఱొక వరము కోరుము

సావిత్రి — నా అత్తమామల రాజ్యమును వారికి తిరిగివచ్చునట్లనుగ్రహింపుము.

యముడు — ఇచ్చితిని, ఇంక పొమ్ము.

సావిత్రి — ఎక్కడకు బోయెదను? ఈ మహాపాతకమును నామెడకు గూడ తగిలింపుము నా పతిని విడచుట పాపము ఇంక నీవు నన్ను పొమ్మని చెప్పజాలవు

యముడు — అబలా! నీ నాల్గు వరములను ఇచ్చితిని పతి ప్రాణములు దక్క వే [illegible] వరము కోరుము

సావిత్రి — నా తండ్రికి నూరుగురు కొడుకులను ప్రసాదింపుము

యముడు — ఇచ్చితిని ఇక [illegible] పొమ్ము

సావిత్రి — ఏడు అడుగులు కూడనడచిన స్నేహము కాదురు నని స్నేహంబును నేను చాలదూరము మీతో వచ్చితిని నాకు చదువు కలిగినది కొంచెం చెప్పుచున్నాను వినుము మనుష్యులకు మరణముకంటె గొప్ప దండన లేదు ఎవరికి కోపమువచ్చినను చేసెడు గొప్ప శిక్ష ఇదియే నేను అందుకు సిద్ధమై వచ్చుచున్నాను ఇంక నన్నేల పొమ్మనెదరు ?

యముడు — సావిత్రీ! నామనసు కరిగినది నీయిచ్చవచ్చిన వరము వేడుము

సావిత్రి — మీరు సత్యవంతులు, నా పతిప్రాణమును దయ చేయుడు

యముడు — కుమారీ! ఇచ్చితిని నీవునీసంతోషసుఖములను పొందుము నీకు నూరుమంది బిడ్డలు పుట్టగలరు నీచరిత్రము భూమిమీద శాశ్వతముగా నుండును ఇంక పొమ్ము నేను పోవుచున్నాను

సావిత్రి పతిశరీరము కడకు వచ్చెను ఇరువురును ఇంటికిం బోయిరి సావిత్రి జరిగినదంతయు అత్తమామల కెఱింగించెను సావిత్రిని వారెంతయో ప్రశంసించిరి ఆమెయు నెప్పటి యట్లు మగనిని అత్తమామలను సేవించుచుండెను.

5. చంద్రమతి.

ఉశీనరుఁడను రాజుకలఁడు అతఁడు చేదిదేశమును బరిపాలించెను ఆయనకొక కూతురు గలదు ఆమెపేరు చంద్రమతి చంద్రమతి చిన్నతనమునుండియు అబద్ధమా యెఱుఁగదు తల్లిదండ్రులు ఆమెను గారాబముగాఁ బెంచిరి కష్టమనుమాటయే యెఱుఁగదు కూఁతురునకుఁ బెండ్లి యీఁడు వచ్చినది ఉశీనరుఁడు తగిన సంబంధము కొఱకు వెదకుచుండెను

అప్పుడు అయోధ్యకు రాజు త్రిశంకుఁడు ఆయనకు హరిశ్చంద్రుఁడను కుమారుఁడుండెను హరిశ్చంద్రుఁడు అబద్ధమాడనివాఁడు అధర్మకార్యములఁ జేయఁడు చాల బలము కలవాఁడు అతనికిఁ బదునెనిమిది సంవత్సరములు వయస్సు వచ్చెను రాజ్యమును అతనికి ఇచ్చి త్రిశంకుఁడు తపస్సునకుఁ బోయెను

ఉశీనరుఁడు చంద్రమతిని హరిశ్చంద్రున కిచ్చెను ఆ యిద్దఱును అనుకూలముగఁ గాపురము చేయుచుండిరి వారికొక కుమారుఁడు పుట్టెను ఆ బాలునకు లోహితాస్యుఁడని పేరుపెట్టెను హరిశ్చంద్రుఁడు న్యాయముగ రాజ్యము నేలుచుండెను చంద్రమతి ఆయనకు సహాయముగ నుండెను

ఆ దినములలో దేవలోకమున ముఖ్య సభ జరిగినది. అచ్చట 'నిజము తప్పనివాఁడెవఁడని కలఁడా' అని ప్రశ్న కలిగెను. హరిశ్చంద్రుఁడున్నాఁడని వసిష్ఠముని చెప్పెను. అది నిజము కాదని విశ్వామిత్రుఁడనెను. మునులిద్దఱకును పంతము వచ్చెను. విశ్వామిత్రుఁడు హరిశ్చంద్రునిచేత అబద్ధమాడింతుననియు, లేకున్న తన తపస్సులో సగము వసిష్ఠునకు ధారపోతుననియు శపథము పట్టెను.

విశ్వామిత్రుఁడు హరిశ్చంద్రుని యొద్దకు వచ్చెను. "నేను యాగము చేసెదను. దానికి ఏనుఁగు ఎత్తు ధనపురాసి కావలెను. ఆ ధనమును నీవు నాకు ఇమ్ము" అని హరిశ్చంద్రుని అడిగెను. అతఁడు ఇచ్చెదనని వాగ్దత్తి మొనర్చెను. 'కావలసినప్పుడు తీసికొని పోయెదను' అని విశ్వామిత్రుఁడు చెప్పి వెడలిపోయెను.

తరువాత మాయలు పన్ని హరిశ్చంద్రుని రాజ్యమును విశ్వామిత్రుఁడు హరించెను. హరిశ్చంద్రుఁడు, చంద్రమతి, లోహితాస్యుఁడు, అడవులకుఁ బోవలసి వచ్చెను. వారు అయోధ్యను విడిచి పోవుచుండిరి. అప్పుడు యాగపు ధనమును ఇమ్మని ముని అడిగెను. 'నెలదినములు గడువిమ్ము డబ్బును ఇచ్చెదను' అని రాజు కోరెను. ముని గడువిచ్చి తీర్చుమనెను. తన శిష్యుని వారివెంటఁ బంపెను. అతని పేరు నక్షత్రకుఁడు

అడవిలో ముండ్లు, సన్నరాళ్లు ఉండెను దారి సరిగా లేదు నడుచుట కష్టముగా నుండెను కుమారుని చంద్రమతి ఎత్తుకొనెను నక్షత్రకుడు నడువలేనని కూలబడెను వానిని రాజు ఎత్తుకొనెను అడవులలో జాలకష్టములు పడిరి భార్య పసివాణ్ణి చూచి హరిశ్చంద్రుడు దుఃఖించెను చంద్రమతి కష్టపడనట్లు నటించుచుండెను. రాజునకు ధైర్యపు మాటలను చెప్పుచుండెను

మెల్లగా నాడు కాశీపట్టణము చేరిరి ధనమువిచ్చు గడువు దగ్గఱకు వచ్చెను నక్షత్రకుడు తొందర చేసెను. భార్య వేడికోలుపై విధిలేక చంద్రమతిని అమ్మివేసి ముని ఋణము తెచ్చెను "ఇచ్చినధనము బత్తెముక్రింద సరిపోయి నది ఇంకను అసలు అప్పుతీర్చవలెను అని నక్షత్రకుడనెను. రాజు తానుగూడ నొక మాలవానికి అమ్ముడుపోయెను. భార్యను కొన్నవాడు కాలకౌశికుడు రాజును కొన్నవాడు కాటికాపరి ఎట్టులో మునియొక్క ఋణము తీర్చెను

కాలకౌశికునకు ఒక భార్యకలదు ఆమెపేరు కలహకంఠి ఆమె చంద్రమతిని చాల సాధించుచుండెను. చీపురు దెబ్బలు కొట్టుచుండెను లోహితాస్యుని గొట్టుచుండెను. ఒకనాడు లోహితాస్యుని అడవికి ఆకులు తెమ్మని పంపెను అచ్చటనతనిని పాముకఱచి మృతుడయ్యెను. చంద్రమతికి వార్త తెలిసినది చాల దుఃఖించి బాలుని

కగ్నిసంస్కారముచేసి వచ్చెదనని కలహకంఠుని అడిగెను. పనియంతయు ముగించి పిమ్మట తన కొడుకు సంగతి జ్ఞప్తి చేసెను. ఆమె అట్లంతయుచేసి తరువాత అడవికి వెళ్ళెను. శవమును ఎత్తికొని కాటికిబోయెను. చితిపెట్టెను. పన్ను ఇయ్యవలసి యుండెను. డబ్బులేదు. అప్పుడు కాటికాపరి హరిశ్చంద్రుడు మాలవేషముతో ఉండెను. అతడువచ్చి శవమును దీసి అవతలబెట్టి పన్ను ఇచ్చినగాని తగులబెట్ట నియ్యననెను.

చంద్రమతికి ఇంకలేనిదుఃఖమువచ్చినది. అప్పుడెవరు పిమ్మట భార్యాభర్తలొకరినొకరు గుర్తించిరి. ఇద్దరును కలసి చాల విచారించిరి. పన్ను పుచ్చుకొనక బాలునకు దహనసంస్కారము చేయనిచ్చుట ధర్మముకాదనియు, కలహకంఠునడిగి తెమ్మనియు భార్యను పంపివేసెను. అడిగి తెచ్చెదనని పోయెను. దారిలో రాజభటులుపట్టుకొనిరి. ఆమెపైని దొంగతనమును మోపిరి. రాజు కోపగించి ఆమెకు మరణ శిక్ష వేసెను. చంద్రమతిని రాజభటులు తలారియొద్దకు దీసికొనిపోయిరి. ఆమె కంఠమును నరుకుమని తలారి హరిశ్చంద్రునితో చెప్పెను. హరిశ్చంద్రుడు చాల దుఃఖించెను.

కొడుకు చచ్చెను. భార్యను చంపవలసి వచ్చెను. ఇంతకంటె దుఃఖ మేముండును? హరిశ్చంద్రుడు కత్తి నెత్తెను. చంద్రమతి కంఠముమీద గొబ్బ వేసెను. కొంచె

మైనను తెగలేదు. మరలవేసెను. తెగలేదు. అతనికి రోషము వచ్చెను. "నేనే సత్యము తప్పనివాడనగుదునేని ఈసారి తెగుగాక" అని కత్తినెత్తెను. ఆకత్తిని విశ్వామిత్రుడు వెనకనుండి పట్టుకొని ఆపెను. హరిశ్చంద్రునకు కోపము వచ్చినది. విశ్వామిత్రుని అవలకు ద్రోసివేసి మరల కత్తినెత్తెను.

ఇంతలో పార్వతీ పరమేశ్వరులు ప్రత్యక్షమైరి. ఇది అంతయును విశ్వామిత్రుని మాయ అని వారు చెప్పిరి. లోహితాస్యుని బ్రతికించిరి. చంద్రమతి ఓర్పునకును, జాతి వ్రత్యమునకును మెచ్చుకొనిరి. హరిశ్చంద్రుని సత్యవ్రతమును పొగడిరి

విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని కౌగిలించుకొనెను "రాజా! నీ సత్యమును పరీక్షించితిని నేనే పందెమున ఓడితిని నా తపస్సు నీకు ధారవోయు చున్నాను' అని ఇచ్చివేసెను పార్వతీ పరమేశ్వరులు వారిని దీవించిరి విశ్వామిత్రుడు రాజ్యమును ఇచ్చివేసెను చంద్రమతి పతికి నమస్కరించి సుతుని ఎత్తుకొని ముద్దాడి, రాజుతో అయోధ్యకు పోయెను

6. అరుంధతి.

మతంగుఁడు ఒక మహాముని ఆయన పంచముఁడని ప్రసిద్ధిగఁ జెప్పుదురు అరుంధతి ఆయన కుమారి. ఆమె మిగుల అందగత్తె, బాగుగా చదువుకొన్నది, చాలశాంతము గలది తండ్రిగారికి భక్తితో సేవలు చేయుచుండెను ఎక్కువ వయసు వచ్చువఱకు ఆమెకుఁ బెండ్లి కాలేదు

చిన్నతనములోనే ఆమెకు తపస్సు చేయుట అలవాటయినది ఇంతనిష్ఠతో నుండు అరుంధతిని పెండ్లి చేసికొనుటకు అందఱకు భయముగానుండెను తనను వరించినవాఁడు నపుంసకుఁ డగునట్లుగా వరమును బొందెను అందుచేత నామెకుఁ బెండ్లి సంబంధమే రాలేదు

ఋషులలో వసిష్ఠుఁడు చాలగొప్పవాఁడు ఈయన బ్రహ్మదేవుని కుమారుఁడు ఈయన సూర్యవంశపు రాజులకు గురువు వసిష్ఠుఁడు తీర్థయాత్రలు సేవించుటకు బయలు దేరెను పుణ్యస్థలములన్నియుఁ జూచెను నదులన్నిటిలోను స్నానముచేసెను అన్ని దేవళములలోను బూజలు చేసెను. అతఁడు మతంగుని ఆశ్రమము ప్రక్కగాఁ బోవుచుండెను.

అరుంధతి వసిష్ఠుని జూచెను ఆయన అందముగల వాఁడుగా ఆమె కంటికిఁ గనబడెను ఆయనను పెండ్లాడవలె

నని తలంచెను వశిష్ఠుని దీసికొనిరమ్మని తండ్రితో చెప్పెను. ఈమెకు కన్నెచెఱ విడిపించుట మంచిదని తండ్రినిశ్చయించు కొనెను. ఆమె కోరినవారికే యిచ్చుట క్షేమమని తలంచెను

వశిష్ఠు కొంతదూరము దాటి పోయెను 'అమ్మాయీ, అరుంధతీ! నీవే పరుగెత్తుకొని పోయి మునిని దీసికొని రమ్ము' అని తండ్రి ఆజ్ఞాపించెను ఆమె చివ్వున బరుగెత్తుకొని పోయెను మునినిగలిసికొనెను అతనిపాదములకు మ్రొక్కెను "అబలా! త్వరలో పెండ్లికూతురవగుదువుగాక! లెమ్ము, ఏమిపనిమీఁద వచ్చితివో చెప్పుము అనెను ఆమె నిలుచుండెను స్వామీ! నేను మాతంగముని కూతురను, నాపేరు అరుంధతి ఇదియే మాతండ్రిగారి ఆశ్రమము మీరు రావలె నని కోరుచున్నాను" అనెను

'సెబాసు! ఇది మాతంగముని ఆశ్రమమా! పొరపా టున మిగిలివచ్చితిని, రమ్ము పోదము' అని వెనుకకు మరలి వచ్చెను మాతంగుఁడు లేచి మునికి నమస్కరించెను అయ్యా! మీరువచ్చుటచేత నాయిల్లు పవిత్రమైనది నాజన్మము పావనమైనది ఈ దినమున నాయింటనే ఉండవలెను మాతో భోజనము చేయవలెను అని కోరెను. వసిష్ఠుఁడొప్పుకొనెను

మునులిద్దఱును గలిసి స్నానమునకుఁ బోయిరి. అను ష్ఠానములను దీర్చుకొనుచుండిరి అరుంధతి ఇంతలో వంటలను బూర్తిచేసెను మునులు వచ్చిరి ఇష్ట పదార్థములను దిని

తృప్తిచెందిరి చెల్లెలిని గూర్చియుండిరి ఆ సమ
యములో అరుంధతి వచ్చెను మతంగుడు కన్యను వసిష్ఠు
నకు సమర్పించెను “ఈమె నీకు భార్యగా నుండగలదు.
ఆమెయే స్వయముగా మిమ్ము వరించినది మీరు తప్పక
అంగీకరించవలెను” అని వేడికొనెను

వసిష్ఠు మనసులోఁ జాల సంతోషించెను ఆమె
పాణిగ్రహణముచేసెను అరుంధతి మెడలో మంగళసూత్ర
మునుగట్టెను క్రొత్త దంపతులు ఒకరినొకరు ప్రేమించిరి.
మతంగునియొద్ద సెలవు పుచ్చుకొనిరి. ఇద్దఱును దమ
ఆశ్రమమునకు వచ్చిరి సంసారమును చేయుచుండిరి

అరుంధతి పతి కనుసన్నల మెలగుచుండెను. అతనికి
మెప్పు కలుగునట్లు ఉపచారములు చేయుచుండెను. ప్రతి
దినమును పతికంటె ముందుగా లేచును స్నానముచేసి మడి
కట్టుకొనును పూజలకుఁ గావలసిన పువ్వులు, పత్రి, గంధము,
అక్షతలుసిద్ధముచేయును పతికి మడుగుపంచెను ఆరవేయును.
పీఠమును అమర్చును. కలశముతో ఉదకమును బెట్టును.
ఆయన జపము పూర్తియగునరికి వంటకము చేయును.
ఆయన లేచునరికి వడ్డించును ఆయన తినిన వెనుక తాను
దినును. లేచి పతికి పదములొత్తును. ఆయన బయటకుఁబోయి
నపుడు ఆశ్రమములోని చెట్లకునీళ్ళుపోయును. దోహదములు
చేయును. ఇట్లు జాగ్రతతో జరుపుకొనుచుండెను.

వసిష్ఠునకు ఆమెపై చాల దయవచ్చెను ప్రేమ హెచ్చెను. స్నేహము అతిశయించెను అనురాగముతోఁ గాలముపుచ్చుచుండిరి ఇట్లు చిరకాలము జరిగెను. వారికి నూఱుగురు పుత్రులు పుట్టిరి విశ్వామిత్రునకును వసిష్ఠునకును వైరము విశ్వామిత్రుఁడు ముక్కోపి అతఁడు ఈ నూఱుగురు కొమరులను జంపించెను వసిష్ఠుఁడు పుత్రశోకము పట్టఁజాలక చావవలెనని యత్నించెను కొండలమీఁదికెక్కి క్రిందికి పడెను. ఏమిచేసినను చావు రాలేదు

అరుంధతి మనస్సుమాత్రము నిశ్చలముగ నుండెను. ఆమెయే పతిని ఓదార్చెను. వైరాగ్యమును జ్ఞప్తికిఁదెచ్చెను. దుఃఖమునుండి మరల్చెను. ఎప్పటియట్ల కాలము గడుపు చుండిరి వారికిఁ బ్రపంచ సుఖములతోఁ బనిలేకుండెను. ముక్తిమార్గమునకుఁ బాటుపడుచుండిరి.

---

7. కౌసల్య.

భరత వర్షమునఁ గోసలము అను దేశము కలదు. ఆ దేశపు రాజునకుఁ గౌసల్య అను కూఁతురుండెను ఆమె చాల శాంతము కలది సుందరమైనది. ఆమె చెలికత్తెలతోఁ గూడి ఆటలాడుచుండును బొమ్మల పెండ్లిండ్లు చేయు చుండును. ఉద్యాన వనములలో అనేక రకముల పూలచెట్లను

చేయించి వానిని శ్రద్ధతోఁ బెంచుచుండెడిది. ప్రతిదినమును తోటలోఁ బూలు కోయుచుండును. ఆపూలతో దేవునిఁ బూజించు చుండును. గురువుల యొద్ద చదువు నేర్చుకొను చుండును. గురువు చెప్పిన నీతుల ప్రకారము నడుచుకొను చుండును. ఆమెకు పెండ్లివయసు వచ్చినది

సంబంధము కొఱకు ఆమె తండ్రి చాల విచారించెను. అజమహారాజునకు దశరథుఁడను కుమారుఁడుండెను. అతఁడు చాల బుద్ధిమంతుఁడు. గొప్ప పరాక్రమము గలవాఁడు విలు విద్యలో నిపుణుఁడు అయోధ్యకు ప్రభువు సూర్యవంశపు రాజు. అన్నివిధముల యోగ్యుఁడు ఈ కౌసల్యను దశరథున కిచ్చి పెండ్లిచేసిరి కౌసల్య పట్టపుదేవి అయ్యెను

ఎంతకాలము చూచినను ఆమెకు సంతానము కలుగ లేదు. అతఁడు మఱియిద్దఱు కన్యలను పెండ్లాడెను వారు సుమిత్రయు, కైకయు వారికిని బిడ్డలు పుట్టలేదు దశరథు నకు బిడ్డలులేరను చింత ఎక్కువయినది అనేక వ్రతములు చేసెను. అనేక దానములు చేసెను చాల మ్రొక్కులు మ్రొక్కెను భార్యలచేత ప్రదక్షిణములు చేయించెను. ఏమి చేసినను సంతానము కలుగలేదు.

కులగురువగు వసిష్ఠుని బిలిచెను ఇంకఁ జాల మంది మునులను బిలిపించి సభగావించెను. జ్యోతిష్కులు వచ్చిరి. నీకు సంతానయోగమున్నదని చెప్పిరి. మునులు పుత్రకామేష్టి

యాగమును జేయుమనిరి దశరథుఁడు యాగమునకుఁ దలపెట్టెను మంత్రులు వస్తుసంభారములను దెప్పించిరి పురోహితులు యాగశాలను గట్టించిరి దశరథుఁడు యజ్ఞమును పూర్తిచేసెను యజ్ఞపురుషుఁడు కొంతపాయసము నిచ్చెను.

దశరథుఁడా పాయసమును పుచ్చుకొని సగము కౌసల్యకిచ్చెను. మిగిలిన దానిలో సగము సుమిత్రకిచ్చెను తక్కిన దానిలో సగము కైకకిచ్చెను మిగిలియున్నది మరల సుమిత్రకిచ్చెను ముగ్గురు భార్యలును గర్భవతులయిరి. కౌసల్య శ్రీరాముని గనెను. కైక భరతునిఁ గనెను సుమిత్ర లక్ష్మణశత్రుఘ్నులను గనెను.

శ్రీరాముఁడు నీలివర్ణము గలవాఁడు. సొగసయిన బాలుఁడు. ముద్దులుగారుచుండు మొగముగలవాఁడు ఆ బాలుని ఒక్కనిముసమైన విడువకుండఁ దల్లి పెంచుకొనుచుండెను ఆబాలునిఁజూచుటకుఁ జాలమంది ముత్తైదువలు వచ్చుచుండిరి పెద్దలు వచ్చుచుండిరి మునులు వచ్చుచుండిరి. అందఱును వచ్చి ముద్దాడి పోవుచుండిరి సాయంకాలము కాఁగానే తల్లి దివ్వెదృష్టితీసివేసి గడపలముందఱఁ బెట్టుచుండెను

ఒకనాఁడు రాముఁడు పోరుపట్టి యేడువసాఁగెను. ఎంత ఓదార్చినను ఊరకొనలేదు భూతవైద్యులను రాజవైద్యులను బిలిచిరి. వారేమి చేసినను ఊరకొనలేదు. ఆకసమువంక చేతులుచాచి యేడ్చుచుండెను చివరకు మంత్రి

వచ్చి మారాడెను. అతఁడు చందమామ కావలెనని ఏడ్చుచున్నా డని గ్రహించెను. ఒక అద్దమును తెప్పించి అద్దములోఁ జంద్రుని ప్రతిబింబమును బాలునకుఁ జూపెను. బాలుఁడు యద్దమును చేతఁబట్టుకొని ఆ చందమామను చూచుకొనుచుండెను.



కౌసల్య కొమరుని పట్టుదలకు సంతోషించెను. కోరిన వస్తువు నందుఁగల దీక్షకు ఆశ్చర్యమొందెను.

తరువాత శ్రీరాముని విశ్వామిత్రుఁడు యాగరక్షణము నకుఁ దీసికొనిపోయెను. లక్ష్మణుఁడు కూడ నతనితో వెళ్ళెను. కొంతకాలమునకు శ్రీరామునికి పెండ్లి అయ్యెను. కౌసల్య కోడలు సీత ఆమె కోరుకున్న కోడలిని కన్నులలోఁ బెట్టుకొని పెంచుచుండెను. సీత ఎల్లప్పుడు అత్తయగు కౌసల్యను సేవ చేయుచుండెను.

ఇట్లుండఁగా శ్రీరామునకు పట్టాభిషేకమని దశరథుఁడు ప్రకటించెను. ఊరంతయు అలంకారము చేయఁబడెను. ఈసంగతి మందర అను దాసిచూచెను కైకకు తంపులు పెట్టెను. ఆమె పట్టాభిషేకమునకు విఘ్నము చేయనెంచెను. శ్రీరాముఁడు తల్లిదగ్గఱకు వచ్చెను. ఆమెకు నమస్కారము చేసెను. నాయనా! పట్టాభిషేకమా నీకు! చాల సంతోషమైనది. ప్రజలను న్యాయదృష్టితో నేలుము. ప్రజలు ఏపాపము చేసినను రాజునకుఁ జుట్టుకొనును. ధర్మము కొఱకు రాజు వేయి కన్నుల కనిపెట్టవలెను. నీవు సుఖముగ నుండుటయే మాకు సుఖము. నీవు కీర్తిని సంపాదించుకొనుటయే మాకు కీర్తి. అన్ని విధముల నీవే నాకాధారము అని, దీవించి పంపెను.

కైక భరతునకు రాజ్యమిమ్మని దశరథుని కోరెను. రాముని అడవికిఁ బంపుమనెను. దశరథుఁడు ఆజ్ఞ చేయక తప్పినదికాదు. కొంతసేపటికి శ్రీరాముఁడు సీత లక్ష్మణుఁడు అడవులకుఁ బోవుచున్నారని కౌసల్యకుఁ దెలిసెను. ఆమె చాల దుఃఖము నొందెను. వసిష్ఠుఁడు వచ్చి రాముని అవతారమును గూర్చి కౌసల్యకు బోధించెను. ఆమె దుఃఖము కొంత శాంతించినది. ఆమె శ్రీరామునిఁ బిలిచెను. అతనికి దేవతల రక్ష గట్టిపంపెను. శ్రీరాముఁడు అడవికిఁ బోయెను.

దశరథుఁడు రాముని విడిచిన దుఃఖముచే మరణించెను. కౌసల్య అతనితో సహగమనము చేసెను.

ముద్ర అను కూఁతురున్నది ఆమె బుద్ధి మంతురాలు అని విన్నాను ఆమెను నాకిచ్చి పెండ్లిచేయవలెనని చెప్పెను

ఆ మాటలు వినఁగానే రాజునకు ఒడలు భగ్గున మండినది కోపమును దిగమ్రింగెను మునికి సమాధానము చెప్పకుండ లోనికిఁబోయెను తన ముద్దుల కూతును బిలిచెను. ఆమెను ఒడిలోఁ గూర్చుండఁ బెట్టుకొనెను ముని చెప్పిన మాటలన్నియు ఆమెతో చెప్పెను "కుమారీ! చూచితివా! ఈ బడుగుముని వీనికి అనువదవయేటఁ బెండ్లి కావలయునట అందున నీవే కావలయునఁట తెల్ల గడ్డము, జడలు, సొరకాయ చెంబు, దుంపలతిండి, అడవి నివాసము, ముక్కు మూసికొను వృత్తి, బాపనకులము ఛీ! వీనికి నిన్నిమ్మనుటకు నోరెట్లు వచ్చెనో యని తోఁచినది. కోపము వచ్చినది వాని మొగము చూచుటకు ఇష్టములేకపోయినది ఏమియును అనలేదు కాని చివాలున లేచివచ్చినాడను" అని రాజు కూతురితోఁ జెప్పెను

'నాన్నగారూ ఎంతతప్పుపని చేసితిరి! ఆముని సంగతి మీకు తెలియదు కాఁబోలును అతనిచరిత్రను నేను బాగుగాఁ జదివితిని అతఁడు చాల గొప్పవాఁడు మునులలో అంతటివాఁడులేఁడు అతఁడు కోపదృష్టితో కన్న చెండిగిన లోకమంతయు బూడిద కాఁగలదు ఇంద్రద్యుమ్నుని ఏనుఁ గయిపుట్టునట్లు శాపమిచ్చెను సముద్రములోని నీరంతయు

బుసకొట్టుచు సూర్యునికై మిన్నంగెను వింధ్య పర్వతమును
వంచి దాని పొగరణచెను. వాతాపి అను రాక్షసుని
మ్రింగి జీర్ణము చేసికొనెను అతఁడలిగిన మన మందరమును
మాడిపోవుదుము నీయంతట నీవే భిక్షయియ్యవలసినదా? ఆ
మహాముని యొకఁడు అడిగినను కూడ నీవు సంశయించు చున్నావు.
తండ్రీ! నామాటవినుము పోయి నన్ను ఇచ్చెదనని
చెప్పుము అతనికి నాకు చాల ఇష్టము ఆమునినే వరించితిని.
ఆలస్యము చేయక పొమ్ము" అని బోధించి లోపాముద్ర
తండ్రినిఁ బంపెను

రాజు సభలోనికివచ్చెను. మునినిసమీపించి మ్రొక్కెను.
ఆలస్యమునకు క్షమింపుమనెను లోపాముద్రను మీకు
భార్యగా నిచ్చితిననెను సుకుమారిని యెట్లు కాపాడుకొనెదవో
నీదే భారమనెను అంతలో ముని లేచి నిన్ను నీకూఁతురే కాపాడి
నది నన్నును ఆమెయే కాపాడఁ గలదు విచారపడకుము.
రాజా! పోయివచ్చెదను నాభార్యను బంపుము అనెను.

లోపాముద్రి నగలను దీసివేసెను బంగరు పట్టులను
విడిచివేసెను నారచీరఁ గట్టుకొనెను కుంకుమతోఁ గళ్యా
ణపు బొట్టు పెట్టుకొనెను రాగిచెంబును దీసికొనెను వచ్చి
అగస్త్యుని ప్రక్కను నిలువఁబడెను మునికిఁ జాల సంతో
షము కలిగినది ఆమెకరమును గ్రహించెను రాజును ఆశీర్వ
దించెను. భార్యతో వెడలిపోయెను ఆదంపతులు చాల

కాలము కాశీపట్టణములో నుండిరి. పిమ్మట కాలినడకను దక్షిణ సముద్రపు ఒడ్డునకుఁ జేరిరి. లోపాముద్రకు ఒకకొడుకు పుట్టెను. వానికి దృఢస్యుఁడనిఁ పేరు పెట్టిరి.

లోపాముద్ర చాల మహిమగలది. ఒకనాఁడు భర్త భార్యను బిలిచెను "నేను త్రాఁగినన్ని పాలను నీవు తెచ్చిపెట్టఁ గలవా?" అని అడిగెను. ఆమెపతిపాదములను ధ్యానించెను. ఒక చిన్న చెంబులోఁ గొంచెము పాలుపోసి యిచ్చెను. అతఁడు ఎన్నిసారులు త్రాగినను ఆపాలు తఱుగలేదు. మొదట పోసినన్ని ఆ చెంబులో నిలుచుచునే యుండెను. ఆమె మహాత్వమునకు ముని చాలమెచ్చుకొనెను. పతివ్రతలు చేయలేని పనులు లేవని అతఁడు చెప్పెను

విపులుఁడను మునియు, విపులాంగియను మునిభార్యయు అగస్త్యుని ఆశ్రమమునకు వచ్చిరి. లోపాముద్ర వారినిఁ దన యింట మూఁడుదినము లుంచుకొనెను. వారికి సంతుష్టిగా భోజనములు పెట్టెను. విపులాంగికి ఆశ్రమవిశేషములను జూపించెను ఆమె చాల సంతోషించినది. మూఁడవదినమున విపులాంగియు, లోపాముద్రయుఁ బూబతోఁటలోఁ గూర్చుం డిరి విపులాంగి ఆమెవంక ఎగాదిగా చూచెను. లోపాముద్ర నవ్వుచు ఊరకుండెను

విపులాంగి మఱల చూచెను. "ఏమి చూచుచున్నా వని" లోపాముద్ర అడిగెను. "అమ్మా ఏమియులేదు. నీవు

రాజుకూఁతురకు నగలు లేవేమని చూచుచున్నా"ననెను. "లేకేమి? నాభర్తయే యిచ్చినారు అవిగో! ఆ చెట్టునకుఁ దగిలించి యున్నవి. నీకెన్ని కావలయునో తీసికొనుము" అనెను ఆమె చెట్టువంక చూచెను. అన్నియు నగలే. ఇది ఆమె మహాత్త్వమని తెలిసికొనెను పిమ్మట ఆ దంపతులు వెడలిపోయిరి

9. అనసూయ.

కర్దముఁడను మునికి అనసూయ అను కూఁతురుండెను. అతఁడామెను అత్రిమహామునికిచ్చి పెండ్లిచేసెను. అత్రిమహాముని చాలఁ గొప్పవాఁడు. ఆయన భార్యయగు అనసూయ మహాపతివ్రత ఆమెకు ఎప్పుడును మగని స్మరించుటయే ముఖ్యమగుపని ఆమెకు ఎవ్వరియందును అసూయలేదు. అందువలన ఆమెకు అనసూయ అను పేరుపెట్టిరి.

ఒకనాఁడు నారదముని కొన్ని ఇనుపసెనగలను దెచ్చి పార్వతియొద్దకుఁబోయి ఆసెనగలను మెత్తఁగా గుగ్గిళ్ళుచేసి పెట్టుమని అడిగెను. ఆమె నవ్వి తనవల్ల కాదనెను. లక్ష్మియును, సరస్వతియును అట్లే చెప్పిరి. చివఱకు అనసూయ దగ్గఱకువచ్చి వేఁడికొనెను ఆమె ఆసెనగలను మెత్తగావండి యిచ్చెను. అవి ఒడిలోఁ బోసికొనిపోయెను. అనసూయ

మహాత్మ్యము లోకమంతటను వెల్లడించెను. పార్వతి, లక్ష్మి, సరస్వతులకు అసూయకలిగెను

వారు తమభర్తలగు ఈశ్వర, నారాయణ, బ్రహ్మలతో మొఱబెట్టుకొనిరి అనసూయను వంచింపుడనికోరిరి బ్రహ్మ విష్ణు మహేశ్వరులు వాహనములనెక్కి బయలుదేరిరి కొంత దూరము వచ్చుసరికి వాహనములు కదలలేక పోయెను. ఎందుచేతనని వారు వాహనములనడిగిరి "ఇది యొక మహాపతివ్రతయున్న ఆశ్రమము. మంటలు బ్రహ్మలోకము వఱకు వ్యాపించియున్నవి అందువలన ముందునకుఁబోఁజాలకున్నాము" అని గరుత్మంతుఁడు చెప్పెను

వారు ముగ్గురును వాహనములు దిగిరి కాలినడకను. ఆశ్రమమునకు వచ్చిరి అచ్చట అత్రిమహాముని కనఁబడెను అతఁడు త్రిమూర్తులకు నమస్కరించెను. వారినిఁబూజించెను. అతనిసేవకుఁద్రిమూర్తులు తృప్తిఁబొందిరి. ముని వారిని భోజనమునకు నిలిపెను నీభార్య చీరవిడచి వడ్డించునెడల భుజించెదమనిరి ముని అందులకు ఒప్పుకొని, ఆసంగతి భార్యకుఁజెప్పెను

ఆమె చాల పదార్థములను రుచికరముగా వండెను. పిండివంటలతో సిద్ధముచేసెను త్రిమూర్తులు భోజనమునకు వచ్చిరి వారు వసనములతో వడ్డింపవలెనని ఆమెతోఁజెప్పిరి. పన్నవందించుటకుఁజెప్పుచున్న యెడల మీరు పశిశువులగుదురు

గాక యని పలికెన వస్త్రము నూడఁదీసెను ఆమువ్వురును పసిబాలురైరి. కెవ్వు కెవ్వు మని ఏడువసాఁగిరి వారికి అన్నము తినిపించి తొట్టెలోఁ బరుండఁబెట్టెను

పార్వతీలక్ష్మి సరస్వతు లెంతకాలము చూచినను తమ పతులు ఇండ్లకు రాలేదు అందువలనఁ వారు ముగ్గురు బయలుదేఱి అనసూయకడకు బోయి ఆమెను జూచి. "అమ్మా! మాభర్తలు సంచారమునకు బయలుదేఱిరి. వారెచ్చటనున్నదియు మాకుఁ దెలియలేదు నీకుఁ దెలిసి యున్నయెడల చెప్పుము' అని వేఁడుకొనిరి.

మీపతులు వచ్చినారు నన్ను వంచింపఁ దలఁచినారు. వారిని నేను శిశువులనుగాఁ జేసి వైచితిని. ఆమొదటి తొట్టెలో శంకరుఁడున్నాఁడు. రెండవతొట్టెలో నారాయణుఁడున్నాఁడు. మూఁడవ తొట్టెలో బ్రహ్మయున్నాడు మీరు తీసికొనిపొండు అని అనసూయ వారితోఁ జెప్పెను.

ఆస్త్రీలు తమతమ భర్తలయొద్దకుఁ బోయిరి. తొట్టెలలోఁ జూచిరి త్రిమూర్తులు కండ్లతో జూచుచు కాని నోట తోమాటాడఁ జాలరు వారలకుఁ బసిపిల్లలకు మించిన జ్ఞానములేదు వారిభార్యలు చాలవిచారమును బొందిరి. ఏమియును చేయఁజాలకుండిరి వారు మఱలవచ్చి తమ పతు నెప్పటియట్లు ఒనర్పుమని అనసూయను ప్రార్థించిరి.

అనసూయా దేవి వచ్చి వారిపైన మంత్రోదకము జల్లెను. వారు త్రిమూర్తులయినిలిచిరి. పార్వతి లక్ష్మి సరస్వతియు అనసూయను స్తోత్రముచేసిరి బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మాతప్పును క్షమింపుమని అనసూయను గోరి నీయిష్టమువచ్చిన వరము వేడుకొనుము ఇచ్చెదము అని ఆమె "మీరు ముగ్గురును నాకడుపున గొడుకులై పుట్టుడ" వేడెను.

ఆమెకుఁ దొలిచూలున బ్రహ్మ పుట్టెను అతని జంద్రుఁడనిపేరుపెట్టిరి రెండవచూలున నారాయణుఁడు పుట్టెను. అతనికి దూర్వాసుఁడని పేరుపెట్టిరి. మూడవచూలు శంకరుఁడు పుట్టెను అతనికి దత్తాత్రేయుఁడని నామమిడిరి ఈ ముగ్గురు కొమరులును అత్రిముని వంశమును పవిత్రము చేసిరి. అనసూయ కీర్తిలోకమున స్థిరముగా నిలిచియుండెను

అనసూయ చాలమంది స్త్రీలకుఁ బతివ్రతా ధర్మములను బోధించెను లోకము నుద్ధరించుటకు ఆమె చాల పాటు పడినది. ఆకాలములో ధర్మములను దెలిసికొని ప్రవర్తించుచువారు చాలమంది యుండిరి అందుచేతనే వారిపేరులు యుగములు గడిచినను స్మరింపఁబడుచున్నవి.

10. సుల్తానా రజియా.

ఢిల్లి సింహాసనమెక్కినమహమ్మదీయ చక్రవర్తులలో నాల్తమషు మూఁడవవాఁడు ఈయనకు రుక్నుద్దీన్-బహరాం అను కుమారులును రజియా యను కూఁతురును గలరు. ఆల్తమిష్ తరువాత రుక్నుద్దీన్ రాజయ్యెను అతని ప్రవర్తన దూష్యమైనదగుటచేత సర్దారులు వానిని సింహాసనమునుండి తొలఁగించి రజియాను సింహాసన మెక్కించిరి. స్త్రీ జనములలో ఢిల్లీ సింహాసన మెక్కినది యీమె యొకతెయే

రజియా జగదేక సుందరి చూవనవలి విద్య బాగుగా నేర్చికొనెను. మంచి చురుకైన బుద్ధి చాతుర్యము గలది. ఈమె యంతఃకరణము పవిత్రమైనది. ఆమెదృష్టి యెప్పుడును న్యాయమునందు వర్తించుచుండును మహాశౌర్యమును గలది. తలఁచిన కార్యమును నిర్వహించుటలో మిగుల చాతుర్యము గలది కార్యదీక్షయందుఁ బెట్టినది పేరు.

ఈమె ప్రతిదినమును బురుష వేషమున రాజ సభ నలంకరించుచుండెను తన రాజ్యములోను మతములోను బూర్వము నుండియు వచ్చుచున్న కొన్ని దురాచారములను నతి చతురముగఁ దొలఁగించి మంచి కట్టుబాట్లతోఁ బ్రవర్తింపఁ జేసెను. ప్రతికార్యమును రజియా స్వయముగాఁ బరి

శోధించి చేయుచుండెను. పరిపాలనకు సంబంధించిన చట్టములను సవరించి ప్రజల యోగ్యతావర్తనమున కనుకూలముగఁ జేసెను. ఈమె పరమతద్వేషము నొందక రాజ్యములోని యన్ని జాతుల ప్రజలను సమదృష్టితోఁ బరిపాలించెను.

మోసగాఁడయిన యొక బానిసవాఁడు రజియా యెదుట మహాన్యాయవర్తనునివలె నటించి యామెను నమ్మించి కొన్ని యధికారములను బొందెను. అతఁడా యధికారములతోఁ గొంత ప్రజాపీడనముఁ గావించుచుండెను. వాఁడు సరదారులను లెక్కసేయక పరోక్షమునఁ గార్యక్రమమునకు భంగములు కలిగించుచు వచ్చెను. సరదార్లు వానియధికారములను దొలఁగింపుమని రజియాను కోరిరి. వారసూయచేఁ జెప్పుచున్నారని తలఁచి యామె యట్లు చేయలేదు. అందుచేఁ గ్రూరులగు సర్దారులు తొందరపడి రజియాను చంపివేసిరి.

రజియా స్వయముగ మంచి ప్రవర్తనము గలది యయ్యును, దుష్టుని దరిజేర్చుటచేతఁ నామెకుఁ బ్రాణభంగము తటస్థించెను.

భారతనారీమణులు

(అయిదవ తరగతి.)

శ్రీమతి కోకా కృష్ణవేణమ్మగారి

విరచితము

పబ్లిషర్సు

వేంకటరామ్ అండ్ కో.,

హెడ్ ఆఫీసు—ఏలూరు.

రామా (పవర్) ముద్రాక్షరశాల, ఏలూరు

1928

 [వెల 0-4-0

విషయసూచిక.

1 పద్మిని
2 రుద్రమదేవి
3 మందోదరి
4 తులసీదేవి
5 జాంబవతి
6 అహల్యాదేవి
7 సుమిత్ర
8 కరుణదేవి
9 వీరాబాయి

[illegible]

[illegible]

[illegible]

భారతనారీమణులు.

1. పద్మిని.

రావణాసురుఁడు పాలించిన లంకయనెడు ప్రదేశమిటీవల సింహళమని పిలువఁబడుచుండెను ఈసింహళమును బదుమూఁడవ శతాబ్దములో హమీరసింగను నొక రాజపుత్రుఁడు పరిపాలించుచుండెను ఆయనకుఁ బద్మినియను నొక కూఁతురుగలదు సౌందర్యములో నామెకీడగువారప్పటి హిందూసుందరులలో నొక్కరును లేకుండిరి ఆమెకుఁదగిన వరుని విచారించుటకు హమీరుసింగు చాలయత్నించెను. తుదకు మేవాడరాజ్య ముఖ్యస్థానమగు చిత్తూరున కధిపతియైన భీమసింగునకుఁ బద్మినినిచ్చి శుభలగ్నమున వివాహ మొనర్చెను.

ఆరాజ దంపతులు పూవుఁదావియట్లతి మైత్రితోడను సత్ప్రవర్తనముతోడను విరాజిల్లుచుండిరి. ఆకాలములో హిందూదేశమున ఢిల్లీ సామ్రాజ్యమునకు 'అల్లాయుద్దీన్' అను మహమ్మదీయుఁడు చక్రవర్తిగా నుండెను. ఆయన కర్ణుఁడను మఱియొకరాజ పుత్రుని ప్రోత్సాహమునఁ బద్మినీ సౌందర్య విశేషములను విని యామెను జెఱఁబట్టి తెచ్చుట కుద్యుక్తుఁడై యుండెను.

మహాశౌర్య ధనంజయ, రణధీరుండును నగు భీమ సింహునిచేఁ బరిరక్షితయై యున్న పద్మినీదేవినిఁ జెఱఁబట్టుటన్న సామాన్యకార్యము కాదు. ఈ దుష్కార్యమును సాధించుటకుఁ జక్రవర్తియగు అల్లాయుద్దీ నపారమగు సేనా సమూహముతోఁ జితోడ్గడముపై యుద్ధమునకు వెడలెను. రాజపుత్రులును ధైర్యముతోఁ దురకల నెదిరించిరి ఇరు తెగలకును పోరు ఘోరముగా జరుగుచుండెను ఒకరి నొకరొంచుట కసాధ్యముగా నుండెను

ఈ తరుణములో నల్లాయుద్దీనొక కుయుక్తిఁ బన్నెను. "నేను చిత్తూరురాజ్యమునం దపేక్షకలిగి యుద్ధమునకు వచ్చియుండలేదు పద్మినీదేవి సౌందర్యమును గన్నులారఁ జూచి యానందింపఁదలఁచి కార్యసిద్ధిఁ గోరి సన్నాహముతో వచ్చితిని ఇట్టి స్వల్పకార్యమునకు బహుప్రాణులను హింసించుట యుచితముగాఁ దోఁచుటలేదు పద్మినీ ముఖసందర్శనము నాకు లభింపఁజేయుడిరేని మరలిపోయెద" నని రాయబార మంపెను

రాజపుత్రులా రాయబారమును విని వారితో నిట్లనిరి "పద్మినీదర్శనము నీకుఁ బ్రత్యక్షముగఁ గలుగనగుట కలలోనివార్త అహింసా పరిరక్షణార్థము పద్మినీ ముఖప్రతిబింబమును ముకురములోఁ జూపఁగలము నీకిష్టమగునేని యుద్ధమును విరమించి యేకాంతముగ రమ్ము" అని వర్త

హ్వానము బంపిరి కపటియగు నాతురక యాపద్ధతి కంగీకరించి సేవకమాత్ర సహాయుఁడై కోటలోని కరిగి తెఱమాటునుండి దర్పణములోఁ జూపఁబడిన పద్మినీముఖచంద్రమండలమును జూచి తృప్తుఁడైనట్లు నటించి, మోహావేశితాంతరంగుఁడై యుద్దేశమును వెలిఁబుచ్చక రాజపుత్రుల బుజ్జగించి "ఢిల్లీపురమునకు వెడలిపోదు"నని ప్రకటించి యటనుండి బయలుదేఱెను



మర్యాదకొఱకు భీమసింగును మఱియొకరిద్దఱు రాజపుత్రులును సుల్తానని సాగనంపుటకుఁ గొండదిగువవఱకుఁ బోయిరి అప్పుట సుల్తాను భీమసింగు కరగ్రహణము చేసి నిలువఁబడెను దానిని సంజ్ఞగాఁగొని యాకొండల మాటున దాఁగియున్న తురకసేనలు జివ్వునఁబరుగిడివచ్చి భీమసింగును బంధించిరి నిరాయుధులై భీమసింగు వెంటనున్న రాజపుత్రులును జేయునదిలేక వెనుకకుఁ దిరిగి కోటలోనికిఁ బోయిరి అప్పుడు "పద్మిని నిచ్చిన భీమసింగును విడిచెదను. లేనిచోఁ జెఱఁబెట్టి హింసించెద"నని సుల్తాను రాయబారమును బంపెను

నమ్మకము జూపి మోసగించిరని కొందఱును, "సుల్తాను ఏకాంతముగఁ గోటలోనికి వచ్చినపు డంత మొందించి యున్నయెడలఁ జిక్కుతీఱిపోయెడి"నని కొందఱును, రాజపుత్రరక్తమున ధర్మహత్య కొడఁబడుచుట యోగ్యముకా"దని మఱిఁగొందఱును రాజపుత్రులు గుబ్బిన లాడుచుండిరి "పద్మిని యనుమతేయి వడసి వర్తమానము నంపెద"మని రాయబారికిఁ బ్రత్యుత్తరంబిచ్చి పంపివేసిరి. పిమ్మట వారంతఱును యోజించి "యేయుపాయముననైన భీమసింగును విడిపించి తెచ్చుట యవసర"మని నిశ్చయించిరి

అటనున్న రాజపుత్రులలో గోరాసింగు వృద్ధుఁడు. యుక్తిపరుఁడు అతఁడు "ఓమహామ్మదీయ చక్రవర్తీ! నిన్ను

పద్మిని వరించినది అద్దములో నినుఁ జూచిననాటనుండియు నీవైభవమునందు మక్కువగలిగియున్నది నీవంపిన వార్త నామె కెఱింగించితిని. సంతోషముతో నంగీకరించినది. అంతఃపురాంగనా మర్యాదల ననుసరించి యేడునందల పల్లకులలోఁ బ్రియసఖీజన సహితముగ నీకడకుఁ బద్మిని రాఁగలదు. అటనేకాంతస్థలమునఁ దగు నంతఃపురశిబిరముల నిర్మించి, పురుషసైనికుల నందఱను దూరముగాఁ బంపివేయుము. కాని యామె యొకసారి భీమసింగును దర్శించి, శాస్త్రానుమతముగఁ బూర్వవివాహబంధత్యాగ మొనర్పవలెనఁట. నీవీపద్ధతులకాయత్తుఁడవై యుండు"మని గోరాసింగు మరల నొక రాయబారిని బంపెను.


కామపిశాచగ్రస్తుఁడగు నల్లాయుద్దీన్ మహాసంతోష భరితుండై వారు కోరినట్లన్ని యేర్పాటులును జేసెను. పద్మిని యెప్పుడు వచ్చునా! యని యువ్విళ్ళూరుచుండెను. గోరాసింగు ఏఁడువందల సుక్షత్రియవీరులకు స్త్రీవేషముల వేసి యాయుధ సహితముగ నేఁడువందల పల్లకీలలో నెక్కించెను. ఆరితేరినయుద్ధభటులను పాలకి కెనమండ్రువంతున నేఁబదియాఱు వందలమందిని బోయీలుగా నియమించి వారి యాయుధములను గూడఁ బల్లకీలలో నమర్చి సుల్తాను కడ కంపెను వారా యంతఃపుర శిబిరములలోఁ దిగిరి. పద్మినీ యంతఃపురమునకు భీమసింగు కొనిరాఁబడెను.

ఆ పద్మినీవేషధారి మహాశూరుఁడగు లక్ష్మణసింగు అతఁడి రహస్యము నంతయును భీమసింగు చెవిలో నూఁదియతనినిఁ దన పల్లకిలో నెక్కించి యావలకు దాఁటించెను. భీమసింగు సురక్షితముగఁబోయి చిత్తోడ్గడములోఁ బద్మినీదేవినిఁ గలిసికొని యామెను దుఃఖసముద్రములో నుండి తేల్చెను

ఆలస్యమును సహింపలేక సుల్తాను "పద్మిని యేమి చేయుచున్నదో చూచిరమ్మని భటులనంపెను ఒక్క శిబిరములోఁగూడ నాఁడుదిలేదు ఆయుధపాణులగు రాజపుత్ర వీరులును భటులును యుద్ధసన్నద్ధులై నిల్చిరి ఇంతలో భీమసింగు సుభటకోటితోఁ బయలుదేఱి వచ్చి తనవారినిఁ గలిసికొనెను అప్పు డుభయపక్షములకు గొప్ప యుద్ధము జరిగెను. రాజపుత్రులు వేటువడ్డ త్రాచులవలె శత్రుబలముల నుఱుమాడిరి. అల్లాయుద్దీన్ "రాజపుత్రుల నప్పుడు జయింపలే"మని సంశయించి ఢిల్లీకి మరలిపోయెను

ఈ కార్పణ్యముచేత నతఁడు బలగము హెచ్చించి మఱలవచ్చి చిత్తూరుకోటను ముట్టడించెను. రాజపుత్రులను బూర్తిగ నోడించెను. రాజపుత్ర స్త్రీలును బద్మినియు శత్రులకుఁ జిక్కకుండుటకై యగ్నినిఁ బ్రజ్వలింపఁ జేసి యందులో నుఱికి జోహార్ చేసిరి

2. రుద్రమ దేవి.



ఇప్పటి నిజాము రాష్ట్రములోని యోరుగల్లు (వరంగల్లు) పట్టణమును రాజధానిగఁ జేసికొని పరిపాలించిన కాకతీయ చక్రవర్తులలో గణపతి దేవు డొకఁడు ఈయన చాలమంది యాంధ్రరాజులను పరాక్రమముచే జయించి తనకు సామంతులనుగఁ జేసికొనెను గణపతిదేవుని భార్య

సోమాంబ యీయనకుఁ బుత్త్రసంతానములేదు. రుద్రాంబ గణపాంబ యున్న పుత్త్రికలు గలరు. వీరిలో రుద్రాంబను గణపతిదేవుఁడు పుత్త్రునిగనే భావించి యతి గారాబమునఁ బెంచెను. ఈమెకు రాజకీయపరిస్థితులను గణపతి బోధపఱచుచుండెను. తండ్రి జీవితకాలములో నీమె రాజ్యతంత్రప్రవీణ యయ్యెను. తక్కిన యంతఃపుర స్త్రీలవలెఁగాక వస్త్రధారణమునఁ బురుషులటులాయుధసాధనము నభ్యసించుచువచ్చెను. అప్పుడప్పుడు తండ్రితో సభకరిగి పరిపాలనా విశేషములను దెలిసికొనుచుండెను.

గణపతిదేవుఁడు తన యవసానకాలమున రుద్రాంబను రాజ్యాభిషిక్తఁజేసి యామెకుఁ దన రాజ్యసర్వస్వముల నొప్పగించి దివిఁజేరెను. రుద్రాంబకు రాజ్యపాలనము పూర్వపరిచితమైనదగుటచేత నతి సులభముగఁ దండ్రికి మించిన న్యాయదృష్టితోడ రాజ్యము నేలుచుండెను. సామంత రాజులందఱును బూర్వపురీతినే కప్పములఁగట్టుచుండిరి. కాని వారిలో నొక సందేహము ప్రబలినది.

“ఆంధ్రసామ్రాజ్యసింహాసనము నొక్క స్త్రీ యలంకరించి యున్నది. వీరపుంగవులమైన మన మాండలిక రాజులందఱు నాపరమునకు మ్రొక్కులిడుట కడు నవమానకరము. చక్రవర్తిని యెడఁగల భయముచే మన మామెయెదుట నేమియు మాటలాడఁజాలకున్నారము. సహించి యూర

కుండుటచేఁ దలవంపుగా నున్నది' అని కొందఱు సామాన్య సామంతరాజులు తమలోఁ దామ గుబ్బిసలాడి యుదకు దేవగిరి ప్రభువులయిన యాదవులతోఁ గుట్రలు చేసిరి. అప్పుడు యాదవ సామ్రాజ్యమునకు మహాదేవరాజను నతఁడు క్రొత్తగఁ బట్టాభిషిక్తుఁడయ్యెను అనుభవశూన్యుఁ డగుటచేత నతఁడు గర్వించి 'యాఁడుదానిని జయింపలేమా' యను నహంకారముతో యుద్ధమునకు బయలుదేఱ నిశ్చయించెను

రుద్రమదేవి రాజ్యతంత్రపరిజ్ఞాత్రియగుటచేత నీవార్తల గూఢచారులవలనఁ దెలిసికొని యోరుగంటి కోటలోని శిథిలభాగములను బాగుపఱచి యన్ని ప్రాకారములలోను దగిన వారినిఁ గాపువెట్టి సైనికదళములను సిద్ధపఱచి యుంచెను మొగలిచర్ల ఏకవీరాదేవి కాకతీయులకిష్ట దైవము కావున నామె యేకవీరామహాదేవినిఁ గొలుచుటకు మొగలిచర్లకుఁ బోయి యచ్చట నైదుదినములుండెను అప్పుడు హరిహరదేవుఁడు మురారిదేవుఁడునను నిరువుర సామంతరాజులు రుద్రమదేవిని బంధింపయత్నించిరి ఆసమయమున నామెకు సైన్యసహాయము లేకపోయినను సదుపాయముచేఁ దప్పించుకొని కోటలోఁ బ్రవేశించెను.

సామంతుల దుస్తంత్రము లామెకుఁ గోపకారణము లైనవి రుద్రమదేవి కొంతసైన్యమును బంపించి ద్రోహుల

నిరుపురను యుద్ధములోఁ జంపించి వారి రాజ్యములను దన ప్రభుత్వములోఁ జేర్చుకొనెను. ఇది కారణముగాఁ గొని యాదవమహాదేవరాజు మూఁడు లక్షల సైన్యముతో వచ్చి యోరుగంటిని ముట్టడించెను. ఆతఁడు మహాశూరుఁడై గొప్ప సైన్యముతో వచ్చినను రుద్రమదేవి లెక్క సేయలేదు.

ఆమె సైన్యములో నమ్మకమైన యోధు లిరువురు గలరు. ఒకఁడు రుద్రమనాయఁడు. ఇతఁడు వెలమకులజుఁడు. ఇంకొకఁడు నాగచమూపతి. ఇతఁడు కమ్మకులజుఁడు. వీరిక్రిందఁ జాలమంది సేనాపతులును సైనికులును గలరు. ఈయిరువురను బ్రోత్సాహపఱచి రుద్రమదేవి యాధిపత్యము వహించి రణరంగమునఁ బ్రవేశించెను. పదునైదు దినములు యుద్ధము ఘోరముగ జరిగెను. రుద్రమదేవి ధాటికి యాదవ బలము లాగలేకపోయెను. చాల బలము క్షీణించినది. మిగిలినవారు వెనుకకు జంకిరి. వారిని రుద్రమదేవి దేవగిరివఱకుఁ దఱిమి వేసెను.

మహాదేవరాజు పశ్చాత్తాపము నొంది రుద్రమదేవిని శరణువేఁడి నూఱులక్షల ధనము నపరాధశిక్షగా నొసంగి సంధిచేసికొని నిజనగరమునకు మరలిపోయెను. ఆసంధి జరిగిన సరిహద్దులలో రుద్రమదేవి జయస్తంభములఁ బాతించి వానిపై శాసనముల వ్రాయించి యపరాధ శిక్షగాఁగొనిన ధనములో సగము తన సైనికులకుఁ బంచిపెట్టెను.

ఈ శూరాగ్రేసర చక్రవర్తిని క్రీస్తు శకము ౧౨౬౦ సంవత్సరములో సింహాసన మెక్కెను యిరువదియైదు సంవత్సరములు న్యాయపరిపాలనతో రాజ్యము నేలెను. పిమ్మట తన దౌహిత్రుఁడగు ప్రతాపరుద్రునకు రాజ్యము నొసంగి వానినే దత్తునిఁగాఁ గొనెను.

---

3. మందోదరి.

మయుఁడు శిల్పములోఁ జాల గొప్పవాఁడు. ఇతఁడు చాల మందిరములను నిర్మించెను. ఇతఁడుకట్టిన మందిరములు మిగుల నందముగలవి. వానిలోఁ జాలరహస్యము లుండును. ద్వారములులేనిచోట నున్నట్లు లగఁబడును. ఉన్నచోట లేనట్లు లగఁబడును. నేలగాఁ గానఁబడుచోట మడుగులుండును. మడుగులుగాఁ గానఁబడుచోట నేలయై యుండును. ఇతఁడు రాక్షసులకును, దేవతలకును, మనుష్యులకునుగూడ మందిరముల నిర్మించి యిచ్చెను. అతఁడుచాల మంచిగుణములు కలవాఁడు.

మయుని పనితనమునకు దేవతలు మెచ్చుకొనిరి. 'హేమ' అను నొక అప్సరస్త్రీని మయునకు బహుమతిగా నిచ్చిరి. అతఁడామెతోఁ జాలకాలము సంసారముఁ జేసెను. ఆతనికిద్దఱు కొడుకులును, ఒక్కకూఁతురును బుట్టిరి.

కూఁతురుపేరు మందోదరి ఆమెచాల అందమైనది చం
మామవంటి మొగము కలువఱేకులవంటి కన్నులు పవడము
వంటి పెదవులు సన్ననినడుము మేలిమిబంగరు వంటి శే
చాయ చిలుకపలుకులవంటి మాటలు అమృతమువం
మంచిగుణములు ఇవి యన్నియు నామెయందుఁ గలవు.

ఆమెకు మయుఁడు విద్యఁజక్కఁగా నేర్పించెను. ధర
శాస్త్రములు చదివించెను. నీతిశాస్త్రములు నేర్పించెను
గొప్పనారి చరిత్రములను జెప్పించెను మందోదరి శాం
స్వభావముగలది ఆమెకుఁ బెండ్లియీడు వచ్చుటచేఁ దగిన
సంబంధముకొఱకు విచారించెను ఎంతదూరము తిరిగిన
నాతనిమనసున కొక్కఁడును నచ్చలేదు కొన్ని చోటులకుఁ
గూఁతుంగూడ వెంటనిడికొని పోవుచుండెను

మార్గములో నతనికి రావణుఁడు కనఁబడెను
రావణుఁడు శాస్త్రజ్ఞుఁడు గొప్పబలశాలి నానుండి రాజు
లను యుద్ధములో జయించెను దేవతలనుగూడ జయించెను.
అతఁడు లంకాపురికిరాజు శివునకు భక్తుఁడు ప్రతిదినమును
చాల దేవాలయములలోఁ బూజలు చేయుచుండును తపస్సు
చేసి దేవతలచేత ననేకవరములను బొందెను. వానికిఁ బది
తలలు, నిరువదిచేతులుఁగలవు అతని దశకంఠుఁడనియుఁ
బేరుకలదు.

ఆరావణుని మందోదరికూడఁ జూచినది. రావణుఁడు
మందోదరినిఁ జూచెను. ఒకరియందొకరికిఁ బ్రేమకలిగినది.

ఈసంబంధము మయునకుఁగూడ నచ్చినది రావణునకుఁ గన్యనిచ్చెదనని మయుఁడు చెప్పెను రావణుఁడు చాల సంతోషించెను సుముహూర్తమున మండోదరీ రావణులకు వివాహముచేసెను ఆ యిరువురు సుఖముగఁ గాపురముఁ జేయుచుండిరి

కొంతకాలమునకు మండోదరి గర్భవతి యయ్యెను. నవమాసములునిండిన తరువాత నొక కుమారుఁడు పుట్టెను వానికి మేఘనాథుఁడని పేరుపెట్టిరి ఆకుమారుఁడు చాల బలముగలవాఁడు యుద్ధములో నిపుణుఁడు అతఁడు ఆకస మునఁగూడ యుద్ధముఁ జేయఁగలఁడు. అతఁడు యుద్ధములో నింద్రు నవలీలఁగా జయించెను అప్పటినుండియు వానికి ఇంద్రజిత్తు అను పేరుగల్గినది అతఁడు పరాక్రమములోఁ దండ్రికిఁ దీసిపోవువాఁడుకాఁడు.

రావణాసురుఁడు చాల గొప్పవాఁడు. భగవంతుని యందు భక్తిగలవాఁడు. కాని మండోదరివలె గుణవంతుఁడు కాఁడు. అతఁడు పరస్త్రీలను జెఱఁబట్టఁదలఁచును మనుష్య స్త్రీలను వంచింపనెంచును. దేవతలతో విరోధించును. ఇవి రాక్షసగుణములు అందువలన వీనికి రావణాసురుఁడని పేరువచ్చినది రాక్షసులే యితని సైన్యములోఁ జేరిరి. రాక్షసులే వీనికి మంత్రులైరి. ఇతని కొండవతమ్ముఁడు విభీషణుఁడు ఇతఁడు మంచి గుణములు గలవాఁడు.

నీతిమంతుఁడు వీరి కుటుంబములో మండోదరియును విభీషణుఁడును సుగుణములుగలవారు

రావణుని చెల్లెలు శూర్పణఖ. శ్రీరాముఁడామె ముక్కు చెవులనుగోసెను అందుచేత రావణునకు రామునిపైఁ గోపమువచ్చెను రాముఁడు లేనప్పు డాతని భార్యయగు సీతను రావణుఁడెత్తికొనిపోయి లంకలో నుంచెను ఇంతకు ముందు చాలమంది రాజభార్యలను దెచ్చి చెఱలోనుంచెను. ఈగుణములు మండోదరికిని విభిషణునకును సరిపడలేదు. రావణుని చాల మందలించిరి అతఁడు వినలేదు. సీత పాతివ్రత్యమును జెఱుపుటకుఁ జాలయత్నించెను. బెదరించెను. చంపఁబోయెను అమె లొంగలేదు ఒకనాఁడు చంపి వేయుదునని ఒయలుదేఱెను పతివ్రతలు మానుషముపట్ల ప్రాణములను తృణముగ భావింతురు

అదికాంచి,

మండోదరి —నాథా! మీరు బాహుబలముచేత సమస్త లోకములను జయించితిరి మీమనసులోని శత్రువులగు కామక్రోధ లోభ మోహ మదమాత్సర్యములను జయింపలేకపోతిరి మీకెంత పరాక్రమమున్నను ఈలోపముచేఁ గీర్తినొందఁజాల కున్నారు ఈ దేహము శాశ్వతమైనదికాదు సమస్తమును గెలిసిన మీకు కీర్తియే శాశ్వతమని నేను దెలుపవలయునా?

సీతనువిడువుడు రామునితో సంధిజేసికొనుడు. మీవంశమును నిల్పుకొనుడు.

రావణుడు — దేవీ! నీ వూరకుండుము. కీర్తియు, నపకీర్తియు, రెండును శాశ్వతములే కీర్తి రక్షించునదికాదు అపకీర్తి శిక్షించునదికాదు రక్షాశిక్షలు భుజబలములో నున్నవి భుజబలములో నన్ను గెలుచు వాడులేరని నీవెఱిగియే యుంటివి కామక్రోధాదులు విడిచినయెడల సంసారముతో బనియేలేదు. సీతతోగాని రాజ్యముతోగాని మొదలే పనిలేదు. తెచ్చుకొనిన వస్తువు ననుభవింపక విడుచుట మంచిది కాదు నన్ను వారింపకుము

మందోదరి — ప్రాణేశ్వరా! ఆమె మహాపతివ్రత. ఆమెను వాంఛించిన నిముసములో భస్మమైపోవగలరు పతివ్రతలనగా నగ్నికంటె దీవ్రమైనవారు శాపానుగ్రహశక్తిగలవారు రాముని యాజ్ఞకై చూచుచున్నది లేనిచో నిదివఱకే శపించియుండెడిది. నామనవి వినుడు వంశనాశనమునకు బూనకుడు అని పలుకుచు మందోదరి రాజును నావలకు బంపివేసెను.

హనుమంతుడు లంకకేతెంచి సీత జాడలనుగనుగొనిపోయి రామచంద్రునకు జెప్పెను. శ్రీరాముడు కపి

సైన్యములతో దండెత్తి వచ్చెను. విభీషణుఁడు శ్రీరాముని శరణువేఁడెను. రాముఁడు ఇంద్రజిత్తును గూల్చెను. కుంభకర్ణునిఁ బరిమార్చెను. రావణుని సైన్యమును జంపెను. వానిపై వాడియైన బాణములు ప్రయోగించెను. రావణుఁడు రాముని ముందట నిలువలేక యంతఃపురమునకుఁ బరుగెత్తెను.

మండోదరి రావణునిఁ జూచి విచారించెను. రావణుఁ డామెను జూచి కన్నీరు విడచెను. ఆమె "నాథా! నా మనవి వినుఁడు. లంకారాజ్యముతో సీతను శ్రీరామునకిచ్చి సంధి చేసికొనుఁడు. అపరాధము క్షమింపుమని వేఁడుఁడు. ఇంత దనుక బాహుబలమున మహాసౌఖ్యములను అనుభవించితిరి. ఇఁక తపస్సు నొనర్చి పాపము బోఁగొట్టుకొని స్వర్గ సుఖముల ననుభవింతము. నా మనవి వినుఁడు" అని గడ్డము పట్టుకొని పతిని ప్రతిమాలెను.

రావణుఁడు మండోదరి వంకఁ జూచెను. "కాంతా! నీవు పిచ్చిదానవు. తపస్సుల నెన్ని చెప్పుచుంటివో నీవెఱుగవు. అందఱును వచ్చిన తరువాత సంధిఁగోరుట కెంతటి యపకీర్తియో నీవు విచారింపుటలేదు. నేనొక్క సంగతినిఁ జెప్పెదను వినుము. శ్రీరాముఁడు నారాయణ మూర్తియనియు సీత లక్ష్మీదేవియనియు నెఱుఁగుదును. శ్రీరాముని జయింపఁజాలనని నాకుఁ దెలియును. నాకుఁ ఇహసౌఖ్యములందుఁ గోరికలేదు. నేను శ్రీరామునితోఁ

పోరి యాతని చేతిలోఁ జచ్చెదను నాకు శాశ్వతముగు వైకుంఠపదము దొరకును నేను చచ్చినపిమ్మట నీవు నాతో సహగమనము చేయుము. నీవును వైకుంఠమున నన్నుఁ గలిసికొనెదవు ఈ సంగతులు నీకుఁ జెప్పుటకే నేనిటువచ్చి నాఁడను ఇఁకఁ బోయెదను విచారింపకుము అని యుద్ధ భూమికి బోయెను శ్రీరాముని బాణముచేఁ జచ్చె సీతను గైకొని యయోధ్యఁ జేరెను

మండోదరి పతివాక్యములను మనసులో నిలిపి యోగ మార్గమునఁ బ్రాణములను విడిచెను వైకుంఠములోఁ దన భర్తను గలిసికొనెను మండోదరి యుత్తమ స్త్రీలలో నొకతెయని యిప్పటికినిఁ బ్రశంసింపఁబడుచున్నది.

---

4. తులసీ దేవి.

'కాలనేమి' అను రాక్షసుఁడొకఁడుండెను. అతఁడు చాల బలముగలవాఁడు అతఁడు యుద్ధములో ననేకమంది రాజులను జయించెను అతఁడొక రాజు మందిరమునుండి పసిబాలిక నెత్తికొని వచ్చెను ఆబాలిక మిగులఁ జక్కనిది. వానికిఁ బిల్లలులేరు ఈ బాలికను గడు ప్రేమతో పెంచికొనుచుండెను ఆమెకు మంచి మంచి బుద్ధులను చెప్పి

యిచ్చుచుండెను. పుట్టతేనెను దెచ్చిపెట్టుచుండెను. అమె క్రమముగాఁ బెఱిగి పదునాఱేండ్ల వయసుగలదయ్యెను.

ఆమెకుఁ బ్రతిజీవమందున దయ చీమలకాహారమిచ్చి కాపాడుచుండును. పాములకుఁ బాలుపోసి పెంచుచుండును తనకుఁ గానఁబడిన జంతువు లన్నిటియందును ప్రేమతో వర్తించు చుండును ఆమె కేజంతువు నెన్నఁడు నెట్టి యపచారమును జేసియుండలేదు కాలనేమియే తన తండ్రి యని ఆమె తలఁచుచుండెను. ఒక్కనిమున మాామె కానఁబడ కున్న తండ్రి వెదకుచుండును అతఁడామెను 'బృంద' అని పిలుచుచుండెను తల్లిదండ్రులు పెట్టిన పేరు తులసి

కాలనేమి తన కూఁతును జలంధరుఁడను దానవునకిచ్చి పెండ్లి చేసెను జలంధరుఁడు చాలకోపముఁ గలవాఁడు. నిమిత్తము లేకుండఁ దులసిని హింసించు చుండెను మునికాంతలను జెఱఁబట్టి తెచ్చుచుండెను దేవతలను గొట్టి తెచ్చుచుండెను తులసి తనపతిని ఁద్దుబాటు చేయుటకుఁ జాల ప్రయత్నించెను అతఁడామె మాటలను బెడఁజెవినిఁ బెట్టుచుండెను. ఆమె మహా పతివ్రత మగఁడేమిచేసినను అతఁడె దైవమని యెంచి నిర్మల బుద్ధితోఁ బూజించు చుండెను.

దేవతలు జలంధరుని బాధల కోర్వలేక పోయిరి. వారుపోయి శివునితో మొఱఁబెట్టుకొనిరి. శివుఁడు కొంత

యోచించెను బృందయొక్క పాతివ్రత్య మహిమచే నతనికిఁ జావురాకుండెనని గ్రహించెను. నారాయణుని రావించెను "నేను జలంధరునితో యుద్ధము జేయుచుందును నీవుపోయి బృంద పాతివ్రత్యమును భంగపఱపుము" అని చెప్పెను. శివ కేశవు లిరువురును బయలు దేఱిరి. నారాయణుఁడు బృంద యుద్యానవనములో మునియై కూర్చుండెను. శివునకు జలంధరుఁడు దారిలో నెదురుపడెను. అతఁడా దానవునితో యుద్ధమునకు దిగెను. ఇద్దఱును ఘోరముగాఁ బోరుచుండిరి.

తనమగని శివుఁడు చంపెనని తులసికిఁ గలవచ్చెను. ఆమె కలఁతపడిన చిత్తముతో నుద్యానవనమునకు వచ్చెను. నారాయణుఁ డిరువురు రాక్షసులను బుట్టించెను. వారు బృందపైఁబడి పట్టుకొనిరి. ఆమె భీతిఁజెందినది. ఆమె కేమియును దోఁచలేదు. ఎటులోఁ దప్పించుకొని పరుగెత్తి వచ్చి యుద్యాన మందలి యామునిమరుఁగునఁ జేరెను. తాపసి హృదయము చలించెను.

మునినాథా! నన్నురక్షింపుము అని కేకవేసెను. ముని కన్నులు తెఱచి వారివంకఁ జూడఁగనే భస్మమైరి. తులసి యాశ్చర్యమునొందెను. తులసి మునిమరుఁగుఁజొచ్చి నప్పుడె జలంధరుఁడు గూలెను. కార్యము సఫలమయినదని శివకేశవులు సంతోషించిరి. శివుఁడు కైలాసమునకుఁ బోయెను. కాని నారాయణుఁడు బృందను విడువలేదు

కొంతసేపటికి మునిలేచి నిలుచుండెను. అతఁడు వెడలిపోవుచున్నాఁడని తలంచి యడ్డగొనెను. ఆమె ముని పాదములపయిఁబడి "మునీంద్రా! నాయగఁడెక్కడనున్నాఁడో తెలుపు" మని వేఁడెను. అతఁడు దివ్యదృష్టి నభినయించి "నీమగని శివుఁడు యుద్ధములోఁ జంపినాఁ"డని చెప్పెను. ఆమె యేడ్చుచు "అయ్యా! నామగని బ్రదికించి నాకుఁ బతిభిక్షపెట్టుము" అని వేఁడెను.

ఆముని బృందను దనయెడమచేతితోఁ బట్టుకొని జలంధరుని కళేబరముకడకుఁ దీసికొనిపోయెను. ముని తన కమండలువులోని యుదకము శవముపై జల్లి తానుమాయమయ్యెను. అతఁడా శరీరములోఁ దూరెను. ఈ సంగతి బృందకుఁ దెలియదు. జలంధరుఁడు లేచి నిలువఁబడెను. భర్త బ్రదికినాఁడని బృంద సంతోషించెను. పతిపత్నులు ఇంటికిఁ బోయి సంసారసుఖము ననుభవించుచుండిరి.

ఒకనాఁడు బృందాజలంధరులు శయ్యపైనుండిరి. బృంద పతిపాదముల నొత్తుచుండెను. జలంధరుఁడు మునిగా మారెను. ఆమె భయపడి వెలవెలబోవుచుండెను. ఇదియంతయు నాఁటిముని మాయయని తెలిసికొనెను. తన శీలము భంగపడెనని విచారపడెను. అచ్చటనే చితిఁ బేర్చి యగ్నిలోఁ బడి భస్మమయ్యెను.

నారాయణుఁడా బూడిదను ప్రోవుచేసి కొన్ని మంత్రోదకము జల్లెను. ఆభస్మరాశియొక చెట్టుగా నయ్యెను.

దానికిఁ దులసిచెట్టని పేరుపెట్టెను. తులసి పత్రిపూజల కర్హముగా నుండునట్లు వరమిచ్చెను. నారాయణుడు వైకుంఠమునకుఁబోయెను.

తులసిచెట్టు పవిత్రమైనది. విష్ణుపూజలందు ముఖ్యమైనది. హరిభక్తులు మరణకాలమందు తులసీతీర్థమును బలవంతముగా గొంతులోఁ బోయుదురు.

---

5. జాంబవతి.

జాంబవంతుఁడు చాల ముసలివాఁడు. ఇతఁడు త్రేతాయుగములో శ్రీరామునకు యుద్ధములో తోడ్పడి ద్వాపరయుగములో శ్రీకృష్ణునికాలమువఱకు బ్రదికియుండెను. నైమిశారణ్యములో నొక పెద్ద కొండగుహ యుండెను. అదియే జాంబవంతుని నివాసస్థలము.

జాంబవంతుఁడడవిలోఁ దిరుగునప్పుడాతనికొక బాలిక కనఁబడెను. ఆబాలికను దెచ్చి యతఁడు పెంచుచుండెను. చక్కఁదనములో నామెకుఁ జాలిన స్త్రీ మఱియొకతె లేదు. జాంబవంతుఁడా గుహలో నొక తొట్టెను గట్టెను. బాలికను తొట్టెలోఁ బరుండబెట్టెను. ఆమెయందు జాంబవంతునకుఁ జాల ప్రేమ. జాంబవంతుఁడే తన తండ్రియని యాబాల నమ్మియుండెను. తల్లియెవరో యెఱుఁగదు. ఆమె కేమి కావలసినను లోపము కాకుండ నతఁడిచ్చుచుండెను.

ఒకనాఁడు జాంబవంతుఁడు వనమునకుఁ బోయెను. అతని కొక సింహము కానఁబడెను దాని నోటిలో పెద్దమణి



యొకటి యున్నది అతఁడా సింగమును జంపి మణిని తెచ్చి ఉయ్యేల తొట్టిపై వ్రేలఁగట్టెను ఆమణినిఁ జూచి బాలిక విలాసముగా నాడుకొనుచుండెను. ఆమెకు పేరు పెట్టలేదు. జాంబవంతునికూతురుగనుక జాంబవతిఅనిపిలువఁబడుచుండెను.

ఆమణిని సత్రాజిత్తను రాజుది. శ్రీకృష్ణుఁడామణినిఁ దన కిమ్మని సత్రాజిత్తు నడిగెను ఆతఁడియ్యకొనలేదు.

వాని తమ్ముండగు ప్రసేనుండా మణిని మెడలో వేసికొని యడవికిం బోయెను. వాని నొక సింహము చంపి మణిని నోటంగఱచికొని పోయెను అదియే జాంబవంతుండు తెచ్చిన మణి ఈ సంగతి తెలియక సత్రాజిత్తు "మణినిం గృష్ణుం డెత్తికొని పోయెనని వాడుకచేసెను కృష్ణుండానిందను బాపుకొనుటకు మణిని వెదుక నారంభించెను

శ్రీ కృష్ణుండడవికి వచ్చెను. అచ్చటం బ్రసేనుని శవమును జూచెను. అచ్చట సింహపుటడుగులు కానంబడెను. ఆజాడనుబట్టి ముందునకుం బోవ సింహము చచ్చియుండెను. అచ్చటినుండి యెలుగుబంటియడుగులు కానంబడెను ఆజాడను బట్టిరాంగా నడుగులు గుహాముఖము వఱకునుండెను. అతండా గుహలోం జొఱంబడెను. చాల దూరము పోంగా వ్రేలాడంగట్టిన మణిగల తొట్టెలో నొక బాలికామణి నిద్రించు చుండెను. ఆ బాల సౌందర్యమునకుం గృష్ణుండు చాల సంతోషించెను. ఆమె యౌవనవతియై యుండెను. శ్రీ కృష్ణుండు మణిని మెల్లంగా సంగ్రహించికొని మఱలెను.

జాంబవంతుండు మనుష్యుని యలికిడిని సడిగట్టెను. లేచివచ్చి కృష్ణునిం జూచెను. జాంబవంతునకుం జాలకోపము వచ్చెను మనుష్యుండా గుహలోం జొఱంబడుట వాని కవమానముగాం దోంచెను అందుచేత వానిపైం గలియంబడెను. ఇద్దఱు నిరువదియేడు దినములు పోరాడిరి చివఱకు జాంబవంతునకాయాసము కలిగెను ఇంకం బోరాడ లేకపోయెను.

మనుష్యులు తన్ను గెలువలేరని యాతనికి నిశ్చయముగాఁ దెలియును. కావున నీతఁడు మనుష్యమాత్రుఁడు కాఁడని తెలిసికొనెను. అప్పుడు జాంబవంతుఁడు "నీవెవ్వరి" వని కృష్ణునడిగెను. శ్రీకృష్ణుఁడు తన వృత్తాంతమును వివరముగాఁ దెలిపెను. జాంబవతి యుద్ధపుఁజప్పుడు విని నాయన్న చోటికి నేతెంచి కృష్ణునిఁజూచెను. ఆమె కృష్ణు లాతని మొగమునుండి మరలింప లేకపోయెను.

జాంబవంతుఁడు పూర్వజ్ఞానముఁ గలవాఁడై శ్రీకృష్ణునకు నమస్కరించెను. దేవా! నీవు భగవంతుఁడవు. నేను చేసిన తప్పు క్షమింపుము అని ప్రార్థించెను. ఎఱుఁగక చేసినది తప్పు కానేరదు. శంకింపకుమని కృష్ణుఁడోదార్చెను. జాంబవంతుఁడా మణిని బాలికామణినిఁగూడ సమర్పించెను. శ్రీకృష్ణుఁడా బాలికను మణినిఁదీసికొని జాంబవంతునకు నమస్కరించెను.

"కృష్ణా! ఈ బిడ్డను పసితనమునుండియుఁ బెంచితిని. ఈమె ఆడుదానివలె విద్యలు నేర్చెను. తోడివారితోఁగూడి మెలఁగుట నెఱుఁగదు. ఈ గుహనుండి వెలుపలకుఁబోయినది కాదు. నాయందుఁ గరుణించి యీమెకు సకలశాస్త్రములు వచ్చినట్లు వరము దయచేయుము" అని జాంబవంతుఁడు ప్రార్థించెను.

"జాంబవంతుఁడా! నీవు చాలపెద్దవాఁడవు. నీ కన్నుల యెదుట యుగములు మారిపోయినవి. నీవెఱుఁగని

ధర్మములు లేవు. దాని వృత్తితోఁ గలిసియే యుండును. అది గాలివేసినప్పుడు ప్రకటింపఁబడును. ఈగాలికకు నాహస్త సంయోగముచేతవిద్యాగంధము ప్రకటింపఁబడును. నీమనసున నుండెడి చావిచారమును దీపవేసికొనకుము” అని కృష్ణుఁడు చెప్పెను.

జాంబవంతుఁడు, తాను గూడఁబెట్టిన మణులన్నియును శ్రీకృష్ణునకుఁ గానుకగా నిచ్చెను. జాంబవతి తండ్రికి నమస్కారము చేసెను. మగనిపాదములకు నమస్కరించెను. అప్పుడు జాంబవతి బంగారుతోఁ గూర్చిన మణివలెఁ బ్రకాశించుచుండెను. కృష్ణుఁడు వెలుపలికి వచ్చి రథముపై నెక్కెను. జాంబవతికిఁ జేయూతనిచ్చి రథముపై నెక్కించుకొనెను. జాంబవంతుఁడు కూఁతురుని రథముపై నుంచెను.

శ్రీకృష్ణుఁడు ద్వారకానగరమునకుఁ బోయి శుభముహూర్తమున జాంబవతినిఁ బెండ్లాడెను. ఆమె యత్తమామలకును మగనికి నుపచారములు చేయుచు నందఱికిని తలలోని నాలుకవలె మెలఁగుచుండెను. పతియే దైవముగా భావించి సేవించు పరమధర్మము జాంబవతియందుండెను. ఆమెను మహాపతివ్రతయని పొగడికొందురు బాగడుముందరి

6. అహల్యా దేవి.

బ్రహ్మదేవుఁడు విలాసము కొఱకొక కన్యకను సృష్టించెను తననేర్పంతయును జూపి యందమును బ్రోగుచేసి ముద్దగాఁజేసి యామెను గల్పించెను ఆమెయందము జగన్మోహనముగా నుండెను దానిని సరి పోల్చుటకు సమానమగు వస్తువు ప్రపంచములో నామెయే తప్ప మఱి యొకటిలేదు ఆకన్యకామణికి నహల్యయని పేరుఁబెట్టెను. గుణములలోఁగాని, యందములోఁగాని, విద్యలలోఁగాని, మంచిప్రవర్తనలోఁగాని యామెతోఁ బోల్పఁదగిన స్త్రీ పుట్టియుండలేదు.

ఆమెను జూడఁగానే దేవేంద్రుఁడు వాంఛించెను. సూర్యుఁడభిలషించెను శివుఁడపేక్షించెను చూచినవారిలో నామెను గోరనివారులేరు అందఱి దృష్టుల నాకర్షించినది. బ్రహ్మదేవుఁడా లావణ్యవతిని నెవరికిచ్చి పెండ్లి సేయునో యని యందఱును గనిపెట్టుకొనియుండిరి అన్నిలోకములలో నుండు ముఖ్యులును బ్రహ్మలోకమునకుఁ జేరిరి బ్రహ్మ వాక్యమున కెదురుచూచు చుండిరి

ఇంద్రుఁడును సూర్యుఁడును మనసును నిల్పఁజాలకుండిరి. సభలోనిలువఁబడి "అహల్యను నాకిమ్ము" అని యింద్రుఁడు

మెల్లగాఁ నడిగెను "నాకిమ్ము" అని సూర్యుఁడడిగెను. "నాకిమ్ము" అని శివుఁడు అడిగెను. సభలో నున్నవా రందఱును "నాకిమ్ము, నాకిమ్ము" అని యేక కంఠముగాఁ గేకలిడిరి బ్రహ్మదేవున కిది యంతయు వింతగా నుండెను. ఎవరికిఁ బ్రత్యుత్తరమిచ్చుటకుఁ దోఁపలేదు

అతఁడొక్క యుపాయము నాలోచించెను తన కుమారుఁడగు నారదునిఁ బిల్చెను అతఁడేమి చెప్పునో యని యందఱును నిశ్శబ్దముగ నుండెరి. "నేఁడు మొదలు భూ ప్రదక్షిణఫలము నెవ్వరు ముందుగా నొందుదురో వారికన్యను గొనుట కర్హులు అట్టివారిని నీవు నాయొద్దకుఁ దీసికొనిరమ్ము" అని చెప్పెను సభలో నున్నవారందఱును గుబ్బున లేచిరి తమ తమ వాహనముల నెక్కిరి భూప్రద క్షిణము చేయుటకు బయలుదేఱిరి ఒకరికంటె నొకరు ముందురావలెనని దమ తమ వాహనములను లెస్సగాఁ బరుగెత్తించుచుండిరి

గౌతముఁడను మునియొకఁడు కలఁడు అతని యాశ్ర మముప్రక్క నొక గోవు ఈనుచుండెను అతఁడు వెంటనే పోయి యా గోవు చుట్టును దిరిగి ప్రదక్షిణముఁజేసి నమస్క రించెను అందువలన వానికి భూ ప్రదక్షిణ ఫలము వచ్చినది ఆ సంగతి నారదుఁడు తెలిసికొనెను. నిముసములో గౌతముని బ్రహ్మలోకమునకుఁ దీసికొని వచ్చెను. నారదుఁడు

బ్రహ్మతోఁ జెప్పెను. అహల్యకు గౌతముఁడే వరుఁడగునని బ్రహ్మ నిశ్చయించెను.

గౌతమునిఁ బెండ్లికుమారునిఁ జేసిరి. పెండ్లిపీటలపైఁ గూర్చుండఁబెట్టిరి. బ్రహ్మయును సరస్వతియు నతని పాదములను గడిగి కన్యాదానము చేసిరి. గౌతముఁ డహల్య మెడలో మంగళసూత్రము గట్టెను. వధూవరులు తలఁబ్రాలు పోసికొనుచుండిరి. ఈ సమయములో నింద్రుఁడు భూప్రదక్షిణము చేసి యిచ్చటికి వచ్చెను. అతని వెనుకనే సూర్యుఁడును వచ్చెను. అచటఁ జరుగు సంగతిఁ జూడ వారిద్దఱకును కోపము వచ్చెను.

గౌతముఁడు పరాకుగా నెట్లు భూప్రదక్షిణము చేయఁగలిగెనో తెలుపుమని యింద్రుఁ డడిగెను. ప్రసవించెడు గోవునకుఁ బ్రదక్షిణము చేయుటచేత భూప్రదక్షిణఫలము నీతఁడు ముందుగా నొందఁగలిగెనని నారదుఁడు చెప్పెను. సభలోని వారందఱును 'నిశ్చయము, నిశ్చయము,' అని నొక్కి చెప్పిరి. ఎవ్వరును ఏమియు బలుకలేదు. శివుఁడు వధూవరుల నాశీర్వదించెను. గౌతముఁడు భార్యను దీసికొని తన యాశ్రమమునకుఁ బోయెను.

లోకైక సుందరియైన యహల్యాదేవితో గౌతముఁడు సంసారము చేయుచుండెను. అహల్య మహాపతివ్రత. పతిపాదములకుఁ దన హృదయమునందుఁ బీఠమును గల్పించి

నిగిసెరు మగనికెన్ని యుపచారములనో చేయుచుండెను. లోకములో నహల్యాపాతివ్రత్యము బొగడబడుచుండెను. కొంతకాలమునకహల్య గర్భవతి యయ్యెను. ఒక్క శుభ ముహూర్తమున నామెకొక స్త్రీ శిశువుకలిగినది ఆమెకు “అంజని” అని పేరు పెట్టి అల్లారుముద్దుగాఁ బెంచుచుండిరి.

ఇంద్రుఁడును సూర్యుఁడును అహల్యయందు మోహము విడనాడలేక బాధపడుచుండిరి వారి మనసులు వారికి నాయకములేకయుండెను గౌతముఁ డింటలేనపుడొకనాఁడు ఇద్దరు బ్రాహ్మణులవలె దగ్గఱకువచ్చిరి “ఓనారీమణీ! నిక్క మేము తొంబదియేండ్లు తపించియుంటిమి అంతటి కంటె మెండుగా శ్రమపడి భూప్రదక్షిణమును జేసివచ్చితిమి మాకష్టము వృథయైనది అనాయాసముగా నీఫలము గౌతమునకుఁ జెందినది నీయందు మామనసులు తగిలియున్నవి మాకోరికలు దీర్చి ననుగ్రహింపు”మని వేఁడికొనిరి

ఆమాటలకా యహల్య మొగమెఱ్ఱఁబాఱెను కన్నులు జేగురించెను ఒడలు కంపించెను. కోపమును బట్టఁజాలక పోయెను ఆమె శపించునేమోయని ఇంద్రసూర్యులు గడ గడ వడఁకిరి ఆమె శాంతస్వభావము గలదిగాన వారితో నిట్లనెను “ఓయీ! ఇంద్రుఁడా! నీవు స్వర్గమున కధిపతివి ధర్మపాలనము చేయవలసినవాఁడవు ఓయీ! సూర్యుఁడా! నీవు కర్మసాక్షివి. ప్రజల పాపపుణ్యములకు

సాక్ష్యము చెప్పవలసినవాఁడవు ఇట్టి మీరే దుర్మార్గమునకు దిగినయెడల లోకములెట్లు బాగుపడఁగలవు? మీకు శాపము నీయఁదలంచితిని కాని లోకపాలనమునకు భంగమగునని క్షమించితిని ఇట్టి దుర్బుద్ధులకు నెన్నఁడును మీహృదయము నకు దావొసంగకుఁడు అని గద్దించి పలికెను

వారుసిగ్గుపడి పోయిరి కాని మనస్సులను మాత్రము దిద్దికొనలేదు అహల్య యెప్పటియట్ల గృహకృత్యములను నెఱవేర్చుకొను చుండెను ఈసంగతి భర్తకుఁజెప్పలేదు. నిమిత్తములేని కలహము కలుగునని యూరకొనెను గౌత ముఁడు ప్రతిదినము కోఁడికూయఁగనేలేచి యేటికి స్నాన మునకుఁబోవు నాచారముకలదు ఈసంగతి నింద్రసూర్యులు దెలిసియేయుండిరి

ఇంద్రుఁడు నడురేయినివచ్చి కోఁడియై కూసెను. సూర్యుఁడు వానివెంటనే యుండెను గౌతముఁడు కోఁడి కూఁతనువిని తెల్లవారుచున్నదని భ్రాంతిపడెను భార్యను లేపకుండ కమండలువుఁ దీసికొని స్నానమునకేటికిఁబోయెను స్నానమొనర్చి తపస్సమాధినిఁ గూర్చుండెను ఇచట నింద్రుఁడును సూర్యుఁడును గృహమునఁ బ్రవేశించిరి అహల్యకు నిద్ర తెలియకుండెను. వారు తమవాంఛలను దీర్చికొని పోయిరి అప్పుడహల్యకు మెలఁకువవచ్చెను. గౌతముఁడె తన్నుఁ గూడెనని తలఁచెను ఇదంతయు నంజనీ

చూచుచునే యుండెను. ఆమె తల్లితో నీ వృత్తాంతమును జెప్పెను అహల్యకు నట్టిసంశయమేకలిగెను. తనకర్మమునకు విచారపడెను. దేవతల మాయను దెలిసికొనలేక పోయెను.

ఆమె తన కూఁతురితో "అంజనా! నీవీసంగతి నెవ్వరితోడ ననకుము అని చెప్పెను ఆమె మరల గర్భము దాల్చెను. ఇరువురు కొమరులుపుట్టిరి. ఒకఁడింద్రుని మఱియొకఁడు సూర్యునిఁబోలి యుండిరి. వారిద్దఱును బెఱుఁగుచుండిరి ఈవార్త ప్రపంచముమీఁద బడినది. మెల్లగాఁ గౌతమునకుఁ దెలిసెను అతఁడుగ్రుఁడై భార్యనుబిలిచెను. నీవు నిద్రమత్తుచేతఁ బాతివ్రత్యమును జెడఁగొట్టికొంటివి కనుక ఱాయివికమ్మని అని శపించెను ఇంద్రునకు నొడలంతయును వేయిరంధ్రము లగునట్లును శపించెను. సూర్యునకు పండ్లూడునట్లు శపించెను.

'నాథా! నేను నిరపరాధను. నాకు శాపమోక్షమును దయచేయుమని యహల్యపతిని వేఁడెను. గౌతముఁడనుగ్రహించెను 'అబలా! నీవు నిరపరాధవు నిజమే. నీకు కలిగిన దోష మీ శాపముతోఁ దీఱును. తరువాత మహాపతివ్రతవుగాఁ బరిగణింపఁబడుదువు కొంతఁది కాలములో నారాయణమూర్తి శ్రీరాముఁడై పుట్టును. అతని పాదము నీకుఁ దగిలినపుడు స్వరూపము గలుగును. అపుడు నాతోఁ గలిసియుందువు" అని గౌతముఁడు చెప్పెను. అహల్య ఱాయియై క్రిందఁబడిపోయెను.

కొంతకాలమునకు శ్రీరాముఁడు కౌశికునితో మిథిలా పురికిఁ బోవుచు నామార్గమున వచ్చెను అప్పుడా మహాత్ముని పాదమా ఱాతికిఁ దగిలెను అహల్య నిజరూపముతో నిలువఁబడెను ఆమె శ్రీరామునకు నమస్కరించెను. గౌతముఁడు తనభార్యను చేకొని యేలుకొనెను అహల్య బహు జాగరూకతతోఁ గాలము గడిపికొనెను

7. సుమిత్ర.

సుమిత్ర దశరథమహారాజునకు రెండవభార్య ఈమె శాంతమైన స్వభావముగలది మహాపతివ్రత భర్తమాట కెన్నఁడు నడుగుదాటి యెఱుఁగదు ఈమెయందుదశరథునకు మంచి అభిప్రాయము కలదు ఈమె దశరథుని పత్నులు ముగ్వురిలోను సుందరమైనది

దశరథుఁడు సంతానము కొఱకు బుత్రకామేష్టిఁ జేసి నాఁడని యిదివఱకుఁ జదివియున్నారుగదా! ఆ యాగములో యజ్ఞపురుషుఁడు పాయసమును తెచ్చియిచ్చెను ఆ పాయసములో సగము కౌసల్యకిచ్చెను. మిగిలినది నాలుగుభాగములు చేసి యందులో మూఁడు భాగములు సుమిత్రకిచ్చెను. అదియు రెండు పర్యాయములుగాఁ గ్రహించెను కైక

కొక్కపాలు మాత్రమిచ్చెను ఇట్లిచ్చుటకుఁ గారణమేమన రెండుపర్యాయములుగాఁ ద్రావినవారికిఁ గవలపిల్లలు గల్గుదురు సుమిత్ర దృఢమైన శరీరముగలది. దశరథుఁడాసంగతి నెఱిఁగియే అట్లిచ్చెను

సుమిత్ర లక్ష్మణశత్రుఘ్నులఁ గనెను వారు తల్లి వలెనె శాంతస్వభావము గలవారు శ్లాఘ్యులు ఆకొమరులిద్దఱిలో లక్ష్మణుఁడు శ్రీరామునిఁ బాసియుండఁడు. శ్రీరాముఁడు లక్ష్మణుని విడిచియుండఁడు ఈయిరువురకుఁజాలమైత్రి. శ్రీరాముఁడడవులకుఁ బోవునప్పుడు లక్ష్మణుఁడు కూడ వారివెంటఁ బోవఁదలఁచెను

లక్ష్మణుఁడు తల్లియగు సుమిత్రయొద్దకుఁ బోయి యామెకు నమస్కరించెను. "అమ్మా! నేనన్నతోఁగూడ నడవులకుఁ బోఁదలఁచితిని, అనుమతింపుమని కోరెను ఆమె చాల సంతోషించినది "నాయనా! శ్రీరాము నెడఁబాసయుండకుము సీత కనుసన్నలలో మెలఁగుచుండుము నాయందు నీకెట్టి భావముకలదో సీతయందు నట్టి భావమును గలిగియుండుము మీతండ్రియందు నీకెట్టిభావము కలదో శ్రీరామునియందు నట్టిభావమును గలిగియుండుము" అని నీతులు చెప్పెను.

లక్ష్మణుఁడు తల్లియొక్క ఉదారబుద్ధికిఁజాల సంతోషించెను. తరువాత శ్రీరాముఁడును సీతయును వచ్చి

సుమిత్రకు నమస్కరించిరి అడవులకుఁ బోవుచున్నామని యామెతోఁజెప్పిరి. ఆమెకన్నుల నీరుఁబెట్టికొనెను. "తండ్రీ ! సీత సుకుమారి. అడవులలోఁ గ్రూర మృగములును, రాక్షసులును దిరుగుచుందురు లక్ష్మణుఁడుకూడ మీతో వచ్చుచున్నాఁడుగదా ! మీయిరువురిలో నెవరోయొకరు సీతనేమరకుండఁ గాపాడుచుండుఁడు" అనిచెప్పెను

సుమిత్ర పరశ్రేయస్సహనముఁ గలది అది గొప్ప శుభలక్షణము.

8. కరుణదేవి.

రాజపుత్రులు మహాశూరులు. సమరసింహుఁడనునొక గొప్ప రాజు గలడు ఆయనకు భార్యలిద్దఱు పెద్దభార్య పృథ్వీచక్రవర్తి చెలియలగు పృథాదేవి రెండవభార్య కరుణదేవి ఈమె మహాశౌర్యముఁ గలది విలువిద్యబాఁగుగా నభ్యసించినది బలిష్ఠమైనట్టియు,నారోగ్యమైనట్టియు శరీరముఁ గలది గుఱ్ఱపుస్వారి చేయుటలో నిపుణురాలు సమరసింహుఁ డంతపుర విహారములలో నుంచుటచేత నీమెశౌర్యము నివురుఁ గప్పిన నిప్పువలె మాటువడియుండెను.

పృథ్వీచక్రవర్తికిఁ దురకలతోఁ గొప్పయుద్ధము సంభవించెను. ఆ యుద్ధములో బావమఱఁదికి సహాయము నిమిత్తము

సమరసింహుఁడును, అతనిపెద్దభార్య కొడుకగు కల్యాణరాయఁడును బోయిరి స్థానేశ్వరము నొద్ద మహమ్మదీయశూరులతో ఘోరముగాఁ బోరి యిరువురును వీరస్వర్గము నలంకరించిరి అప్పటికిఁ గరుణాదేవి కొడుకు కర్ణుఁడను నతఁడు పసివాఁడై యుండెను.

సమరసింహునిచే నదివఱకోటువడియుండిన తురకరాజులందఱు నితని మరణానంతరము జెలరేగి మేవాడ్ రాజ్యమును స్వాధీనముచేసికొనుటకు యత్నించిరి అప్పుడు వీరమాత యగు కరుణాదేవి తన కొమరుఁడగు కర్ణుని రాజ్యాభిషిక్తునిఁ గావించి వాని పక్షమునఁ దానే రాజకార్యములను జూచుచుండెను

మహమ్మదీయులు రాజ్యమునకుఁ గలిగించు విహాతములను కరుణాదేవి సహింపలేకపోయెను బాగుగాయోజించి తెగువఁబూని చాల ద్రవ్యమును వెచ్చించి యపారమగు సైన్యమును బ్రోగు చేసెను ఆ సైన్యమునకుఁ దానే నాయకత్వము వహించి రాజ్యమును గాపాడుకొనుచుండెను.

మహమ్మదుగోరీ యనునతఁడు తురకలలోఁ జక్రవర్తియై యుండెను. అతని యొద్ద "కుత్బుద్దీన్" అను నతఁడు సేనాపతిగ నుండెను అతఁడు మహాశూరుఁడు. చాలమంది రాజపుత్రులను యుద్ధములో నోడించి వారి రాజ్యములను వశముచేసికొనెను వీని పేరు వినిన రాజపుత్రులు భయకంపితు

లగుచుండెరి. ఈమె స్త్రీ యగుటచేతఁ గుత్‌బుద్దీన్ గర్వాయత్త చిత్తుఁడై మేవాడ్ రాజ్యమును ముట్టడించెను.

ఈసంగతి కరుణాదేవికిఁ దెలియగనే తోఁకఁద్రొక్కిన మహా నాగంబువలెను, రాజ్య సంసర్గ మొందిన యగ్ని హోత్రునివలెను కోపపూరితయై శౌర్యాగ్నినిఁ బ్రజ్వలింపఁ జేసెను. తానశ్వారూఢయై సైన్యముల నడిపెను. 'అంభోర్' అను గ్రామమునొద్ద తురకల నెదిరించెను. ఈ స్థానేశ్వరము రాజపుత్రశూరు లనేకులను యుద్ధములో మ్రింగి వైచినది. ఇచ్చటఁ దురకల కెప్పుడు నపజయము కలుగలేదు.

కుత్‌బుద్దీన్ తన సైన్యములను బాగుగాఁ బురిఁ గొల్పెను. వారు పరవశులై పోరాడుచుండిరి. వారినిఁ జూచిన కొలఁదియుఁ గరుణాదేవికి సమరోత్సాహ మినుమడించు చుండెను. వీరరూపముఁ దాల్చిన యాదిశక్తివలె శత్రువులపైఁబడి నఱకుచుండెను. ఈమె సైనికులు తెంపుతోఁ బోరాడిరి. చూచువారందఱికి భారత యుద్ధము స్ఫురణకు వచ్చుచుండెను.

తురకల సైన్యము ప్రతి నిముసమునకుఁ దఱిగిపోవు చుండెను. కుత్‌బుద్దీనుని మోము వెలవెలఁ బాఱుచుండెను. ఆఁడుదానిచేతిలోఁ నోడుట సిగ్గుచేటని, ప్రజ్ఞకుఁ బెనఁగు లాడుచుండెను. తుదకుఁ జేయునది యేమియుఁ లేక, మిగిలిన కొలఁది సైనికులతో నతఁడు పలాయితుఁడయ్యెను.

అనేక రాజపుత్రు లోటువడినచోటఁ గరుణాదేవి మహాశూరుని జయించి విజయ పతాకమునెత్తి రాజలోకము నకును స్త్రీలోకమునకును శాశ్వతమగు కీర్తినిఁ గడించెను. ఈమె జీవించి యున్నంతవఱకునేతురకయు రాజ్యము వంకఁ దిరిగి చూడలేదు కుమారుఁడగు కర్ణుఁడు యుక్తవయస్కుఁడై రాజ్యమునకు వచ్చిన తఱువాత నీమె భగవంతునిఁ బ్రార్థించుచుఁ బారమార్థికమును సంపాదించెను.

పాతివ్రత్యమునందును, శౌర్యమునందును, ధైర్యము నందును, కార్య నైపుణి యందును, సత్ప్రవర్తన మందును, ధర్మగుణము నందును స్త్రీలోకమున నాటిలేనిదై కరుణాదేవి కీర్తిశేషయయ్యెను.

---

9. వీ రా బా యి.

మహమ్మదీయ ప్రభువులలో నక్బరుచక్రవర్తి మిగులఁ బ్రసిద్ధిగలవాఁడు ఆయనకాలములో మేవాడ్ రాజ్యమును ఉదయసింగ్ అను క్షత్రియుఁడు పరిపాలించుచుండెను ఈ యుదయసింహుని తలిదండ్రులును, సోదరులును చిన్నతన ముననే గతించుటచే నితనిఁ బన్నా యను నొక దాసి పెంచెను. వీని బాల్యమున బనవీరను నతఁడు బాలుఁడగు యుదయ సింహుని రాజ్యమును బాలించుచు నీతనిఁ జంపుటకు యత్నించె

నది యెఱింగి దాయి రహస్యముగఁ బెంచెను. అందువలన నితనికి శౌర్యలక్షణము లలవడలేదు సంగరభీరుఁడయ్యెను.

ఈ యుదయసింహుని భార్య వీరాబాయి. ఈమె సుక్షత్రియకులసంజాత చిన్నతనమున విద్యాబుద్ధులతోఁ బాటు నస్త్రశస్త్రవిద్యలఁగూడ నభ్యసించెను. ఉదయసింహుఁ డసమర్థుఁ డని తెలిసికొని యక్బరు చక్రవర్తి గొప్ప సైన్యముతో బయలుదేఱి వచ్చి యుదయసింహునిపై యుద్ధమును బ్రకటించెను ఆతఁడు భయపడి కోట వెలుపలికి రాకుండ దాగియుండెను ఉదయసింహుని సంస్థానమున మహాశూరులగు క్షత్రియ సేనానాయకులు పలువురు గలరు. వారు రాజును యుద్ధమునకుఁబురికొల్పిరి కాని యాతఁడూరకుండెను అందుకు సేనాధిపతులు "నీవు యుద్ధమునకుఁ బూనుకొననిచో నిన్నుఁ బదభ్రష్టునిఁ జేయుదు" మని బెదరించిరి. బలవంతముమీఁద నాతఁడు యుద్ధభూమికి వచ్చెను. రాజపుత్రులు మహాపరాక్రమముతోఁ బోరాడిరి. కాని యక్బరు సైన్య మపారమగుటచేతను, వారి యొద్ద ఫిరంగులు మొదలగు యుద్ధ సామగ్రులుండుటచేత నల్పసంఖ్యాకులగు క్షత్రియవీరు లోడిపోయిరి ఉదయసింహుఁడు బంధింపఁ బడెను

ఓడిన రాజపుత్రసైనికులు చేయునది లేక యుద్ధ విముఖులై చిత్తూరునకు మరలి పోయిరి. రాజపుత్రస్త్రీలు

వీరినిఁ దమ యిండ్లలోనికి రానియ్యలేదు తలుపులుమూసి వెలుపల నిలువఁబడి, తమ భర్తలు, పుత్రులు సోదరులతో "యుద్ధమునుండి పాఱిపోయి యేమని బ్రతుక వచ్చితిరి? క్షత్రియులకు యుద్ధమునఁ జావో, జయమో కావలెఁగాని పాఱివచ్చి బ్రదుకుట తగునా? మీరింట నుండుఁడు. మేము పోయి యుద్ధముచేయుదు" మని నిరోధించిరి వారు సిగ్గుపడి కోటలోనికివచ్చి దీనముఖములతో నేమిచేయుదుమా యని విచారించుచుండిరి

వీరాబాయి తనభర్తను చెఱలోనుంచిన సంగతి వినెను ఇఁకఁదురకలు కోటలోఁ బ్రవేశించి క్షత్రియాంగనల నవమాన పఱచెదరని తలఁచెను అంతఃపురములో విలాసముగాఁ గాలముగడుపు నభ్యాసముగల వీరాబాయికి హృదయములో శౌర్యాగ్ని ప్రజ్వరిల్లెను వెంటనే యుద్ధానుకూలములగు దుస్తులను ధరించెను కఱకు కరవాలమును గేలఁబూనెను సేనానాయకులు గుబ్బిస లాఁగుచున్న భవనములోనికి వచ్చెను

రౌద్రమూర్తియై నిప్పులు గ్రక్కుచున్న వీరాబాయిని సైనికాధిపతులుచూచి నివ్వెరగంది నిలువఁబడిరి. అమ్మా! ఏమి సెలవనియప్రయత్నముగా వారిపెదవులనుండివినవచ్చెను. అదిచూచి వీరాబాయి యుద్ధములో రాజును శత్రువుల

కప్పగించి పౌరుషహీనులై యిచ్చట మంతనములాడుచున్నారా! శూరత్వమున కిరవగు క్షత్రియవంశములజన్మించి వైరులకు వెన్నిచ్చి పాఱివచ్చి యిచట తప్పట్లు పట్టుకొనుచున్నారా! పౌరుషమును గోదువఁబెట్టి ప్రాణములఁ గాపాడుకొనిన మిమ్మేమన వలయునో తోఁచుటలేదు లెండు లెండు ఒఱలనుండి కత్తులనుదూయుఁడు రణభూమి కుఱుకుఁడు మారిమసఁగినట్లు శత్రుబలమును నుఱుమాడుఁడు ఇదే నేను మీవెనుక గుఱ్ఱము నెక్కి యుద్ధభూమికివచ్చెదను. అని ప్రోత్సహించి యశ్వారోహణముఁజేసి రణభూమి నలంకరించెను

వాయువుచేతఁ బ్రజ్వలితములైన నిప్పుకణములవలె క్షత్రియ సైనికుల కన్నులెఱ్ఱబాఱినవి గణము పూనినవారి వలెఁ గత్తులనుదూసి చిందులు త్రొక్కుచు నోడలెఱుఁగని పరాక్రమమున వైరిసేనలపైఁ బడిరి తురకలు యుద్ధము ముగిసినది కదాయని నిర్లక్ష్యముతో నుండిరి వీరాబాయి శౌర్యమేమని చెప్పఁగలము! చీమలబాఱును బాదముతో మట్టినటులు శత్రుసేనల నూఁచకోఁతగా నఱకుచుండెను. ఆమె సైనికులు తురకలఁ జెండఱు వందలాగాఁ మన్నివైచుచుండిరి కన్నుమూసి తెఱచునంతలోఁ దురకలబలగములు పలుచఁబడినవి మిగిలిన వారికిఁ జేయాడుట లేదు. తప్పించుకొని పాఱిపోవుటకు మార్గముఁగూడఁ గనఁబడలేదు.